


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 302 పేజీలు: 12 వెల: 6.50






03-12pg2exHMNWJQECL 2_03-12pg2exHMNWJQECL.qxd 03/Dec/25 12:18 AM Page 1





మంగళవారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు నివేదిక అందజేస్తున్న మంత్రి లోకేష్

# పరిహారం సత్వరమే ఇవ్వండి

>> సరఫరా పునరుద్ధరణవంటి పలుచర్యలను చేపట్టింది. తక్షణ సహాయంకింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల మేర నష్టంవాటిల్లింది. మొత్తం రూ.6,356 కోట్ల నష్టంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అర్హమైనవి. ఈనెల 12వ తేదీన తాము సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్‌పేర్కొన్నారు. అమిత్‌షాను కలిసిన వారిలో హోం మంత్రి అనిత, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీలు ఉన్నారు.

## 'మొంథా తుఫాన్‌తో 27 లక్షల మంది రైతులకు నష్టం'

మొంథా తుపానుతో ఎపికి తీవ్ర పంట నష్టం జరిగిందని రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనితలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని వారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమయ్యారు. తుఫాన్‌కు 27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని కేంద్రం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో తుపాను సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు. గత నెల 28, 29 తేదీల్లో సంభవించిన మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 443 మండలాల పరిధిలోని 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని మంత్రులు వివరించారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టపోయారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు. మంత్రులు అందించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.61 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీనివల్ల 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. వ్యవసాయంతో పాటు, 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, మిరప వంటి ఉద్యాన పంటలు కూడా ధ్వంసమయ్యాయని కేంద్ర మంత్రికి తెలిపారు. పంటనష్టంతోపాటు చెరువులు, కాలువలు, నర్సరీలు, షేడ్‌నెట్‌లు వంటి మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించి ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర మంత్రికి వివరించారు.

# ప్రత్యామ్నాయ విద్యుత్‌కు ప్రోత్సాహం

>> **ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లో కార్యాచరణ**

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్ (ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సిఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఎపి ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జిఎస్టీ మినహా యింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

**వెయ్యి ఇవి బస్సుల కొనుగోలు**

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పిఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఇవిలుగా మార్చాలని సిఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఇవి బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఇవి ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు.

**గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం**

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పిపిఎల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ యేటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సిఎండీలు హాజరయ్యారు.

## 'సర్'పై 9,10 తేదీల్లో పార్లమెంటులో చర్చ

>> నిర్ణయించినట్లు రిజిజు వివరించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి సర్‌పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతూ సభా కార్యకలాపాలకు అడ్డుతగులుతున్నాయి. సభలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి స్పీకర్ ఓం బిర్లా బిఎసి సమావేశం నిర్వహించారు. అందరి అభిప్రాయాల మేరకు ఎన్నికల సంస్కరణల కింద ఎస్‌ఐఆర్‌పై చర్చను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలపడంతో ఆ మేరకు డిసెంబర్ 9, 10 తేదీల్లో అనగా, మంగళవారం, బుధవారం సర్‌పై చర్చించాలని నిర్ణయించారు. ఇక డిసెంబర్ 8న వందేమాతరం 150వ వార్షికోత్సవంపై చర్చను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించనున్నారని కిరణ్ రిజిజు తెలిపారు.

**రెండు దశల్లో జన, కుల గణన: లోక్‌సభలో కేంద్రం ప్రకటన**

దేశవ్యాప్తంగా జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తొలి దశ 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య, రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని మంగళవారం లోక్ సభకు తెలిపింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ మేరకు సమాధానమిచ్చారు. ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జనగణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు మంత్రి నిత్యానంద్ రాయ్ వివరించారు. దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాలను తదుపరి జన గణన కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. కుల గణనపై కూడా సమాధానం ఇస్తూ, ఈ ఏడాది ఏప్రిల్ 30న రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ స్పష్టం చేశారు.



మంగళవారం ఢిల్లీలో జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ దృశ్యం

### జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో

# మంత్రి లోకేష్ భేటీ

### రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధిపై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ ఎడ్యుసిటీ మొత్తం అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ భాగ స్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణలకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిషోర్, సి.ప్రసన్న, పీయుష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీల్డుకవర్‌లో సిఐడి దర్యాప్తు

>> నాభంలతోబాటు 2023 ఏప్రిల్‌లో పరకామణిలో డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్‌లను, శ్రీవారిసేవకులను విచారణచేసి సమాచారం రాబ ట్టారు. ఆమొత్తం సమాచారం 156 పేజీలుగా తయారుచేసి సీల్డుకవం లో సిఐడిఅధికారులు హైకోర్టుకుసమర్పించారు. శుక్రవారానికి వాయిదావేయడంతో ఆరోజు ఏంతీర్పు వెలువడనుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు నిందితుడు తరపున న్యాయవాది సిఐడి నివేదికలను కోరుతూ దాఖలుచేసిన అభ్యర్థనను న్యాయమూర్తి తిరస్కరించారు. దీంతో ఈ కేసు బలం ఏపాటిదో, రవికుమార్ ఆస్తుల వివరా లపైవెలువడే ఆదేశాలు తీవ్రస్థాయిలోనే ఉంటాయనేది అందరూ ఊహిస్తున్నారు.

## నేడు తూ.గో జిల్లాలో సిఎం పర్యటన

>> నల్లజర్లకు బయలుదేరతారు. 10.55 గంటలకు నల్లజర్లకు చేరుకుంటారు. స్థానికంగా ఉన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం వర్క్ షాప్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన 'రైతన్నా... మీ కోసం' స్టాళ్లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.50 గంటలకు ప్రజావేదిక సభలో రైతులు, రైతు కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి అయ్యి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 01.45 గంటల నుంచి 03.15 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొనున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

## పొడిగింపు

>> విధానాలపై కృష్ణా ట్రిబ్యునల్-2 ఇంతవరకూ తుది నిర్ణయాన్ని వెలువరించలేదు. ప్రస్తుతం ఈ అంశం ఇంకా ట్రిబ్యునల్ పరిధి లోనే ఉంది. ఈ నివేదికను సమర్పించడానికి మరో ఏడాది గడువు ఇవ్వాలని ట్రిబ్యునల్ చేసిన విజ్ఞప్తి మేరకు దాని గడువును 2026 జులై 31 వరకు పొడిగించాం' అని కేంద్రమంత్రి వివరించారు.

## ప్రధాని కార్యాలయం పేరు 'సేవాతీర్థ్'గా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియల్లో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను ఇప్పటికే 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేసారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి.

### వారం - వర్జ్యం

03-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.12.24
భరణి సా.5.57, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : తె.4.25 - 5.49
దు.ఉ.11.36-12.21
శుభసమయం:ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** సనాతన విద్యల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. వెన్ను నొప్పి బాధిస్తుంది.

**వృషభం:** ఒక సమస్య తీరితే మరో సమస్య పరిష్కరించుకోవలసి వస్తుంది. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు.

**మిథునం:** సౌందర్య సాధక చిట్కాలు పాటిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** నిష్కారణమైన వేధింపుల నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు. వాహన సౌఖ్యం.

**సింహం:** కొత్త ఒప్పందాలతో తొందర పాటు వద్దు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు సౌలభ్యం.

**కన్య :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికంగా ఉంటారు. తగు జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం.

**వృశ్చికం:** పనులు మందకొడిగా సాగుతాయి. ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు.

**ధనుస్సు:** బాధ్యతలు అధికమవుతాయి. ఉద్యోగులకు బదిలీలు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. ఉపయుక్తం లేని అంశాలు ఈ రోజు కాలహరణానికి కారణం అవుతాయి.

**కుంభం:** కోర్టు, తీర్పులు, పంచాయితీలు, అలసటకు, ప్రయాసకు గురి చేస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి. వస్త్రాలాభం.

**మీనం :** ఒకటి రెండు సార్లు ఆలోచించి నిదానంగా అడుగువేయడం మంచిది. కాంట్రాక్టులు దక్కుతాయి. ధన లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆవిష్కరణలకు పట్టం కడదాం

>> స్థాయి వరకు ఎంతో మంది సరికొత్త ఆవిష్కరణలతో తమ సామర్థ్యాన్ని చాటుకు న్నారు. అలాంటివారిని గుర్తించి బయటకు తీసుకురా వాలి. వారి ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు రక్షణ కల్పించడం ముఖ్యం. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారిని గుర్తించి వారిని విపణికి పరిచయం చేసే బాధ్యత ప్రభు త్వమే తీసుకోవాలి. అవసరం అయితే ఎంఎస్ఎంఇ పార్కుల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తాం. మన అవసరాలకు తగిన విధంగా మనమే వస్తు వులు తయారు చేసుకోవాలి. 2047 నాటికి దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతుంది అన్నారు.

## భూ సేకరణకు ఉత్తర్వులు

>> చేస్తుంది. అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రైల్వేలైన్ నిర్మాణాలు ఈ విడుతలో చేయనున్నారు. తాజా ఉత్తర్వులతో వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితో పాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర దక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అను సంధానం కానున్నాయి. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు.

# ఇమ్రాన్ అనారోగ్యంపై వెల్లువెత్తిన నిరసనలు

### జైలులో ఆయన పరిస్థితిపై విభిన్న అభిప్రాయాలు

**రావల్పిండి, డిసెంబరు 2:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను కలిసేందుకు పార్టీ నేతలకు, కుటుంబ సభ్యులకు కూడా అనుమతి లభించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి నిరసనగా నేడు ఇస్లామాబాద్ హైకోర్టు, రావల్పిండిలోని అదియాలా జైలు వెలుపల ఆందోళనలు చేపట్టనున్నట్లు పీటీఐ ప్రకటించింది. ఇమ్రాన్ ఖాన్ మరణించారంటూ వదంతులు వ్యాపించడంతో ప్రభుత్వం ఇస్లామాబాద్, రావల్పిండి నగరాల్లో మూడు రోజుల పాటు సెక్షన్ 144 విధించింది. ఈ నిరసనల గురించి పీటీఐ నేత అసద్ ఖైసర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు తొలుత ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద సమావేశమై, అక్కడి నుంచి అదియాలా జైలు వరకు ర్యాలీగా వెళ్తారని తెలిపారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను జైలు అధికారులు అమలు చేయడం లేదు. అందుకే నిరసన చేపట్టాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ ఖాన్‌ను కలిసేందుకు ఆయన కుటుంబ సభ్యులను కూడా అధికారులు అనుమతించడం లేదు. ఇటీవల ఖైబర్ పఖ్తుంఖ్వా ముఖ్యమంత్రికి సైతం ఎనిమిదోసారి కూడా ఇమ్రాన్‌తో భేటీకి అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన జైలు బయట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇమ్రాన్ ఆరోగ్యంపై వస్తున్న వదంతులను అదియాలా జైలు అధికారులు ఖండించారు. ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి ఎక్కడికీ తరలించలేదని, ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

BAJAJ FINANCE

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్‌కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

నన్ను స్కాన్ చేయండి

(12-01-26) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL14729692, 14774010. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL14395732, 14443912, 14459485. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL13697610, 14850856, 14869740. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL14354540, 14458422, 14528579, 14851955. బాపట్ల - జీ బీ సీ రోడ్; PLN3SGL14414949, 14890405. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL14612723, 14602321, 14659630. చీరాల - సంత బజార్; PEJ9SGL14369429, 14878096. గుడివాడ - విజిఎల్; P563SGL13648715, 14357177, 14500287, 14849688. (13-01-26) గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL14705499, 14863861, 14876275. గుంటూర్ - కొత్తపేట; P73FSGL14776397. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL13658771, 14563064, 14797002, 14880581, 14868215, 14870035, 14920999. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL14717017, 14730928, 14758413, 14891276. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL14463763, 14601996, 14634201, 14776430, 14822462, 14870883. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL14599593. కాసీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL14655775, 14687998, 14707826. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL14369370, 14438431, 14647098. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL14418946, 14653215. (15-01-26) నందిగామ - మైన్ రోడ్; PLN1SGL14783224, 14863543, 14918908. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL14414588, 14564766, 14876645, 14874954. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL14377496, 14461484, 14553964, 14758244, 14866880, 14898088. నెల్లూర్ - వీజీఎల్; P468SGL14875743. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL14706437, 14737897, 14893409. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL13441144, 14449545, 14600231, 14878991, 14910062. పీలేరు - కడప రోడ్; PEG3SGL14796335, 14839725, 14918010. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL14397100, 14842337. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13755182, 14370346, 14419689, 14435762, 14438228, 14576643, 14660228, 14716975. (16-01-26): రాజమండ్రి - ఏవీ అప్పారావ్ రోడ్; PKD8SGL14648006. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13826029, 14379037, 14635210, 14635598, 14658701, 14781766. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL14532830. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL14803627. శృంగవరపు - కోట; PBW6SGL14369813, 14495616, 14600226. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL14376764, 14477377, 14478961, 14560436, 14835218, 14873190. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL14361009, 14388747, 14552480, 14914332. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL14474861, 14557348. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL13582070, 14349711, 14515344, 14656453, 14847307. (17-01-26) తిరుపతి - వీజీఎల్; P442SGL14554840, 14826043, 14825431, 14826316. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL14493996. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL13780189. తుని - సినిమా రోడ్; PBW9SGL14563288, 14738645, 14732407, 14760628, 14843610, 14901584. విజయవాడ - అజిత్ సింహ్ నగర్; PLB9SGL13604113, 14519325, 14692038, 14801169, 14889574. విజయవాడ - చిట్టీ నగర్; PMB3SGL14392465, 14517958, 14653357, 14817378. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL14654574. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL14687281. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL14510602, 14718653, 14752096, 14900523, 14921131. (19-01-26): విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL14892632. విజయవాడ - రామవరపాడు; PMB5SGL14481014, 14583586. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL14731156, 14820959. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL14369929, 14456468, 14456382, 14758456. వైజాగ్ - వీజీఎల్; PNQ5SGL14601373. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL14353718, 14382866, 14481250, 14648625, 14690882. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL14416931, 14708490, 14707902, 14707045, 14707464, 14795946, 14870425, 14899809. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL14355321, 14560633, 14753254, 14891279. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL14352095, 14375849, 14565854, 14564853, 14576530, 14600481, 14738924, 14886147. (20-01-26) వైజాగ్ - మధురవాడ; PI93SGL14420458, 14475322, 14529193, 14575591, 14681245, 14718034. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL14411268, 14713957. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL14481574, 14479399, 14820162. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL14818378. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL14658406, 14692988, 14815332. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13547769, 14368059, 14528636, 14559795, 14727803, 14765078, 14828589, 14849582, 14849972, 14915963. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL14394332, 14495639, 14728852, 14776507. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL14403034, 14409155, 14443920, 14498902, 14581648, 14817346, 14866421, 14896836. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL14360171.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 302 పేజీలు: 12 వెల: 6.50

# ప్రత్యామ్నాయ విద్యుత్‌కు ప్రోత్సాహం


మంగళవారం సచివాలయంలో విద్యుత్‌శాఖపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

## ఇక వినియోగదారే విద్యుత్ ఉత్పత్తిదారు

### ప్రభుత్వ భవనాలపై భారీగా సౌర విద్యుదుత్పత్తి

### ఫెర్రో అల్లాయ్స్‌కు మరో యేడాది ప్రోత్సాహకాలు

### ఆర్టీసికి త్వరలో వెయ్యి ఇవి బస్సులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలపై విద్యుత్తుభారం పడకుండా ఎనర్జీరంగంలో కీలక సంస్కరణలు తీసుకుని వచ్చామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రత్యామ్నాయ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పిఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైనపరిశ్రమలుగా వీటినిగుర్తించి మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సిఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సిఎం సూచించారు. పిఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు.

ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈమేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌరఫలకలను ఏర్పాటుచేసి 150 మెగా వాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సిఎం సూచించారు. >>2


మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రాష్ట్ర మంత్రులు లోకేష్, అనిత భేటీ అయిన దృశ్యం. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

# 'మొంథా' పరిహారం సత్వరమే ఇవ్వండి

## ఆ తుఫాన్‌తో రూ. 6,352 కోట్ల నష్టం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరిన మంత్రులు లోకేష్, అనిత

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో అన్నిరంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత లు భేటీ అయి మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొంథా తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయి. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులతో భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించాం. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి >>2

**'మొంథా తుఫాన్‌తో 27 లక్షల మంది రైతులకు నష్టం'**
**కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు మంత్రి లోకేష్ వినతి పత్రం** 2లో

# నేడు తూ.గో జిల్లాలో సిఎం పర్యటన

**విజయవాడ డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు తూర్పు గోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బుధవారం జరగనున్న రెండు కార్యక్రమాల్లో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపుఉదయం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరగనున్న 'రైతన్నా... మీ కోసం' వర్క్ షాప్‌లో పాల్గొననున్నారు. గత నెల 24వ తేదీ నుంచి 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'రైతన్నా...మీకోసం' పేరుతో రైతుల ఇంటికి వెళ్లి ప్రచారంనిర్వహించారు. ఇంటింటా చేసిన ప్రచారంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను ప్రచారం చేశారు. అలాగే సీఎం చంద్రబాబు రాసిన లేఖను ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఈ ప్రచారంలో క్షేత్ర స్థాయి అధికారులు మొదలుకుని ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 'రైతన్నా...మీ కోసం' వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నల్లజర్లలో జరగనున్న వర్క్ షాప్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంట లకు సిఎం క్యాంప్ ఆఫీస్ నుంచి >>2

# సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం

## స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పారిశ్రామిక అనుసంధానం ముఖ్యం: డిసిఎం పవన్

**విజయవాడ, డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలకు గుర్తింపు, భద్రత, ప్రోత్సాహం అనే అంశాలపై దృష్టి సారించాలని అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిత్వశాఖల నిర్వహకులు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను గుర్తించి తక్షణం పేటెంట్ హక్కు కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు కావాల్సిన ప్రోత్సాహం అందించగలిగితే గ్రామ స్థాయి నుంచి కొత్త తరం ఆవిష్కర్తలను బయటకు తీసుకురావచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి మోడీ సంకల్పం మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో మనవంతు భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర శాస్త్ర సాంకేతికశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. రాజమండ్రిలోని స్వామి జ్ఞానంద ప్రాంతీయ సైన్స్ సెంటర్ కార్యకలాపాలపై



సమీక్షించారు. నూతన ఆవిష్కర్తల అన్వేషణ, ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు నూతన ఆవిష్కరణలే ప్రాథమిక చోదక శక్తి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలను గుర్తించడం, ప్రోత్సాహం అందించడం, వాటిని సాకారం చేసుకుని మార్కెట్‌కి చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కీలకం. స్టార్టప్ లతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. విశ్వ విద్యాలయం స్థాయి నుంచి పాఠశాల >>2

# కృష్ణా ట్రిబ్యునల్ గడువు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**కృష్ణా ట్రిబ్యునల్-2 గడువును 2026 జులై 31 వరకు పొడిగించినట్లు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి రాజ్‌భూషణ్ చౌదరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాద పరిష్కారం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు విధివిధానాలపై ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాలపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. 'ఏపీ తెలంగాణాల మధ్య కృష్ణా జల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు విధి >>2

# పలు జిల్లాల్లో మూడు రోజులు వర్షాలు

## తీరం నుంచి 25 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతం

**విజయవాడ, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతిపశ్చిమ బంగాళాఖాతం ఆనుకొని వాయుగుండం కొనసాగుతోంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం కదలుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదిలినట్లు వెల్లడించారు. తీరం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయ్యింది. ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా వాయుగుండం కదులుతోంది. మరో 12 గంటల్లో బలమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి.

గంటకు 45-55 కి.మీ. మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నైరుతి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం ఉంది. గత 6 గంటల్లో గంటకు 3 కి.మీ వేగంతో వాయుగుండం దక్షిణ నైరుతికి కదిలింది. వాయుగుండం యొక్క కేంద్రం తీరానికి 25 కి.మీ. దూరంలో ఉన్నది. ఇది ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా కదులుతూ బలహీనపడుతోంది. రాబోయే 12 గంటల్లో తీవ్రత తగ్గే అవకాశం ఉంది.

ఇది 12 గంటల్లో సుస్పష్ట అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో రేపు చాలా చోట్ల, కోస్తాంధ్రలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈరోజు కోస్తాంధ్రలో గంటకు 4555 కి.మీ గరిష్టముగా 65 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని విశాఖ వాతావరణశాఖ అధికారి పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో పోర్ట్‌లో 3 నెంబర్, ఉత్తర కోస్తాలో పోర్ట్ లో 1 నెంబర్, కాకినాడలో 2 వ నెంబర్ హెచ్చరిక జారీ చేశారు.

# 'సర్'పై 9,10 తేదీల్లో పార్లమెంటులో చర్చ

## 8న వందేమాతరం 150వ వార్షికోత్సవంపై చర్చ

### బిఎసి సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయే అవకాశముంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు 'ఎక్స్'లో వెల్లడించారు. డిసెంబరు 8వ తేదీ సోమవారం ప్రశ్నోత్తరాల అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి జాతీయగీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవంపై లోక్‌సభలో చర్చ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 9వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సంస్కరణలపై చర్చ నిర్వహించాలని >>2

# సీల్డుకవర్‌లో సిఐడి దర్యాప్తు



## నిందితుడి తరపున న్యాయవాది అభ్యర్థన తిరస్కరణ

### పరకామణి కేసు విచారణ 5వ తేదీకి వాయిదా

**తిరుమల, డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీ కేసులో సిఐడి అధికారులు చేపట్టిన దర్యాప్తు వివరాలను సీల్డ్‌కవర్‌లో మంగళవారం అధికారులు హైకోర్టుకు నివేదించారు. రిజిస్ట్రార్ జ్యూడీషియల్ ద్వారా న్యాయమూర్తికి నివేదికలను అందజేయడంతో తదుపరి 5వతేదీ శుక్రవారానికి ఈ కేసు విచారణ వాయిదా వేశారు. 26 రోజుల పాటు 35 మంది వరకు సాక్షులను, అధికారులను, మాజీ ఛైర్మన్‌లను, ఫిర్యాదిదారులను, నిందితుడ్ని పలు కోణాల్లో విచారణ చేసి రాబట్టిన వివరాలను రికార్డుచేసి 156పేజీల నివేదికలను మంగళవారం న్యాయమూర్తి ముందు ఉంచారు. దీంతో ఈకేసు విచారణ చేపడితే తదుపరి ఎలాంటి ఆదేశాలు,ఉత్తర్వులు వెలువడిస్తారని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. అయితే శుక్రవారానికి వాయిదా వేయడంతో అప్పటివరకు ఆ సీల్డుకవర్‌లో నిక్షిప్తమైన వివరాలు, ఆధారాలు ఏమిటనేది టిటిడి వర్గాల్లో, రాజకీయనేతల్లో ఆసక్తికరమైన చర్చమొదలైంది. 2023లో జరిగిన పరకామణిలో చోరీ కేసు 920 అమెరికన్ డాలర్లను గుమస్తా సివి రవికుమార్ దొంగతనం చేయడం, దీనిపై అప్పటి ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. దానిపై పోలీసులు కేసునమోదు చేశారు. అనూహ్య రీతిలో ఈ కేసులో దర్యాప్తు అనేక మలుపులు తిరగడం, ఏకంగా అప్పటి టిటిడి బోర్డు పెద్దలు నిందితుడు రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులను శ్రీవేంకటేశ్వరస్వామికి కానుకగా స్వీకరించడం జరిగిపోయింది. అప్పటికే ఈకేసులో నిందితుడ్ని కాపాడి లోక్‌అదాలత్‌లో రాజీచేసుకున్నారు. అక్కడికి భక్తులు సమర్పించిన కానుకల చోరీ కేసు మూసివేశారు. అయితే గత ఏడాది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో హైకోర్టులో శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్‌తో హైకోర్టు న్యాయమూర్తి విచారణకు ఆదేశించడం, తిరిగి మూసేసిన కేసులో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ నవంబర్ 6వతేదీ నుండి ప్రత్యేక బృందాలతో సమగ్రంగా క్షేత్రస్థాయిలో లోతైన దర్యాప్తు చేపట్టారు. సిఐడి చోరీకేసులో విచారణలో భాగంగా రెండవ దఫా తిరుపతికి వస్తున్న పూర్వ ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందడంకూడా నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

నిందితుడు రవికుమార్, అతని భార్య రమ్యనుండి మొదలుపెట్టిన విచారణ మాజీ టిటిడి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డిని, పూర్వ సివిఎస్ఒ నరసింహకిశోర్, విజిఒ గిరిధర్,మరో విఐ పద్మ >>2

# కొత్త టూరిజం పాలసీద్వారా ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్

### రాష్ట్రంలో ఫిల్మ్ టూరిజానికి ప్రాధాన్యం

**విజయవాడ డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి టూరిజం కొత్త పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు, రాయితీలు తమ ప్రభుత్వం అందిస్తుందని ఎపి పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. ముంబయిలో జరిగిన ప్రతిష్టాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని మంగళవారం మంత్రి కందుల దుర్గేష్, పర్యాటకశాఖ ఎండి, ఎపిటిఎ సిఇఒ ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశంచేసి పెట్టుబడులను ఆహ్వానించారు.

తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్‌లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ 2047ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సృజ నాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు.

రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు. అదే విధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త "సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ"ని త్వరలో తీసుకురానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు.

రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్‌ఏకు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్‌జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి.రాకేష్‌లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయిచర్చించారు. అదేవిధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమారంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.

# నకిలీ మద్యం కేసు: మరో ఇద్దరిని నిందితులుగా చేర్చిన ఎక్సైజ్ పోలీసులు

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో మరో ఇద్దరిని నిందితులుగా ఎక్సైజ్ పోలీసులు చేర్చారు.ఈ .కేసులో ఏ24గా జినేష్, ఏ25గా శిబూను ఎక్సైజ్ పోలీసులు.చేర్చారు. నిందితులు సుదర్శన్, బాలాజీపై ఎక్సైజ్ అధికారులు పీటీ వారెంట్ దాఖలు చేసారు..ఎక్సైజ్ అధికారులు వేసిన పీటీ వారెంట్‌ను కోర్టు.. అనుమతించింది, ఈనెల 15 లోపు నిందితులను కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.

# రెండో విడత భూ సేకరణకు ఉత్తర్వులు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్‌ల్యాండ్ సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్‌డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపుకుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ఆదేశాల్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. రెండవ విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం >>2

వార్త

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.

-షేక్ స్పియర్

# పౌష్టికాహార లేమి!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతం వరకు భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదిక ఏనాటి నుంచో చెప్తున్నది. ప్రజలు ఏ మేరకు పౌష్టికవిలువలు ఉన్న ఆహారం తీసుకుంటున్నారనేది దేశ ఆర్థిక పరిస్థితికి సంకేతాలుగా నిలుస్తుందంటారు. భారత్‌లో గత మూడు దశాబ్దాల్లో ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఆహార అలవాట్లు కూడా మారిపోయాయి. సాగు భూములు పెరగడంతోపాటు వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానం చోటు చేసుకోవడంతో ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. అయినా ఇప్పటికీ దేశంలో పదిహేను శాతం జనాభాకు ఆకలి బాధలు తప్పడం లేదని అనేక సర్వేలు వెల్లడి చేస్తున్నాయి. నూటపదిహేను దేశాల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ప్రపంచ ఆకలి సూచి 2019లో భారత్ నూట రెండో స్థానం. దేశంలో ఇప్పటికే దాదాపు ఇరవై కోట్ల మందికి పైగా పౌష్టికాహార సమస్యలతో సతమతమవుతున్నారు. ఇందులో పదిహేను నుంచి నలభైఐదేళ్ల వయస్సు ఉన్న మహిళల్లో యాభైఒక్కశాతం అత్యంత బలహీనంగా ఉంటున్నారని ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఇఒ) నివేదిక స్పష్టం చేస్తున్నది. చాలా మంది రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు డెబ్బై శాతం సరైన పౌష్టికాహారం లభించక రకరకాల సమస్యలతో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తు న్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కనులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందివ్వకపోవడం కూడా పాల కుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. అలాని పాల కులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారు. లక్షల కోట్లు వెచ్చించారు. అయినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. ఇప్పుడు కొత్త చట్టాలు ప్రవేశపెట్టకపోతేపోయారు ఉన్న పథకాలను ఏమేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. నిశితంగా పరిశీలించి, పరిశోధిస్తే ఈ పథకాలకు కేటాయించిన నిధులు అక్రమ మార్గాలకు ఎలా మళ్లిస్తున్నారో దర్యాప్తు జరిపితే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. పర్యవేక్షణ లోపం కారణంగా తల్లీబిడ్డకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా పటిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లోనేకాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా పౌష్టికాహారలోపం పెచ్చరిల్లిపోతుందనే చెప్పొచ్చు. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాల ఆహార సమస్య అధికంగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు పౌష్టికాహారాన్ని అందించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులు,స్వచ్ఛంద సేవాసంస్థలు, నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశ పెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లక్ష్యంగా పని చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన అంగన్‌వాడీ కేంద్రాలు ఆ దిశగా అడుగులు వేయ లేకపోతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తున్నట్లు ఏనాటి నుంచో ఆరోపణలున్నాయి. అప్పుడప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటాం, పునరావృతం కాకుండా చేస్తామంటూ చెప్తున్నారే తప్ప ఆచరణలో జరగడం లేదు. ఇంకొకపక్క పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మరింత చొరవ తీసుకొని సన్న బియ్యాన్ని ఈ పథకం ద్వారా అందిస్తున్నది. ఈ పథకం పట్ల సన్నజనం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నది. గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా వస్తున్న దొడ్డు బియ్యాన్ని తినలేక ఐదో, పది రూపాయలకు కిలో అమ్ముకునేవారు. అప్పుడు అది దళారులకు ఒక కవ చంగా మారిపోయి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తి కల్పించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాలను సవరించి, పర్యవేక్షణను మరింత పటిష్టం చేస్తే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకుంటాం. ప్రజలకు పౌష్టికాహారం లభించి ఆరోగ్యవంతమైన భారత్ వర్ధిల్లుతుంది.

హింసకూ హేతువు అహంకారం. అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీరమణ మహర్షి

ఇచ్చింది మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచుకోవడమే స్నేహం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## కళల్లో ఫిలిగ్రీ శిల్పకళ ఒకటి

కరీంనగర్‌కు ప్రత్యేకమైన ప్రతిష్ఠను తీసుకువచ్చిన కళల్లో ఫిలిగ్రీ శిల్పకళఒకటి. శతాబ్దాలుగా వెండి నూలుపోగులతో అద్భుతమైన సంక్లిష్ట ఆకృతులను సృష్టించే ఈకళ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. ఇటువంటి అరుదైన, అద్భుతమైన కళను ప్రధానమంత్రి తన 'మన్ కి బాత్'లో ప్రస్తావించడం కేవలం ప్రశంస మాత్రమే కాదు, కళాకారులకే కాదు ప్రాంతానికే గర్వ కారణం, భవిష్యత్తుకు ఆశాజ్యోతి కూడా. తరతరాలుగా తమ కుటుంబ సంప్రదాయంగా ఈ కళను కొనసాగిస్తున్న శిల్పకారులకు ఈ గుర్తింపు మహత్తర ప్రోత్సాహం. వారి నైపుణ్యం, సహనం, అనుభవం వంటి విలువైనఅంశాలు దేశ ప్రజలకు తెలియజేయడానికి ఇది గొప్ప అవకాశం. ఈ గుర్తింపు కొత్త మార్కెట్లు, ఆన్‌లైన్ వేదికలు, అంతర్జాతీయ అవకాశాలు వంటి కొత్త తలుపులు తెరవగలదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## 34 జీవోను అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నవిద్యావైద్య ఇతరఉద్యోగులకు7ఆగస్టు 2025 రోజున ప్రకటించిన 34జీవోను అమలుచేయాలి. వికలాంగుల ఉద్యోగులకు బదిలీలు. డిప్యూటేషన్‌కు సంబంధించి తీసిన34జీవో ప్రకారం వారికి అనుకూలమైన ప్రదేశంలో విధులునిర్వహించే విధంగా వారివైకల్యం, ఆరోగ్య, మానసిక,కుటుంబ అవసరాలను దృష్టిలోపెట్టుకొని వారు కోరుకున్నచోటవిధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. ఉద్యోగ వికలాంగుల కు సంబంధించిన 34 జీవోను కచ్చితంగా అమలు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## మద్యనిషేధంపై అవగాహన పెంచాలి

భారతదేశం వంటి విభిన్న సాంస్కృతిక దేశంలో మద్యం వినియోగం ఎప్పటినుంచో సామాజిక,ఆరోగ్య,ఆర్థిక సమస్యలకుమూలమై ఉంది. గృహహింస, రోడ్డుప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, పేదరికం మద్యాసక్తి వల్లే పెరుగుతున్నాయి. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం కారణంగా ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించడంలో వెనకడుగు వేస్తుంటాయి. కానీ ఆర్థిక లాభం కన్నా ప్రజల ఆరోగ్యం, సామాజిక శాంతి ముఖ్యమైనవి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి నెలకు రూ.700 కోట్లు సరిపోవడం లేదు, రూ.1,500 కోట్లు చెల్లించాలి ఇచ్చిన హామీ మేరకు డీఏను విడుదల చేయాలి. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)నుంచి ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపునిచ్చేందుకు పార్లమెంటులో చట్టసవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. జూన్ 13న విడుదల చేసిన డీఏ ఉత్తర్వులను అమలు చేయలి. ఆరోగ్య కార్డులు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని తక్షణమే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ ఉత్తీర్ణత కావాలన్న నిబంధన నుంచి మినహాయించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## పూర్వ వైభవం రావాలి

ఒకనాడు తెలుగునాట పాడి పంటలు వెల్లివిరిసేయి. గ్రామాలలో నిత్యం పాలు,నెయ్యి, తేనెలు పుష్కలంగా లభించేవి. నదులలో నీరు నిండుగా ప్రవహించేవి. ఎప్పుడూ సరిసంపదలతో విలసిల్లుతూ లలితకళలు నాట్యమాడేవి. శాతవాహన, ఇక్ష్వాక, కాకతీయ, విజయనగర సామ్రాజాల కాలంలో తెలుగుతేజం వెలుగొంది అనంత కీర్తిని ఆర్జించింది. ఆనాటి సిరిసంపదలను తిరిగి తెలుగు రాష్ట్రాలు సాధించాలి. ప్రజా జీవితాన్ని సౌభాగ్యవంతం చేయాలి. అప్పటి తెలుగ భాషను, కళా ప్రాభవాన్ని పునఃప్రతిష్ఠించాలి.ఆ లక్ష్యసాధన కోసం రెండుతెలుగు రాష్ట్రాలు సహకరించుకుంటూ ముందుకు సాగితే పూర్వ వైభవం తథ్యం.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## 12వ పీఆర్సీ కమిషన్ ప్రకటించాలి

కేంద్ర ప్రభుత్వం ఒకటి జనవరి 2026వ సంవత్సరము నుంచి అమలు కాబోయే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు పెన్షనర్ల 8వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ జడ్జినినియమించడం జరిగింది.కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకటి జూలై 2023 నుండి అమలు కావలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల 12వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌ను ఇప్పటివరకు నియమించలేదు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి, 12వ పీఆర్సీ అమలు చేసి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తగు న్యాయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విత్తన బిల్లు ఎవరి కోసం?

**విత్తనాల పైన ధరల విషయంలో రాష్ట్రప్రభుత్వ నియంత్రణఉండాలి. విత్తనాల ఉత్పత్తి పైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలనియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాల పైన కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతులలో విత్తనాలు కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతం పైగా ఆధారపడ్డ వ్యవసాయ రంగానికి ప్రధా నమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్నారు. ఇంత పెద్ద చట్ట సవరణకు తూతూ మంత్రంగా కొన్ని రోజులు కాకుండా ఒక సంవత్సరం దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఒక పెద్ద చర్చ పెట్టి, మట్టి మనుషులైనా రైతుల నుండి రైతు సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలి.**

పులి రాజు

పదివేల సంవత్సరాల క్రితం భారతదేశంలో వ్యవసాయం ప్రారంభమైందని చరిత్ర చెబుతుంది. గతంలో ఎన్నడూ కూడా మన వ్యవసాయం విత్తనాలు ఉత్పత్తి చేసిందే కానీ విత్తనాలు కొనుగోలు చేయలేదు. కానీ హరిత విప్లవం తర్వాత హైబ్రిడ్ విత్తనాల పేర్లతో విత్తనాల అమ్మకం, దిగుమతి పెరిగింది. గత 20, 25 సంవత్సరాల క్రితం ప్రతి రైతు ఇల్లు ఒక 'విత్తన భాండాగారమే'! అప్పుడు రైతులు పండించిన పంటలో కొంత మంచి భాగాన్ని విత్తనాలుగా నిలువ చేసుకొని అదే విత్తనాలను మళ్లీ పెట్టుకుని పెట్టుబడులేని వ్యవసాయం చేసేవారు. కానీ 20, 25 సంవత్సరాల నుండి ప్రభుత్వం,కార్పొరేట్ విత్తన కంపెనీలు క్రమంగా రైతుల దగ్గర నుండి విత్తనాలను దూరం చేసి ఇప్పుడు ఏ చిన్న పంట పెట్టుకోవాలన్న విత్తనాల కంపెనీలపైన ఆధారపడి భారతదేశ వ్యవసాయ రంగం నడుస్తుందని అనడంలో అతిశయోక్తి లేదు. రైతులకు విత్తనాలు భారం కావడంతో పెట్టుబడులు పెరిగి రైతుల ఆత్మహత్యలకు విత్తనాల కొనుగోలు కూడా ఒక ప్రధాన కారణం అయింది. దేశవ్యాప్తంగా 540 విత్తన కంపెనీలు ఉన్నాయి. అవి సంవత్సరానికి దాదాపు 65 నుండి 70 వేల కోట్ల రూపాయల విత్తన వ్యాపారం చేస్తున్నాయని ఒక అంచనా! వ్యవసాయానికి భూమి ఎంత ముఖ్యమైనదో విత్తనం కూడా అంతే ముఖ్యమైనది. ఇది గమనించిన విత్తన కంపెనీలు ప్రతి సంవత్సరం 5000 కోట్ల రూపాయల నకిలీ విత్తనాలు అమ్ముతున్నాయని ఒక అంచనా! ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఒక దగ్గర నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను చూస్తూనే ఉన్నాం. తాజాగా మెదక్ జిల్లా, చేగుంట మండలం, రుక్మాపూర్ గ్రామంలో ఒక విత్తన కంపెనీ వరి నకిలీ విత్తనాలతో సుమారు 45 మంది రైతులు 100 ఎకరాలలో వరి పంట వేస్తే ఒక ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఆనకిలీ విత్తనాలతో ఒక ఎకరాకు 6, 7 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో ఆ రైతులు ఆత్మహత్యలే శరణ్యమని లబోదిబోమంటున్నారు. ఈ నకిలీ విత్తనాలతో పంట దిగుబడి రాలేదని ఎవరికి ఫిర్యాదు చేయాలో ఎవరికి మొరపెట్టుకోవాలో కూడా సరైన వ్యవస్థ లేక రైతులు నష్టపోతున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ విత్తన బిల్లు 2025 డిసెంబర్ 11 వరకు రైతులు, రైతు సంఘాలు సూచనలు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఈ బిల్లు సాగుదారుల కోసమా? కార్పొరేట్ల కోసమా? అని రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి. ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికడుతుందని చెబుతోంది, కానీ విమర్శకులు కార్పొరేట్ పక్షపాతం,జన్యు వైవిధ్యానికి ముప్పు, దేశ విత్తనాల ప్రస్తావనలేదని హెచ్చరిస్తున్నారు. 16 నవంబర్ 2025, విత్తన రంగాన్ని నియంత్రించే నిబంధనలను సమూలంగా మార్చడానికి భారత ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విత్తనాల బిల్లు, 2025, 1966 విత్తనాల చట్టం, 1983 విత్తన నియంత్రణ ఉత్తర్వులను




భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త చట్టం నాణ్యమైన విత్తనాల సరఫరాను మెరుగుపరుస్తుందని, నకిలీలను అరికట్టగలదని, రైతులకు ఎక్కువ రక్షణ కల్పిస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ,2004, 2019లో మునుపటి ప్రయత్నాల మాదిరిగానే, ఈ బిల్లు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. రైతు సంఘాలు,విత్తన నిపుణులు, పౌర సమాజ సంస్థలు ప్రతిపాదిత చట్టం సాధారణ సాగుదారుల కంటే, ముఖ్యంగా సాంప్రదాయ, రసాయన రహిత వ్యవసాయంపై ఆధారపడే వారికంటే విత్తన కంపెనీలు వ్యవసాయ వ్యాపారాలకు బాగా సరిపోతుందని అంటున్నారు. రైతు విత్తనాలు కొన్నప్పుడు విత్తనాలు అమ్మే కంపెనీ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలి.జిల్లాలో ఏ డీలర్ కు ఎంత సీడ్ ఇచ్చారో కంపెనీ జిల్లా వ్యవసాయ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి.జిల్లా వ్యవసాయ అధికారికి కంపెనీ వారు సీడ్ ఎక్కడ ఉత్పత్తి చేసింది? ఏ రైతు వద్ద ఉత్పత్తి చేసింది?తనిఖీ చేసి రిపోర్ట్ ఇచ్చిన అధికారి, కంపెనీ వివరాలు మ్యానుఫ్యాక్చరింగ్ చేసిన యూనిట్ వివరాలు అన్నీ కూడా ఇవ్వాలి. సర్టిఫై చేసిన ఇన్స్పెక్టర్ ఇచ్చిన వివరాలు కూడా ఇవ్వాలి. కంపెనీ వేరే రాష్ట్రంలో నమోదు అక్కడ కార్యకలాపాలు చేస్తుంటే కంపెనీ ఆఫీస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో వేరే రాష్ట్రాలలో ఉన్నప్పుడు ఆ కంపెనీ సీడ్ అమ్ముతున్న రాష్ట్రంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. డీలర్ ఏ రైతుకు ఎన్ని విత్తనాలు అమ్మినది, రైతుకు బిల్లు ఇవ్వాలి. బిల్లులో డీలర్ సంతకం, లేదావేలిముద్ర వేయాలి. డీలర్ ఏ రైతుకు ఎన్ని విత్తనాలు అమ్మినది జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. రైతు తన పొలంలో పండిన పంటను విత్తనం కొరకు వాడిన ఇతర రైతులకు విత్తనం కొరకు అమ్ముకున్న జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. విత్తనం కొన్న రైతులు కూడా ఏ రైతు వద్ద నుండి కొన్నది ఆ రైతు వివరాలు జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. జిల్లా వ్యవసాయ అధికారి ఉద్యానవనాధికారి ఆధ్వర్యంలో జిల్లాకు ఇద్దరు సీడ్ వెరిఫికేషన్ అధికారులను ప్రభుత్వం నియమించాలి. నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసి సరఫరా చేసిన వ్యక్తులకు లేదా కంపెనీలకు కఠినమైన శిక్షలను తక్షణమే అమలు చేయాలి. పంట నష్టపోయిన రైతులకు పరిహారం పొందడానికి సులభమైన మార్గం ఉండాలి. స్థానిక మండల వ్యవసాయ అధికారి రిపోర్టు ఆధారంగా నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఒక నెలలోపు అందించే విధంగా చట్టం ఉండాలి. విత్తనాల పైన ధరల విషయంలో రాష్ట్రప్రభుత్వ నియంత్రణఉండాలి. విత్తనాల ఉత్పత్తి పైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలనియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాల పైన కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతులలో విత్తనాలు కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతం పైగా ఆధారపడ్డ వ్యవసాయ రంగానికి ప్రధానమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్నారు. ఇంత పెద్ద చట్ట సవరణకు తూతూ మంత్రంగా కొన్ని రోజులు కాకుండా ఒక సంవత్సరం దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఒక పెద్ద చర్చ పెట్టి, మట్టి మనుషులైనా రైతుల నుండి రైతు సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలి. ●

# నితీష్ ముందు ఎన్నో సవాళ్లు!

సయ్యద్ నిసార్ అహ్మద్

దేశంలో మరెవ్వరూ చేపట్టిన విధంగా సుదీర్ఘకాలం సీఎంగా పేరుగాంచిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజకీయ భవిష్యత్తు ముమ్ముందు ఎలా ఉండబోతోంది అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది. సీఎంగా నితీష్ మరోసారి బాధ్యతలు చేపట్టాక ఆయన రాజకీయ భవిష్యత్తుకు వచ్చిన ప్రమాదమేమిటీ అన్నది సందేహం వ్యక్తం కావచ్చు. కానీ ఈ సందేహానికి తాజా పరిణామాలు ఊతమిస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండు ఊత కర్రల సాయంతో నడుస్తోంది అన్నది అందరికీ తెలిసిందే ఒకటి ఏపీలోని టీడీపీకి ఉన్న 16 మంది ఎంపీల మద్దతుతో, రెండవది బీహార్‌లో నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూకి ఉన్న 12 మంది ఎంపీల బలంతో. ఇక బీహార్‌లో సీఎం పీఠం విషయంలో కనుక బీజేపీ ఏమైనా రాజకీయ ప్రయోగాలు చేస్తే ఆ ప్రభావం కచ్చితంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద పడుతుంది. వ్యూహాలలో నితీష్‌ని సైతం ఎవరూ తక్కువ అంచనా వేయడానికి అయితే లేదు. ఆయన తిమ్మిని సైతం బమ్మిగా చేయగలరు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ విషయంలో బీజేపీ ఆచీతూచీ అడుగులు వేసింది. తనకుమెజార్టీ సీట్లు వచ్చినా మళ్లీ సీఎం పీఠం నితీష్ కుమార్‌కే బీజేపీ అప్పగించింది. సీఎం పీఠం అప్పగించినట్లు అప్పగించి పక్కల్లో బెల్లంలా తయారయ్యే వ్యూహాన్ని బీజేపీ అమలు చేసేందుకు సిద్ధమైంది. తాజాగా బీహార్ వరుసగా పదోసారి ముఖ్యమంత్రిగా నితీష్ ప్రమాణం చేశారు. ఆయనతో పాటు 25 మంది క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేయగా తాజాగా వారికి శాఖలను కేటాయించారు. ఈ ఎన్నికల్లో జేడీయూ 85 సీట్లు గెలిచి బీజేపీ (89) కంటే కేవలం నాలుగు సీట్లే వెనకబడింది. నితీష్ ముఖ్యమంత్రి కుర్చీపై తన పట్టును నిలుపుకున్నారు, కానీ ఆనందం ఆయనకు పూర్తిగా దక్కలేదు. దాదాపు రెండు దశాబ్దాల పాటు తనవద్దే ఉన్న హోంశాఖను బీజేపీ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరికి అప్పగించారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ సిన్హాకు రెవెన్యు, భూగర్భ శాఖలను కేటాయించారు. వీటితోపాటు కీలక మంత్రిత్వశాఖలను బీజేపీ తన వశం చేసుకొంది. అయితే, నితీష్ కుమార్ దాదాపు 20 ఏళ్లు తన వద్ద అట్టిపెట్టుకున్న హోం శాఖను తొలిసారి ఇతరులకు అప్పగించారు. దేశంలోని ఏ రాష్ట్ర లేదాసమాఖ్య వ్యవస్థలో అత్యంత విలువైన బీహార్ హోం శాఖను మొదటిసారిగా 2005 నవంబర్‌లో నితీష్ కుమార్ చేపట్టారు. అప్పటి నుంచి దాదాపుగా దానిని నిర్వహిస్తున్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో జేడీయూ పేలవ ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ సీఎం పదవికి నితీష్ రాజీనామా చేసి. హిందూస్థాన్ అవామ్ మోర్చాకు చెందిన జితన్ రామ్ మాంఝీకి 2014 మేలో బాధ్యతలు అప్పగించారు. ఆయన 2015 ఫిబ్రవరి వరకూ 9 నెలల పాటు కొనసాగిన సమయంలో తప్ప హోంశాఖ నితీష్ వద్దే ఉంది. అందువల్ల, హోం శాఖను బీజేపీకి అప్పగించడం చెప్పుకోదగ్గ అంశం. అంతేకాదు, కాషాయ పార్టీని పెద్దన్న అని అంగీకరించినట్టయ్యింది. 2020 ఎన్నికల్లో బీజేపీ, జేడీయూలు కలిసి పోటీ చేశాయి. ఆ సందర్భంలో బీజేపీ 74 సీట్లు గెలుచుకుని, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతాదళ్ తర్వాతి స్థానంలో నిలిచింది. జేడీయూ కేవలం 45స్థానాలకే పరిమితమైంది.దీంతో సీఎం పదవి కోసం బీజేపీ పట్టుబడుతుందని భావించారు. కానీ, నితీష్ సీఎంగానే కొనసాగి, హోంశాఖను తన వద్దే అట్టిపెట్టుకున్నారు. కానీ ఇప్పుడు హోంశాఖ నితీష్ కుమార్ నుంచి చేజారింది. కీలకమైన హోంశాఖ బీజేపీ చేతుల్లోకి వెళ్లిందంటే రాష్ట్ర పాలన రిమోట్ ఓ రకంగా బీజేపీ చేతుల్లోకి వెళ్లినట్లే. నితీష్ కుమార్ ఏ మాత్రం తోక జాడించినా వాత పెట్టేలా ప్లాన్ మాత్రం మొదలైంది. ఈ పరిణామాల నేపథ్యంలో నితీష్ కుమార్ మాత్రం మునుపటి మాదిరిగా పూర్తి స్వేచ్ఛగా ఏ మేరకు పనిచేయగలరు అన్నదే ప్రశ్న. బీజేపీ అత్యంత బలంగా ఉంది. మిత్రులు కూడా ఆ పార్టీతోనే ఉంటారు. నితీష్ కుమార్ పేరుకు సీఎంగా ఉన్న ప్రధాన నిర్ణయాలు అన్నీ బీజేపీ ద్వారానే జరిగిపోయే అవకాశముంది. ఇక నితీష్ కుమార్ సీఎం పదవి కూడా దినదిన గండంగా ఉండబోయే పరిస్థితి. నితీష్ కుమార్‌ని బీజేపీ వద్దు అనుకున్నపుడు ఏమైనా చేసే సీన్ అయితే బీహార్‌లో ఉంది. పైగా గతంలో అనేక రాష్ట్రాలలో బీజేపీ ఎత్తులు వ్యూహాలు అందరూ చూసినవే. దాంతో నితీష్ చాలా జాగ్రత్తగానే బీజేపీతో వ్యవహరించాల్సి ఉంది. ఇక పోతే ఎంతగా తగ్గి వ్యవహరించినా నితీష్ కుమార్ ముఖ్యమంత్రిత్వం గరిష్టంగా మూడేళ్ళ ముచ్చటగానే ముగిసే అవకాశం లేకపోలేదు. 2029 ఎన్నికలలో కనుక బీజేపీ పూర్తి మెజారిటీని సాధించి కేంద్రంలో మరోమారు అధికారంలోకి వస్తే అప్పుడు బీహార్‌లో బీజేపీ సీఎం కచ్చితంగా మార్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎందుకంటే బీహార్‌లో ఎన్నికలు తిరిగి 2030 నవంబర్‌లోనే జరుగుతాయి. బీజేపీ సీఎం అక్కడ నుంచి మరో సంవత్సరంన్నర పాటు పాలించే వెసులుబాటు ఉంటుంది. ఈ లోపు జేడీయూ నుంచి ఎమ్మెల్యేలను లాగేసి, ఆ పార్టీ ఎంపీలను లాగేసి సీఎం పీఠం నుంచి నితీష్‌ను బీజేపీ దించే ప్రయత్నం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ●

# సానుభూతి కాదు..సహకారమే ఊపిరి!

డి జె మోహన రావు

సమాజంలో ప్రతి మనిషికి గౌరవంగా బ్రతికే హక్కు ఉంది. శారీరకంగా లేదా మానసికంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, అద్భుతమైన ప్రతిభను కనబరిచే వారే 'దివ్యాంగులు'. గతంలో వీరిని వికలాంగులు అని పిలిచేవారు. కానీ వారిలోని లోపాన్ని కాకుండా, వారిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం వారిని 'దివ్యాంగులు'గా సంబోధిస్తోంది. దివ్యాంగులు అంటే జన్మతః లేదా ప్రమాదం వల్ల శారీరక, మానసిక, మేధో లేదా ఇంద్రియ లోపాలు కలిగి, ఇతరులతో సమానంగా సమాజంలో పాలుపంచుకోవడానికి అవరోధాలను ఎదుర్కొనే వ్యక్తులు. వైకల్యం అనేది వారి వ్యక్తిత్వంలో ఒక భాగం మాత్రమే తప్ప, అది వారి పూర్తి అస్తిత్వం కాదని సమాజం గుర్తించాలి. 1995 నాటి చట్టం కేవలం ఏడు రకాల వైకల్యాలను మాత్రమే గుర్తించగా, 2016లో వచ్చిన నూతన చట్టం ప్రకారం యాసిడ్ దాడి బాధితులు, పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్తులతో కలిపి మొత్తం 21 రకాల వైకల్యాలను ప్రభుత్వం గుర్తించింది. మన దేశ జనాభా ముఖచిత్రాన్ని పరిశీలిస్తే 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 2.68 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారు. ఇది మొత్తం జనాభాలో సుమారు 2.21 శాతం. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ఏ దేశంలోనైనా జనాభాలో 10 నుండి 15 శాతం మంది ఏదో ఒక రూపంలో వైకల్యాన్ని కలిగి ఉంటారు. ఈ అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే మన ప్రభుత్వ లెక్కలు తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం, వైకల్యాన్ని గుర్తించే ప్రక్రియలో లోపాలు, సామాజిక భయంతో కుటుంబాలు వివరాలను బయటకు చెప్పకపోవడమే. ఇక జనాభా నిష్పత్తిని గమనిస్తే, మొత్తం దివ్యాంగులలో పురుషులు 56 శాతం ఉండగా, స్త్రీలు 44 శాతంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే అత్యధిక శాతం దివ్యాంగులు నివసిస్తున్నారు. సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు భౌతికమైనది కాదు. మానసికమైనది. వీరు ఏ పనీ చేయలేరు అనే చిన్నచూపు, లేదా అయ్యో పాపం అనే సానుభూతి రెండూ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా, సామాజిక సంబంధాల్లోనూ, వివాహ వ్యవస్థలోనూ వారు తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు. సినిమా హాళ్లు, పార్కులు, షాపింగ్ మాల్స్, చివరకు దేవాలయాలు కూడా దివ్యాంగులకు అనుకూలంగా లేకపోవడంతో వారు సమాజంలో కలవలేకపోతున్నారు. ఇది వారిని ఒంటరితనం వైపు నెట్టివేస్తోంది. ఒకవేళ ఎవరైనా కష్టపడి పైకి వచ్చినా, వారిప్రతిభను కాకుండా వైకల్యాన్ని హైలైట్ చేయడం మరో రకమైన వివక్ష. సామాజిక అభివృద్ధికి ప్రధాన సూచిక అయిన అక్షరాస్యతలో దివ్యాంగులు వెనుకబడి ఉన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే వీరి అక్షరాస్యత రేటు కేవలం 55 శాతంగా మాత్రమే ఉంది. ఇందులోనూ స్త్రీల అక్షరాస్యత 45శాతంగా ఉండటం ఆందోళనకరం. విద్యా సంస్థల్లో మౌలిక వసతులు లేకపోవడం, ప్రత్యేక బోధనా



పద్ధతుల కొరత వీరి విద్యాభ్యాసానికి ఆటంకాలుగా మారుతున్నాయి. ఉద్యోగ రంగంలో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. సుమారు 64 శాతం మంది దివ్యాంగులు నిరుద్యోగులుగా లేదా ఎటువంటి ఉత్పాదక పనుల్లో పాల్గొనలేని వారిగా మిగిలిపోతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, ఉన్నత స్థాయి ఉద్యోగాల కంటే క్లర్క్ లేదా గ్రూప్‌డి స్థాయిలోనే వీరి ప్రాతినిధ్యం కనిపిస్తోంది. అనేక బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోవడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. భారత రాజ్యాంగం దివ్యాంగులకు ప్రత్యేక రక్షణ కల్పిస్తోంది. అధికరణ 14 సమానత్వాన్ని, అధికరణ 15 వివక్ష రహిత సమాజాన్ని కాంక్షిస్తుండగా, అధికరణ 41 ప్రకారం వైకల్యం ఉన్నవారికి పనిహక్కు, విద్యాహక్కు కల్పించాలని రాజ్యాంగం నిర్దేశించింది. ఈ స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మకమైన 'దివ్యాంగుల హక్కుల చట్టం2016'ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3శాతం నుండి 4శాతానికి పెంచడమే కాకుండా,ఉన్నత విద్యాసంస్థల్లో 5 శాతం సీట్లను కేటాయించింది. ఎవరైనా దివ్యాంగులను అవమానిస్తే లేదా వారి పట్ల వివక్ష చూపితే కఠిన శిక్షలు విధించే వెసులుబాటును కూడా ఈచట్టం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. వీటిలో 'సుగమ్య భారత్ అభియాన్' ముఖ్యమైనది. ఇది ప్రభుత్వ భవనాలు, రవాణా వ్యవస్థ, సమాచార సాంకేతికతలలో భౌతిక అడ్డంకులను తొలగించి, దివ్యాంగులకు సులభతర వాతావరణాన్ని కల్పిస్తుంది. విద్య కోసం ఉపకార వేతనాలు, ఉద్యోగుల కోసం రిజర్వేషన్లు, యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ కార్డ్ ద్వారా ప్రభుత్వ పథకాలను సులభంగా పొందే సౌలభ్యం, వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ వంటివి ఈ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎక్కడైనా సంక్షేమ ఫలాలను పొందేందుకు వీలుగా ఈ కార్డులను జారీని వేగవంతం చేశారు. ఇవే కాకుండా నేషనల్ ఫెలోషిప్స్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక సహాయం కూడా అందుతోంది. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ, సామాజిక దృక్పథంలో మార్పు రానంత వరకు దివ్యాంగుల కష్టాలు తీరవు. మన సమాజంలో సాధారణ మహిళలే అనేక వివక్షలు ఎదుర్కొంటుంటే, దివ్యాంగ మహిళలు అటు స్త్రీగానూ, ఇటు దివ్యాంగురాలిగానూ 'ద్వంద్వ వివక్ష' అనుభవిస్తున్నారు. ఈ వివక్షను అధిగమించడానికి పరిష్కారం కేవలం చట్టాల అమలులోనే కాకుండా, సమాజ దృక్పథంలో మార్పు రావడంలో ఉంది. వైకల్యాన్నిశాపంగా భావించే మూఢనమ్మకాలు, కొన్ని కార్యాలయాల్లో ర్యాంపులు లేకపోవడంవంటి నిర్మాణాత్మక లోపాలు వారి ప్రగతిని అడ్డుకుంటున్నాయి.ఈ సమస్యలను అధిగమించాలంటే 'చేతకాదు' అనే భావన నుండి 'చేయగలరు' అనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. దివ్యాంగులను జాలి చూపాల్సిన వ్యక్తులుగా కాకుండా, ప్రత్యేక సామర్థ్యం కలిగిన పౌరులుగా సమాజం గుర్తించాలి. ప్రైవేట్ సంస్థలలోను రిజర్వేషన్లను మరింత కఠినంగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు ఆదేశాలు జారీచేయాలి. అన్ని ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం,సాంకేతికత అందుబాటులోకి తీసుకురావాలి. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో వైకల్యంపై అవగాహన పెంచడం, వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడమే భవిష్యత్తుకు నిజమైన పరిష్కారం అవుతుంది. వైకల్యం అనేది శరీరానికి సంబంధించినదే తప్ప, మనసుకు లేదా ప్రతిభకు కాదనే సత్యాన్ని ప్రతి పౌరుడు గ్రహించాలి. ●

5_5.qxd 12/3/2025 12:31 AM Page 1



## దుష్టశిక్షణ శిష్ట రక్షణలో దోర్నాల ఎస్సై మహేష్ దిట్ట

### - చట్ట విశ్వాసం పెంచుతున్న పోలీసు అధికారి



**పెద్దదోర్నాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

దోర్నాల మండలంలో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి శాంతి భద్రతల పర్యవేక్షణలో దోర్నాల ఎస్సై వి.మహేష్ దిట్టగా నిలిచారు.దోర్నాల పరిధిలో దొంగతనాలు అరికట్టడంలో కేసులు చేధించడంలో నేరాల కట్టడిలో తనదైన శైలిలో బలమైన కట్టడి చేస్తున్నారు. రాత్రి పహారా బలోపేతం. అనుమానితులపై ప్రత్యేకంగా నిఘా. అక్రమాలకు, నేరాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో వదలమనే స్పష్టమైన హెచ్చరిక. నేరగాళ్లకు చట్టం ఎంత కఠినమో, అమాయకులకు అది ఎంత రక్షణగా ఉంటుందో తన విధానంతో ప్రదర్శిస్తున్నారు.

**శిష్ట రక్షణ - మంచివారికి భరోసా :**



ప్రజాసేవను ముఖ్యంగా భావించే ఎస్సై మహేష్ ప్రజలతో సమావేశాలు నిర్వహించి భద్రతపై అవగాహన, రోడ్డు నియమాల ప్రచారము, మహిళా భద్రతపై సూచనలు, విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్, ఇవన్నీ చేపట్టి శాంతి భద్రతలు మెరుగుపరుస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు ఉన్న ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్,సేఫ్టీ డ్రైవింగ్స్ పై ఆయన సూచనలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఎస్సై మహేష్ కఠిన చర్యలు తీసుకుంటూనే మంచి వారికి పూర్తి రక్షణ ఇస్తుండటం స్థానిక ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచింది. పోలీసులు ప్రజలు కలిసి పని చేస్తే నేరాలకు చోటివ్వద్దనే సందేశాన్ని ఆయన తన సేవల ద్వారా స్పష్టం చేస్తున్నారు.

**చెడును శిక్షిస్తాం.. మంచిని కాపాడుతాం :**




దుష్టులపై కఠిన చర్యలు శిష్టులపై రక్షణాత్మక వైఖరితో ఎస్సై మహేష్ దోర్నాలలో చట్ట వ్యవస్థకు కొత్త ఎత్తుకు తీసుకెళ్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. పోలీసింగ్ అంటే కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని, ప్రజలతో నమ్మక బంధం నిర్మించడం అదే క్రమంలో నేరాలపై ఉక్కు పాదం మోపి నేరాలు జరగకుండా కాపాడడం క్రమశిక్షణ నిలబెట్టడం. శాంతి భద్రతలను కాపాడటంలో నేరాలను అణిచివేయడంలో ఎస్సై వి.మహేష్ ఒక ఆదర్శ అధికారిగా నిలుస్తున్నారని దోర్నాల మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ఎప్పుడూ అండగా ఉంటూ శాంతి భద్రతలను భంగం కలిగించే వారికి మాత్రం ఉపేక్ష చూపరు.లా అండ్ ఆర్డర్ నిర్వహణలో ముఖ్య భూమిక పోషిస్తూ చిన్న పెద్ద వివాదాలు,రోడ్డు ప్రమాదాలు,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆయన ముందుంటున్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తూ నేరస్తుల్లో భయాన్ని కల్పిస్తూ శభాష్ ఎస్సై మహేష్ అంటూ ప్రజల హృదయాల్లో నిలిచారు. వివిధ నేరాల పరిశోధనలలో ఎస్సై మహేష్ అపూర్వ ప్రతిభ కనపరుస్తున్నారు. ఒక సంఘటన జరగగానే వెంటనే స్పందించి కేసు దర్యాప్తు వేగవంతం చేయడం ఆయన ప్రత్యేకతగా మారింది. దోర్నాల్లో దొంగతనాలు కేసుల్లో అరెస్టు చేయడం, హత్య కేసుల్లో నిందితురాలను చాకచక్యంగా పట్టుకోవడంలోనూ, గంజాయి కేసులను అరికట్టడం, రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులకు సత్వర వైద్య సేవలు అందించడంలో ఎస్సై వి.మహేష్ పాత్రను దోర్నాల ప్రజలు అభినందిస్తున్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సౌకర్యాలు, సేవల ప్రయాణం మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన కనిగిరి ప్రభుత్వాసుపత్రిని సందర్శించి వైద్య సిబ్బందితో సమస్యలు, అవసరాలపై సమీక్ష న్విహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కొత్త ఎక్స్ రే యంత్రాన్ని ప్రారంభించారు. పేద ్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సబ్బ్ంది మరింత బాధ్యతగా వ్యవహారించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్నా కోమలి దేవి కుమార్తె జన్మదినం సందర్భంగా కంగారు మదర్ కేర్ యూనిట్‌లో శిశువులకు దుస్తులు పంపిణీ చేవారు. తదుపరి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రిలో సౌక్యాలు మరింత మెరుగుపరచడం, రోగుల కోసం అవరమైన పరికరాలు కొనుగోలు, భద్రతా కార్యక్రమాల బలోపేతంపై చర్చించారు. ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వెంకట సుబ్బయ్య, వైద్యాధికారులు డాక్టర్ వి.తిరుపతిరెడ్డి, డాక్టర్ వి.సునీత,డాక్టర్ బి.సురేష్, డాక్టర్ కేసుప్రియా, డాక్టర్ కే.స్రవంతి, హాస్పిటల్ అబివృద్ధి కమిటీ సభ్యులు షేక్ రహిమాన్, చెన్నా కోబలి దేవి, బుల్లా బాలబాబు, షేక్ ఫిరోజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## పేర్నమిట్టలో ఏ 4.62 సెంట్స్ కోట్ల రూపాయల భూములు

### భారీ ఆక్రమణలపై రెవెన్యూ శాఖ కొరడా

**సంతనూతలపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట డౌన్ సమీపంలో నాలుగు ఎకరాల 62 సెంట్స్ ఛానల్ వాగు పోరంబోకు భారీ ఆక్రమణలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, మండల సర్వేయర్ ఎం.రాజేష్, సర్వేశాఖ , రెవెన్యూ, ఇరిగేషన్ బృందం మంగళవారం ఆయా ఆక్రమణలను పరిశీలించి ఆయా భూమి విస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులు ప్రకారం హద్దులను గుర్తించారు. ఆయా ఛానల్ వాగు పోరంబోకు ప్రభుత్వ భూమి నందు గృహ నిర్మాణాలు, దుకాణాలను, ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని నిర్మించారు. రెవెన్యూ రికార్డులు ప్రకారం పేర్నమిట్ట సర్వే నెంబర్ 215ఏ/1ఏ 4 ఎకరాల 56 సెంట్స్ భూమి, అదే విధంగా ఏ/1 ఏ నందు 6 సెంట్స్ భూమి మొత్తం నాలుగు ఎకరాల 62 సెంట్స్ భూమి ఆక్రమణలకు గురైనట్లు రెవెన్యూ శాఖ గుర్తించారు. హైదరాబాద్ తరహాలో ఈ భారీ ఆక్రమణలను తొలగింపుకు రెవెన్యూశాఖ ప్రత్యేక కసత్తు చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన కోట్ల రూపాయలకు చెందిన భూమి ఆక్రమణలకు గురైనట్లు ఈ మేరకు గుర్తించారు. త్వరలో ఆక్రమణల తొలగింపుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలను చేపడుతుంది.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన పంటల అభివృద్ధిపై మాగుంట ప్రశ్న



**ఒంగోలు - ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధికి మిద్ పథకం క్రింద ప్రాజెక్టు ప్రతిపాదనలు,కేటాయించిన - వాడిన నిధులు, లబ్ధిదారులు మరియు అభివృద్ధి చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి,రామనాథ్ ఠాకూర్ సమాదానమిస్తూ - 202526లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధికి మిద్ పథకం క్రింద వచ్చిన 71 ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆమోదింప బడ్డాయని, దేశం మొత్తంలోగత ఇదు సంవత్సరాలలో 202122 లో 13914 యూనిట్లు, 202223లో 14092 యూనిట్లు, 202324లో 10799 యూనిట్లు, 202425లో 11919 యూనిట్లు, 202526లో 8281 యూనిట్లు మంజూరు కాబడినవని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో 71 ప్రోజేక్టులకు రూ.7230 లక్షలు మంజూరుకాగా,ప్రకాశం జిల్లాలో 9ప్రాజెక్టులు మంజురు కాబడినవని తెలిపారు. రాష్ట్రం మొత్తంలో 1,750 మంది రైతులు లబ్దిపొందగా,ప్రకాశం జిల్లాలో 87 మంది రైతులు లబ్దిపొందారని కేంద్ర మంత్రిగారు తెలియజేశారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - జిల్లా కలెక్టర్ ఏ.రాజాబాబు








**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనిజిల్లా కలెక్టర్ ఏ.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో పీజీఆర్ ఎస్ పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మహిళల లైంగిక వేదింపులు, డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా నిరోధం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉంటారని ప్రజలకు పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో కొండపి, మార్కాపురం, వై.పాలెం నియోజకవర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఐవీఆర్ ఎస్ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడంలేదని ప్రభుత్వానికి సర్వేలు వస్తున్నాయని ఆయన అన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో మూడు రోజులు ప్రజల్లో పర్యటించాలని ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఆయన చెప్పారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జిల్లాలో సురక్షిత నీరు మాసంగా ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ మాసం రోజులు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయనచెప్పారు. గ్రామ పంచాయతీలో మున్సిపాలిటీల్లో పైపు లైన్, తాగునీటి పథకాల మరమ్మత్తులు చేపట్టి పూర్తి స్థాయిలో ్రజలకు సురక్షిత తాగునీరు అందిస్తున్నామని భరోసాను ప్రజలకు కల్పించాలని ఆయన చెప్పారు. ఫ్లోరైడ్ ప్రాంతాల్లో నీటి పరీక్షలు చేపట్టి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కాలేజీల్లో డ్రగ్స్ గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. మహిళలపై లైంగికవేదింపులు జరగకుండా మహిళలకు, బాలికలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌ను ఒక్కొక్క అధికారి ఒక హాస్టల్‌ను దత్తత తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ నెల 5న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌ను నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌కు తల్లిదండ్రులు ఇద్దరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ ఓబులేసు, సీపీఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, డీఎస్ఓ పద్మశ్రీ, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి

**ఒంగోలు - ప్రభాతవార్త**

రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి డబుల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవు దేశీయ రైతాంగానికి నష్టం కలిగించేలా దిగుమతి సుంకాల తగ్గింపులక్షల్లో నష్టాలు వస్తే,వేలల్లో పరిహారమా.. దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టేలా జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి ఒప్పందం జామాయిల్, సుబాబుల్ కర్ర కొనుగోలులో పాత విధానాన్ని అమలు చేయాలి పంటలకు గిట్టుబాటు ధరలపై,రైతాంగ పరిస్థితుల పై కనీస సమీక్షలు కూడా చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల ధ్వజం రైతాంగానికి లాభాలు తెచ్చిపెట్టే మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న పంటలేవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారంమీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ పంటలు ఏవో, వాటికి ప్రభుత్వం ఏ విధంగా గిట్టుబాటు ధరలు ఇస్తుందో, వాటిని ఎలా సేకరిస్తారో, రైతాంగానికి నగదు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక,ఏ పంటలు వేయాలో అర్థం కాక రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. దేశంలో రైతుల ప్రయోజనాలపై గాని, పంటల గిట్టుబాటు ధరలపై గాని, ముందస్తు ప్రణాళికలపై గాని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఒక్క సమీక్షసమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం, వారికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియ జేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మిరప సాగుకు ఎకరాకు రెండు లక్షల మేర పెట్టుబడులు అయితే, ఇటీవల వచ్చిన వరుస తుఫానులతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. లక్షల్లో నష్టపోతే, వేళల్లో పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కాళ్ల వద్ద దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టి ఎటువంటి శాస్త్రీయత లేని జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవటందుర్మార్గమన్నారు. దీని కారణంగా దేశీయంగా క్వింటా రూ. 2400 ధర ఉన్న మొక్కజొన్న నేడు రూ. 1600 కు పడిపోయింది. ఎవరి ప్రయోజనాల కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, సంతనూతలపాడు, కొండేపి నియోజకవర్గాల పరిధిలో మూడు లక్షల క్వింటార్ల సెనగ గత రెండు సంవత్సరాలుగా కొనేవారు లేక కోల్డ్ స్టోరేజీలలో మగ్గుతున్నాయన్నారు. గత నెలలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళన సందర్భంగా మార్క్ ఫెడ్ అధికారులు శనగ కొనుగోలు కోసం ప్రభుత్వానికి అనుమతులు కోరుతున్నామని, అనుమతులు రాగానే పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే తర్వాత తెలిసిన విషయం ఏమిటంటే ఈ రబి సీజన్లో పండించినపంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించినట్టు తెలిసిందన్నారు. మరి కోల్డ్ స్టోరేజ్ లో మగ్గుతున్న పంట సంగతి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సెనగ పై 30!! నుండి దిగుమతి సుంకాలను తగ్గించిన కారణంగా క్వింటా కాక్ 2 రకం రూ. 10,500, జే జే 11 రకం రూ. 8,500 నుండి రూ. 5,500 కు ధరలు పడిపోయాయన్నారు. సరాసరిన రైతుకు ఎకరాకు రూ. 40 వేలు మేర నష్టం వాటిల్లుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం వర్జీనియా పొగాకు సాగులో రైతులకు లాభాలు వచ్చాయన్నారు. దీంతో గతేడాది బ్యార్ని కి మించి పొగాకుఉత్పత్తికి అనుమతులు ఇచ్చార న్నారు. దాదాపు పొగాకు కొడుగోలు ఏడున్నర నెలపాటు సాగింది అన్నారు. దీంతో పొగాకులో




తూకం, నాణ్యత లోపించిందన్నారు. రైతులు తెచ్చిన పెట్టుబడిలా వడ్డీలు పెరిగాయి అన్నారు. గత ఏడాది సరాసరిన కిలో పొగాకు రూ. 276 పలికితే ఈ ఏడాది మాత్రం రూ. 220 మాత్రమే దెక్కిందన్నారు. దీంతో రైతులు కిలోకు రూ. 55 మేరా నష్టం వాటిలిందన్నారు. 20 ధరలు తగ్గాయన్నారు.సరాసరిన ద్రవ్యోల్బనం చూసుకుంటే 30 నష్టం వాటిల్లుతున్నట్టు తెలుస్తుందన్నారు. ఇప్పటికే పొగాకు నారు మూట రేటు రూ. 7వేల కు చేరటంతో పొగాకు సాగు వెయ్యాలా వద్దా అని రైతులు ఆలోచనలో పడ్డారన్నారు. గిట్టుబాటు ధరలపై రైతులకు భరోసా ఇచ్చేవారు కరువయ్యారన్నారు. అలాగే బర్లీ పొగాకు పరిస్థితి కూడా ఆగమ్య గోచరంగా ఉందన్నారు.గతేడాది పండించిన పంటను కొనుగోలు చేసే వారు లేక నానా ఇబ్బందులు పడ్డారన్నారు.రైతాంగ ఆందోళనలతో ప్రభుత్వం నిధులు కేటాయించిందే తప్ప సక్రమంగా కొనుగోలు జరగలేదన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ జిల్లాలో రబి సీజన్లో లక్ష 43 వేల హెక్టార్లలోసాగు జరగవలసి ఉండగా ఇప్పటివరకు కేవలం 28 వేల 600 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయన్నారు.ఏ పంటలు వేసుకోవాలో అర్థంకాక రైతులు సాగుకు దూరంగా ఉన్నారన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఇళ్ల వద్దనే నిల్వ ఉన్నాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం అనే పేరుతో మరోసారి రాష్ట్రరైతాంగని మోసగించేందు కు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమానికి వచ్చే అధికారులను, ప్రజా ప్రతినిధులనురైతులు ఏ పంటలు వేస్తే గిట్టుబాటు ధర ఇస్తారో నిలదీయాలని పిలుపు నిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్ మాట్లాడుతూ దేశంలో రైతాంగం పండిస్తున్న ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు.కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగాఉందన్నారు.కనీసం నష్ట పరిహారాలు ఇవ్వకపోగా, బ్యాంకులు పంట రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వటానికి కూడా ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలభారత విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ జామాయిల్, సుబాబుల్ రైతులు మధ్యవర్తుల చేతుల్లో పడి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2014 జామాయిల్,సుబాబుల్ లను వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయించి, రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీలే డబ్బులు చెల్లించి,ఆ తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీలు కంపెనీలకు అమ్ముకునే వెసులుబాటు ఉండేది. దీంతో రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ కర్రను అమ్ముకునే వారన్నారు. అయితే నేడు దళారీల చేతుల్లో పడి కర్ర రైతు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాత విధానాన్ని తిరిగి అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఇంటికి కంప్యూటర్ జ్ఞానం చేరాలి

### - వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే కార్యక్రమం



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే సందర్భంగా కనిగిరి ఐడియల్ కంప్యూటర్స్ లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞాన ప్రాముఖ్యతను వివరించారు. ప్రవీణ మాట్లాడుతూ నేటి యుగం పూర్తిగా డిజిటల్ ప్రపంచంగా మారిపోయిందని, ఉద్యోగాలు, వ్యాపారాలు విద్య, బ్యాంకింగ్ ప్రతి పని కంప్యూటర్‌పై ఆధారపడి సాగుతోందని తెలిపారు. టెక్నాలజీ తెలిసిన వారికి మాత్రమే మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 2001లో మొదటి సారిగా వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన కంప్యూటర్ ఆపరేటర్ చేయడం,సాఫ్ట్‌వేర్‌లుఉపయోగించడం,ఇంటర్నెట్‌ని సురక్షితంగా వినియోగించడం, వీటన్నింటిని తెలుసుకోవడం ఇప్పుడు చదవడం, రాయడం ఎంత ముఖ్యమో అంతే ముఖ్యమైందని తెలిపారు. కంప్యూటర్ జ్ఞానం ఉంటే ఉద్యోగావకాశాలు పెరగడం, స్వయం ఉపాధి సాధ్యం కావడం, ఆన్‌లైన్ చదువు, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు సులభతరమవడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన వివరించారు. డిజిటల్ ఇండియా లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి ఇంటికి కంప్యూటర్ విద్య చేరాల్సిన అవసరం ఉందని, గృహిణులు, పెద్దలు, విద్యార్థులు అందరూ కంప్యూటర్ నేర్చుకోవడం కాలానుగుణమని ప్రవీణ్ పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే రద్దు చేయాలి

### - ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ

**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ జీవోలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, పేదలకు అందుబాటులో ఉండే వైద్య విద్యను కాపాడాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మాచవరంలో మంగళవారం వార్డు అధ్యక్షుడు సూరసాని చిన్న కాశిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగిస్తే, పేదలకు వైద్య విద్య అందని ద్రాక్ష అవుతుంది. మాజీ సీఎం వైఎస్ జగన్ పేద కుటుంబాల్లోని పిల్లలకు వైద్య విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. ఇప్పుడు పీపీపీ మోడల్ పేరుతో మెడికల్ సీటు కోట్లు పెట్టి కొనాల్సిన పరిస్థితి రాబోతోంది. ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు కోటి సంతకాల్పజా ఉద్యమం ప్రారంభించాల్సిన సమయం ఇది అని తెలిపారు. ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని, ప్రజా ఆరోగ్యం, వైద్య విద్యను వ్యాపార వస్తువులుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు తప్పకుండా ఎదుర్కొంటారని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, యనమల గోవిందరెడ్డి, కాసుల బాలగురవయ్య, కన్నేటి సుబ్బారెడ్డి, యాల్ల కృష్ణారెడ్డి, కేసరి వెంకట నారాయణరెడ్డి, పోతిరెడ్డి రమణారెడ్డి, బత్తుల ఏడుకొండలు, ఒంటిపెంట శివకృష్ణారెడ్డి, బత్తుల రమేష్, కాసు బ్రహ్మారెడ్డి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



6_6.qxd 12/3/2025 12:33 AM Page 1



# సామాజిక చైతన్యంతోనే దళితులకు సమన్యాయం

## - రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహార్

## - ఎస్సీ కమిషన్ సేవలు పార్టీలకతీతం - దళిత హక్కుల పరిరక్షణే తమ లక్ష్యం

**సంతమాగులూరు, డిశంబర్ ,ప్రభాతవార్త**




దళిత సామాజిక వర్గాలు చైతన్యం అయినప్పుడే సామాజిక సమ న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవ హార్ అన్నారు. త్రిపురాంతకంలోమంగళవారం ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ అధికారిక పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆయన సంతమాగులూరు మండల అధికారుల విన్నపంమేరకు మండలపరిషత్ కార్యాలయం లో స్థానిక అధికారులు నాయకులు కార్యకర్త లతో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులు దళిత సామాజిక న్యాయం లో గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసం ఏమైనా ఉన్నదా అన్న ప్రశ్నకు జవహర్ సుదీర్ఘ సమాధానమిచ్చారు. తాను తెలుగుదేశం పార్టీ నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఫార్సు మేరకు ఎస్సీ కమీషన్ చైర్మన్ అయ్యానన్నారు. తాను చైర్మన్ పదవిలో ఉన్నంతవరకు తమ సేవలు పార్టీల కతీతంగా సాగుతాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా దళితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు.ప్రకాశం జిల్లా చీమకుర్తి, పార్వతీపురం లాంటి ప్రదేశాల్లో ఇప్పటికీ కుల వివక్ష నడుస్తుండటం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కుల వివక్షతను రూపుమాపటం కష్టతరం అవుతుందని జవహర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే దళితుల చైతన్య లోపం వల్లే ఎక్కువగా నష్టపోతున్నారని జవహర్ అభిప్రాయపడ్డారు. దళిత సామాజిక వర్గాల్లో చైతన్యం రావాలని అందరూ సమైక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాడి సాధించుకోవాలని ఆయన సూచించారు.చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దళిత హక్కుల పరిరక్షణ కట్టుబడి పని చేస్తుందని జవహార్ అన్నారు. సంతమాగులూరు మండలానికి ప్రథమంగా విచ్చేసిన జవహర్ను స్థానిక అధికారులు తహసిల్దార్ కే.రవిబాబు,ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి,మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు,సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్, సంతమాగులూరు మండల టిడిపి అధ్యక్షులు చేఊరి వాసురెడ్డి,వివిధ గ్రామాల నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ ఘనంగా సన్మానించారు.

# దివ్యాంగులకు అండ దండ అన్నీ తానై

## - నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**బల్లికురవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**




మండలంలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన దమ్ము అంజయ్య పుట్టుకతో దివ్యాంగుడు డిగ్రీ వరకు చదివి ఐదు సంవత్సరాలు టైలరింగ్ వృత్తితో కుటుంబానికి అండగా నిలిచాడు. 2011లో వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో మండల వికలాంగుల సమాఖ్య ఏర్పాటు చేసి,అధ్యక్షునిగా వ్యవహరిస్తూ మండలంలోని దివ్యాంగులందరిని పొదుపు గ్రూపులుగా ఏర్పాటు చేసిన, వారి ఆర్థిక అవసరాలు ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన లబ్ధి ఈతర సంక్షేమ పథకాలను వారికి అందజేయడంలో అన్ని తానై వ్యవహరిస్తూ అండదండలు అందిస్తుంటాడు. బ్యాంకు రుణాలు, సీఐఎఫ్ రుణాలు ద్వారా చిల్లర దుకాణాలు,ఎలక్ట్రానిక్ షాపులు,టీవీ రిపేరు షాపులు, సోడా బండ్లు, కుట్టు మిషన్లు ఇలా వివిధ రకాల ఉపాధి,వ్యాపారాలు నిర్వహించుకోవడానికి దివ్యాంగులకు అవకాశం కల్పించడంలో ప్రముఖ పాత్ర తనదే. 2011 నుండి సదరం సర్టిఫికేట్లు లేని దివ్యాంగులను గుర్తించి వారికి సదరం సర్టిఫికేట్లు మంజూరు చేయించి, అప్పటి నుండి శాసనసభ్యులుగా ఉన్న రవికుమార్ గారి ద్వారా పెన్షన్లు మంజూరు చేయించడం, నివేశ స్థలాలు లేని దివ్యాంగులకు స్థలాల సమస్యను శాసనసభ్యులు వారి ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నుండి దివ్యాంగులకు ఇచ్చే మ్యారేజ్ ఇన్సెంటివ్‌లు మంజూరు చేయించడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో జైపూర్ ఆలింకో సంస్థ వారి ద్వారా బ్యాటరీ ఛార్జింగ్ ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, మొదలగు ఉపకరణాలు, అందించడంలో కూడా అంజయ్యది ప్రముఖ పాత్ర. నేడు వికలాంగుల దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# పాఠశాల తనిఖీ

**బల్లికురవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన బల్లికురవలోని ప్రాథమిక పాఠశాలను చీరాల ఉప విద్యాశాఖ అధికారి డి.గంగాధర్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న టువంటి ఎఫ్ఎల్ఎన్, టీపీఎఆర్ఎల్ కార్యక్రమం వివరాలను పరిశీలించారు.విద్యార్థుల పని పుస్తకాలు, అసైన్మెంట్ పుస్తకాలు, హాలిస్టిక్ కార్డులను పరిశీలించారు. విద్యార్థుల యొక్క అకాడమిక్ సాండర్డ్స్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి కే.రమేష్ బాబు ఉన్నారు.

# మట్టి ట్రాక్టర్లను అనుమతించాలి

**బల్లికురవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



ప్రభుత్వం నుండి మైనింగ్, గ్రావెల్, కంకర, సీసర వస్తువుల హక్కులను సొంతం చేసుకున్న ఏఎంఆర్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ నిత్యావసరాలలో భాగంగా తరలించుకుని మట్టికి అనుమతి ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రమైన బల్లికురవలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను ఏఎంఆర్ సిబ్బంది ఆటంక పట్ల పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విధమైన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి గ్రామీణ ప్రాంత ప్రజలకు, వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**మార్కాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ఆఫ్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో మార్కాపురంలోని పంచాయతీ ఆఫీస్ ఆవరణలో మామిడి మొక్కలు నాటడం జరిగింది. ఇలాంటి మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్తు తరాలకు ఫలములు,ఫలితం చాలా ఉపయోగకరమని పవిత్రంగా భావించి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, రొటేరియన్ కామినేనిజనార్దన్,కాశోలు వెంకటేశ్వర్లు, కన్వెంగంటి శ్రీనివాసరావు,కొండగుంట వెంకటరావు, మోటుపల్లి అంజయ్య,పంచాయతీ ఈవో తన్నీరు శ్రీనివాసరావు, పంచాయతీ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసిన టంగుటూరు మండల నాయకులు

**టంగుటూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

ఇటీవల హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ చేయించుకుని సింగరాయకొండ క్యాంపు కార్యాలయానికి వచ్చిన మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజక వర్గఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొణిజేడు గ్రామ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు ఈదా వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు రవి, టీసీ సెల్ నాయకులు అయ్యారావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదిమూలపు సురేష్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వీరితో పాటు టంగుటూరు మండల వైసీపీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం సెక్రటరి భరత్‌రెడ్డిలు కలిసిన వారిలో ఉన్నారు.



# మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులే గైర్హాజర్

## - ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రశ్నార్థక చిహ్నం

## - ప్రజాప్రతినిధుల కోసం ఎదురు చూసిన ఎంపీడీవో

## - చేసేదిలేక సమావేశం వాయిదా

**పెద్దదోర్నాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**





పెద్దదోర్నాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధుల గైర్హాజరుతో నిరాశ నిస్పృహల మధ్య తీవ్ర నిరాశాజనక పరిస్థితుల్లో వాయిదా పడింది. ప్రజల కోసం,ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే సమావేశానికి హాజరు కాకపోవడం స్థానికంగా తీవ్రచర్చ నీయాంశ మైంది. పెద్ద దోర్నాల మండల ప్రజాపరిషత్ సమావేశం డిసెంబర్ 2వ తేదీన ఎంపీపీ గుమ్మా పద్మజ అధ్యక్షతన జరగాల్సి ఉంది. ఈ మేరకు అందరూ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లకు సర్క్యులర్ జారీ చేశారు. అధికారులు మాత్రం వచ్చి సమావేశంలో కూర్చున్నారు. ప్రజా ప్రతినిధులలో ఎంపీపీ గుమ్మ పద్మజ, జడ్పీటీసీ సభ్యురాలు లతా బాయి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు వంటి కీలక ప్రజా ప్రతినిధులు ఎవరు హాజరు కాకపోవడంతో అధికారులు గంటల తరబడి ఎదురు చూశారు. అధికారులు ఒకరికొకరు చూసుకుంటూ ఇంకా కాసేపటికి వస్తారు.ఒక అరగంట చూద్దాం. మరో 10 నిమిషాలు చూద్దాం అని ఆశతో చివరి వరకు చూశారు. కనీసం సమావేశం ప్రారంభించేందుకు ఒక్కరు కూడా హాజరు లేక కోరం కూడా లేకపోవడంతో ఎంపీడీవో టీఎల్ ప్రసూనదేవి ఎట్టకేలకు సమావేశాన్ని వాయిదా వేయక తప్పలేదు. అధికారులే ఎదురు చూసి చూసి నిరాశతో తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొనడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం కాదా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల గైర్హాజర్ పట్ల మండల ప్రజలు అసహనానికి గురయ్యారు. ప్రజా సమస్యలు చెప్పుకునే వేదిక ఇలా నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రతినిధులు ఎందుకు..? ప్రజల పక్షాన నిలబడాల్సిన వాళ్లే గైర్హాజరవడం బాధాకరమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్న ఈ నిర్లక్ష్య ధోరణిపై అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికి నియమ నిబంధనల ప్రకారం మరొక తేదీ నిర్ణయించి సమావేశం నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజా సమస్యలు చర్చించాల్సిన వేదికలు ప్రజా ప్రతినిధుల కుర్చీలు ఖాళీగా ఉంటే ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుందని మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. సర్వసభ్య సమావేశం వేదిక మీద మాత్రం ఎంపీడీవో ప్రసూనాదేవి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున నాయుడు మాత్రమే కూర్చున్నారు. ఇతర అధికారులు మాత్రం వేదిక ముందు ఉన్నారు. ప్రజాప్రతినిధులు మాత్రం ఒక్కరు కూడా హాజరు కాకపోవడం ఈ జనరల్ బాడీ సమావేశానికి కొసమెరుపు.

# అరకొరగా మంజూరు చేసిన ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు

## - ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య

**కొనకనమిట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



విద్యార్థుల విద్య కుంటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎడ్యుకేషనల్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులు అరకొరగా ఉన్నాయని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య అన్నారు. మంగళవారం కొనకనమిట్ల మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లి, మర్రిపాలెం, వద్దిమడుగు, తువ్వపాడు, చిన్నారికట్ల, గొట్లగట్టు, నాగంపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులు, 2025 జూన్‌లో జరిగిన బదిలీలలో రిలీవర్ లేక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు వారు రిలీవ్ అయ్యే విధంగా పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ఒక్క ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల, త్రిపురాంతకం మండలాలలో మొత్తం 400 ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 236 ఎస్జీటీ పోస్టులు రాష్ట్ర మొత్తం మీద ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్‌గా మంజూరు చేస్తే ఏ మూలకొస్తాయని విమర్శించారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని విద్యార్థుల మూల్యాంకనాలను పుస్తక రూపంలో కాకుండా పేపర్ ద్వారా రాయించే విధంగా ఉండాలని ఉపాధ్యాయులు ఎస్టీయు జిల్లా అధ్యక్షునికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కొండలరావు, జిల్లా కార్యదర్శి నక్కల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మేధావుల ఫోరం కమిటీ కార్యదర్శిగా సురేష్ నియామకం

## - సురేష్‌కు పలువురు అభినందనలు

**టంగుటూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మేధావుల ఫోరం కమిటీ కార్యదర్శిగా మండలంలోని కాకుటూరివారిపాలెం గ్రామానికి చెందిన వైకాపా యూత్ నాయకులు తొట్టెంపూడి సురేష్‌ను ఈ మేరకు నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన వైకాపా జిల్లా అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పార్టీ జిల్లా పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొండపి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, డాక్టర్ ఎం.వెంకయ్యలకు ఆయన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పార్టీ రాబోవు కాలంలో ప్రతిష్ఠ కొరకు అధికారంలోకి తీసుకురావడానికి మా వంతు పార్టీ కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా సురేష్‌ను జిల్లా, మండల స్థాయి వైకాపా శ్రేణులు అభినందించారు.

# తుఫాన్ వర్షాలు అనంతరం వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## - కేవీకే ఫోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్

**దర్శి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

తుఫాన్ వర్షాలు అనంతరం వివిధ పంటలలో తీసుకున్న జాగ్రత్తల గురించి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలు పోసుకునే దశలో ఉన్న రకాల గింజ గట్టిపడే దశలో ఉన్న పంట అధిక వర్షాలకు గురి అయితే కల్లాల మీద దాన్నే ఉన్నప్పుడు పోతదశకు ముందే నుండి పోతదశలో తెగుళ్ల నివారణ. వీటి గురించి క్లుప్తంగా వివరించారు. మినుము, పెసర నువ్వులు, వేరుశనగ, వరి పెరుగుదల దశలలో వరిపైరు నీటి ముప్పుకి గురైన మొక్కజొన్న పెరుగుదల దశలో ఉన్న మొక్కజొన్న పైర్లు వర్షాలు ఎక్కువ అయితే అదే విధంగా తుఫాన్ వర్షాలు కంటే ముందు వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచలయ్య హత్యను ఖండిస్తూ నిరసన

**నాగులుప్పలపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



నెల్లూరు పట్టణం వేదాయపాలెం సమీపంలో ఆర్‌డీటీ కాలనీలో సీపీఎం నాయకుడు కళాకారుడు కామ్రేడ్ కే.పెంచలయ్య హత్యను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరులో మంగళవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ గంజాయి మద్యం వలన కలిగే నష్టాలను తన పాటల ద్వారా వివరిస్తూ ప్రజలను యువతను చైతన్యం చేయడాన్ని ఓర్వలేని గంజాయి హంతక ముఠాలు, వ్యాపారం చేస్తున్న ముఠా దారుణంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సామాజిక సేవా కార్యకర్త టి.శామ్యూల్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు నేటి యువత చెడు మార్గం పడుతున్నారని అటువంటి మంచి మార్గంలో నడిపించేందుకు పెంచలయ్య తన పాటల ద్వారా చైతన్యపరచడాన్ని సహించని గూండాలు హత్య చేయడం బాధాకరమైన విషయమన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను ప్రభుత్వమే అరికట్టాలని కోరారు. గుండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి.బసవపున్నయ్య, వెంకటేశ్వర్లు, ఎలీష, మాదాసు నాగేశ్వరరావు, యు.ఆంజనేయులు, సామాజిక సేవా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలని వినతి

**తాళ్లూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త**



మండలంలోని బెల్లం కొండవారి పాలెంలో పారిశుద్ధ్య కార్మికులగా పని చేస్తున్న కార్మికులకు 26నెలలుగా జీతాలు చెల్లించలేదు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి. అజితకు వినతి పత్రం అందించారు. 26 నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబ పోసిన కూడా ఇబ్బంది పడుతున్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

**తాళ్లూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త**




మండలంలోని తూర్పు గంగవరంలో అయ్యప్ప స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి స్వామి డాక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా పడి భజన కార్యక్రమంలో మండలంలోని అయ్యప్ప ,శివ,సర్వ దీక్ష స్వాములను ఆహ్వానించి పూజాకార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి 18 అభిషేకాలు, 18 కలశాల పూజ, వాయిద్యాలతో పల్లకి సేవ చేశారు. వేలాది మంది స్వాములతో స్వామి వారి గానామృతం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేశారు.అలాగే మంగళవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు.

# దొనకొండను మార్కాపురం జిల్లాలో కలపాల్సిందే

**దొనకొండ,డిసెంబర్ 2,ప్రభాతవార్త**



డి బి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గొట్టిముక్కల సుజాత ప్రకాశం జిల్లాలోని దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో మండల కేంద్రమైన దొనకొండ ను నూతనంగా ఏర్పడుతున్న మార్కాపురం జిల్లాలో కలపాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గొట్టిముక్కల సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు దొనకొండ లో జరిగిన విలేకరుల సమావేశంలో సుజాత మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న దొనకొండను నూతనంగా ఏర్పడుతున్న మార్కాపురం జిల్లాలో కలపాలని ప్రస్తుతం ఏవైనా పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లాలంటే సుమారుగా 90 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉందని అంత దూరం ప్రయాణం చేయలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దొనకొండకు సుమారుగా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్కాపురం జిల్లాలో దొనకొండను కలిపితే ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళటానికి ఇబ్బంది లేకుండా ఉంటుందని దొనకొండ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని ఎవరైనా దొనకొండకు పనులు నిమిత్తం రావాలంటే కనీసం బస్సు సౌకర్యం కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా దొనకొండకు నిరంతరం బస్సు సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని దొనకొండ అభివృద్ధి "గోవిందమ్మ గొప్ప ఇంటి మీద చెత్త" అనే సామెత చందంగా ఉందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దొనకొండను నూతనంగా ఏర్పాటు చేస్తున్న మార్కాపురం జిల్లాలో కలిపి దొనకొండ అభివృద్ధికి కృషి చేయాలని అలా చేయని పక్షంలో దొనకొండ వాసులతో కలిసి నిరసన దీక్ష చేపడతామని సుజాత పిలుపునిచ్చారు.

# లంక దినకర్‌ను కలిసిన బిజెపి నేతలు

## - వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం విజ్ఞప్తి

**దొనకొండ,డిసెంబర్ 2,ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, 20 సూత్రాల హామీల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్‌ను రాష్ట్ర సచివాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు కలిసి దర్శి నియోజకవర్గంలో వరి పండిస్తున్నటువంటి రైతుల కోసం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం గురించి విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే లంకా దినకర్ స్పందించి రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో సంప్రదించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించడం జరిగిందని. అదేవిధంగా దర్శి మండలంలో 15 కేంద్రాలు, కురిచేడు మండలంలో 6 కేంద్రాలు, దొనకొండ మండలంలో3 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో వరి పంట చేతికి వచ్చిన తర్వాత ఎప్పుడో నామమాత్రంగా కేంద్రాలు ఏర్పాటు చేసే వారిని, ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాల దృష్ట్యా ప్రజలకు మంచి చేయాలనే ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా కరోనా తర్వాత దొనకొండ రైల్వేస్టేషన్‌లో రైల్లో నిలుపుదల కోసం దొనకొండ బిజెపి నేతలు సంప్రదించినప్పుడు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవతో మాట్లాడి రైళ్ల నిలుపుదలలో సహకారం లంక దినకర్ అందించారని పొన్నం శ్రీనివాసులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పువ్వాడి దామోదర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కడియాల లలిత్ సాగర్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు

**దర్శి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ వెన్నంటే ఉండి నడిపించే యంగ్ డైనమిక్ లీడర్ డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి ముందస్తుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత్ సాగర్‌ని దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, నీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెలుగొండారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నపరెడ్డి వీర నాగిరెడ్డి.ఈ సందర్భంగా కడియాల లలిత్‌సాగర్ జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని మరి ఎంతో ఉన్నత స్థాయిలో ఉండాలని మా అందరికి ఆదర్శంగా నిలవానలి కోరుకుంటున్నాము.

## భవన నిర్మాణ కార్మికుల నిధులను దుర్వినియోగం చేసిన కూటమి ప్రభుత్వం

**దర్శి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



కర్నూలులో భవన నిర్మాణ కార్మికులతో వాళ్ళ సమస్యలు వింటూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇస్తున్న రవితిలా గురించి వివరిస్తున్న బెంగుళూరు శాంతి నగర్ ఎమ్మెల్యే బెంగుళూరు సిటీ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ ఎన్ఏ హరీష్ అలాగే మన రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల చైర్మన్(కేకేసీ) దర్శి నియోజకవర్గం సమన్వయకర్త, నంద్యాల జిల్లా పీసీసీ అబ్జర్వర్ కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల విధులని కార్మికులకు ఉపయోగించకుండా నాలుగు వేల కోట్లను దుర్వినియోగం చేసిన కూటమి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి నంద్యాల జిల్లా అబ్జర్వర్ ఈదా సుధాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్, కేకేసీ జిల్లాఅధ్యక్షులు పఠాన్ ఖాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 13న మండల సర్వసభ్య సమావేశం

**బల్లికురవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కుసుమకుమారి తెలియజేశారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు ప్రముఖంగా చర్చించనున్నట్లు ఆమె వివరించారు.

# వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలపై సెమినార్

**దర్శి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



దర్శిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ ప్రత్యేక విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం - నైతిక విలువలు అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మస్తాన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధులుగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధులు కే.యలమందారెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి బాలికలే రేపటి నవభారత నిర్మాతలని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో అగ్రగామిగా ఉన్నారని, ఎలాంటి రాగద్వేషాలకు, అభద్రతాభావానికి లోను కాకుండా శారీరకంగా, మానసికంగా ఉండి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుని గమ్యం చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకుతున్న డాక్టర్ కడియాల జన్మదిన సంబరాలు

### - ప్రజాభిమానం కట్టలు తెంచుకున్న వేళ అభిమాన నేత జన్మదిన ముందస్తు వేడుకలు సందడి





**దర్శి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
దర్శి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, యువ నేత మన అభిమాన నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదినోత్సవ ఈ నెల నాలుగో తేదీ ఉన్న నేపథ్యంలో అభిమానులు నేతలు ముందస్తుగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్‌లతో తమ అభిమానాన్ని తెలియ జేస్తున్నారు. జన్మదినం రోజున డాక్టర్ కడియాల తిరుపతి దర్శనానికి వెళ్తున్నారని తెలుసుకున్న దర్శి నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున మంగళవారం నరసరావుపేట వారి నివాసానికి చేరుకుని అభిమానంతో ముంచేత్తారు. శాలువాలు, కేక్‌లు, బొకేలతో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి పేదవానికి న్యాయం జరిగినప్పుడే నాకు నిజమైన జన్మదిన వేడుక జరుపుకున్నట్లని దర్శి నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని మన యువ నేత ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నానని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల తెలిపారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి వెన్నుదన్నుగా ఉంటూ దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, తాళ్లూరు, దర్శి, దొనకొండ, దర్శి, దొనకొండ,దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న), నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## టీడీపీ నేత సుబ్బారావుకు నివాళులర్పించిన పోట్ల గోవిందు



**పుల్లలచెరువు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
మండలంలోని అక్కపాలెం గ్రామం మాజీ సర్పంచ్ బందెల సుబ్బారావు మంగళవారం అకాల మరణం నేపథ్యంలో పలువురు టీడీపీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పుష్పగుచ్చాలు అర్పించి నివాళులర్పించారు. పుల్లలచెరువు మండలం టీడీపీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, ఎంపీపీ కందుల వెంకటయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, సీనియర్ నాయకులు రెంటపల్ల సుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, మేడికొండ లక్ష్మణ్ నారాయణ, సిద్దనపాలెం సుబ్బారావు, అక్కపాలెం మాజీ సర్పంచ్ యర్రయ్య, కృష్ణమూర్తి తదితరులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, మేమున్నాం తెలుగుదేశం పార్టీ ఎప్పటికి మీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అక్కపాలెం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పార్థివ దేహానికి చివరి నివాళులర్పించారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**మార్టూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో చల్లగుండ్ల చంద్రమౌళి అంజలి ఆర్థిక సహకారంతో చల్లగుండ్ల వీరాస్వామి జ్ఞాపకార్థం గా మార్టూరులోని వెంకయ్య ఆశ్రమం నందు పేదలకు అన్నదానం, స్వీట్లు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు రోటేరియన్ కొల్లపాటి సుబ్రహ్మణ్యం, చల్లగుండ్ల అంజలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## మార్కాపురం జిల్లాలో దొనకొండను చేర్చాలి : ఓరుగంటి మల్లిక్



**మార్కాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
నూతన మార్కాపురం జిల్లాను ప్రకటించి నందుకు ప్రభుత్వానికి స్వాగతం తెలియజేస్తూ, జిల్లాలో దొనకొండ ప్రాంతాన్ని చేర్చకపోవడం పట్ల తీవ్రనిరాశ వ్యక్తమైంది.పశ్చిమ ప్రకాశం విద్యావంతుల-మేధావుల వేదిక, మార్కాపురం జిల్లా సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో పత్రికా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వేదిక సభ్యులు ఈద చెన్నయ్య, ఓరుగంటి మల్లిక్, దేవిరెడ్డి నాగేంద్రుడు,మినిగప్రసాద్, మధుసూదనరావు, సిపిఐ నాయకులు అందే నారాయణ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, మార్కాపురం ప్రాంతం చరిత్రవారంగా నిర్లక్ష్యానికి గురైందని, దొనకొండకు ఉన్న పారిశ్రామిక-రాజధాని సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని కొత్త జిల్లాలో తప్పనిసరిగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.కొత్త జిల్లాకు మార్కాపురం అనే పేరునే కొనసాగించాలని, ఇతర పేర్లపై ఆలోచించకూడదని స్పష్టం చేశారు.అలాగే మార్కాపురం జిల్లా అభివృద్ధికి 10ఏళ్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, వెలుగొండ ప్రాజెక్టును 2026లోపు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## వీఆర్ఏ నాగయ్య తాత్కాలికంగా విధుల నుండి తొలగింపు : తహశీల్దార్ చిరంజీవి



**మార్కాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
పెద్ద నాగులవరం గ్రామ రెవిన్యూ సహాయకుడు కొండేటి నాగయ్యను విధుల పట్ల నిర్లక్ష్యం తుఫాను సమయంలో గ్రామంలో అందుబాటులో లేకపోవడం, పై అధికారుల సూచనలు పాటించకపోవడం వంటి ఆరోపణలపై మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి తాత్కాలికంగా విధుల నుండి తొలగించారు. మొంథా తుపాను సమయంలో గ్రామంలో నష్టం జరిగినప్పటికీ సదరు సహాయకుడు విధులలో పాల్గొనకపోవడం, గత హెచ్చరికల తర్వాత కూడా వైఖరిలో మార్పు లేకపోవడం గ్రామ రెవిన్యూ అధికారి నివేదికలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుకు కూడా వివరణ సమర్పించకపోవడంతో ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవిన్యూ సర్వీస్ రూల్స్ -2005 నిబంధన 42 ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఈ ఉత్తర్వులపై 30 రోజుల్లోగా సబ్ కలెక్టర్ మార్కాపురం వద్ద అప్పీల్ చేసుకోవచ్చని తహశీల్దార్ కార్యాలయం తెలిపింది.

## జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జన్మదిన వేడుకలు



**గిద్దలూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జన్మదినము సందర్భంగా మంగళవారం నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జన్మదిన కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్, నంద్యాల జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో స్ప్రింగ్ బోర్డ్ విద్యార్థులు



**గిద్దలూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో గిద్దలూరు పట్టణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి ప్రజలతో పాటు విద్యాసంస్థలు కూడా విశేష స్పందన చూపాయి. ఈ సందర్భంగా స్ప్రింగ్ బోర్డ్ విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు మార్కాపురం జిల్లా ఏర్పాటు తమ భవిష్యత్ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ర్యాలీ మొత్తం ఉత్సాహభరితంగా సాగగా, పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

## నూతన వరుడిని ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



**సీఎస్‌పురం డిసెంబర్ 2, ప్రభాతవార్త**
మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన వీఆర్‌ఏ షేక్ గౌస్ భాషా కుమారుడు మహబూబ్ భాషా వివాహం మండల కేంద్రమైన సీఎస్‌పురం రెహమాన్ కళ్యాణ మండపం నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు టీడీపీ సీనియర్ నాయకులు ఎన్‌సీ మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసరావు, కోవిలంపాడు సర్పంచ్ షేక్ కాదర్ బి, బుజ్జి, మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్, పంచాయతీ వార్డు మెంబర్ షాను, కాలువ నరసయ్య, అహ్మద్ టీచర్, చావా వెంకట సుబ్బయ్య, టి.లక్ష్మీనారాయణ పాల్గొని నూతన వరుడు మహబూబ్ భాషాను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.


## వాతావరణ కాలుష్య నివారణ మనందరి బాధ్యత

### - తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు



**పామూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అతి పెద్ద పరిశ్రమల విపత్తులో ఒకటైన బోపాల్ గ్యాస్ దుర్ఘటనలో కోల్పోయిన విలువైన జీవితాలకు స్మరించుకునే రోజుగా గుర్తించడమైందని ఈ రోజు జరుపుకునే వెనుక ప్రధాన లక్ష్యం పారిశ్రామిక విపత్తుల వలన నివారించడానికి మానవ నిర్లక్ష్యం అని పరిశ్రమల ఉద్గరాల వల్ల ఏర్పడు కాలుష్యం, వాయు కాలుష్యం నీరు, నేల శబ్దం అనేక ఇతర కాల కాలుష్యాల వలన పర్యావరణం చాలా కాలంగా రాజీ పడిందని దీపావళి పండుగ రోజు కాల్చే క్రాకర్స్ వలన పరిశ్రమల ద్వారా వచ్చే గ్యాస్ లీకేజీ పేలుళ్ల రోజు రోజు పెరుగుతున్న వాహన పరిశ్రమలు గాలిలో వెలువడుతున్న వాయువులు ఓజోన్, నైట్రోజన్, ఆక్సెల్, సల్ఫర్ డయాక్సైడ్, ఉద్గార కాలే, కాలుష్యం వెలుబడుతుందని మరెన్నో సహా అనేక అంశాలు కాలుష్యం పెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు.

## మార్కాపురం జిల్లా సాధించిన ఎన్ డి ఎ కూటమి



**గిద్దలూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా ప్రకటించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లకు అభినందనలు తెలుపుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ర్యాలీ గిద్దలూరు పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి రాచర్ల గేట్ వరకు బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి గజమాలతో స్వాగతము పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్‌వలి షఫీ,సీనియర్ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి,బాదుల్ల, కొప్పుల నర్సింహులు, శివపురం రవికుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండలంలో పర్యటించిన దిత్వా తుఫాను మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు



**కొమరోలు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
కొమరోలు మండల ద్విత్వ తుఫాను ప్రత్యేక అధికారి కె.ఆంజనేయులు మంగళవారం మండలం లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందస్తు చర్యలలో భాగంగా ప్రకాశం జిల్లా సరిహద్దు గ్రామమైన తిమ్మారెడ్డిపల్లె గ్రామ పరిధిలో ఇంకా మిగిలి ఉన్న వరి పంటపై రైతులకు జాగ్రత్తలు తెలియజేశారు. అల్లినగరం గ్రామ పంచాయతీ లోని శిధిలావస్థకు వచ్చిన ప్రైవేట్ బీసీ హాస్టల్ భవనంను ఆయన పరిశీలించి, భవనంను మూసివేయించి హాస్టల్‌ను ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ భవనంనకు తరలించారు. అల్లినగరం గ్రామం నందు రైతులు ఆరబెట్టిన వరి ధాన్యమును పరిశీలించి చెడిపోకుండా జాగ్రత్త పరచుకోవలసినదిగా రైతులకు సూచించారు. బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ లోని రైతు నారాయణరెడ్డికి సంబంధించిన అరటి, బొప్పాయి తోటలను పరిశీలించి తుఫాను గాలులు వీచిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. కొమరోలు మండల తుఫాను ప్రత్యేక అధికారి వెంట ఎంపిడిఓ సానికొమ్ము సత్యం, డిప్యూటీ తహశిల్దార్, డిప్యూటీ ఎంపిడిఓ, ఏపీవో, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**కంభం, డిసెంబరు 2, ప్రభాతవార్త**
శ్రీ ఈశ్వరమ్మ ఆరాధన పండగ సందర్భంగా మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో ఈనెల 13వ తేదీ శనివారం రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8గంటలకు జరిగే బండలాగుడు పందెంలో గెలుపొందిన ఎడ్ల జతలకు మొదటి బహుమతి రూ.40వేలు,రెండవ బహుమతి రూ.30 వేలు,మూడవ బహుమతి రూ.20వేలు, నాలుగవ బహుమతి రూ.10 వేలు,ఐదవ బహుమతి రూ.5 వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనదలచిన ఎడ్ల జతల యజమానులు ఈనెల 13వ తేదీలోపు రూ.500లు ప్రవేశ రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9866710054 నెంబరును సంప్రదించాలని వారు తెలిపారు.

## కర్రతో దాడి చేసిన వ్యక్తికి రోజంతా నిలబడే శిక్ష, రూ.5 వేలు జరిమానా

**గిద్దలూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలో భీమవరపు చిరంజీవి అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కణాల వెంకటయ్య అనే వ్యక్తి కర్రతో దాడి చేశాడు. 2018 వ సంవత్సరంలో జరిగిన ఈ దాడి ఘటనపై అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూర్తి సాక్షదారులతో నిందితుడిని గిద్దలూరు కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టగా కేసును పరిశీలించిన న్యాయమూర్తి భరత్ చంద్ర వెంకటయ్య నేరం చేశాడని ధృవీకరించారు. చిరంజీవిపై కర్రతో దాడి చేసిన వెంకటయ్యకు రోజంతా కోర్టులో నిలబడాలని శిక్ష విధించడంతోపాటు రూ.5వేలు జరిమానా విధించారు. ఇటువంటి తప్పులు మళ్ళీ చేయరాదని న్యాయమూర్తి భరత్ చంద్ర నిందుతుడిని మందలించారు. వెంకటయ్య వయసు, అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని కొంతవరకు శిక్షణ తగ్గించినట్లు న్యాయమూర్తి అన్నారు.

### మార్కాపురం జిల్లా ప్రకటనపై ఒకవైపు పాలాభిషేకాలు.. మరోవైపు ఆందోళనలు

- దర్శి-దొనకొండ-కురిచేడు చేర్పే అసలు న్యాయం
- దొనకొండ-కురిచేడు విడిపోతే పరిపాలన సౌలభ్యం దెబ్బతింటుందని ప్రజాసంఘాల హెచ్చరిక




**మార్కాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాకోసం 63 రోజులపాటు కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు కలిసి చేసిన నిరవధిక పోరాటం ప్రభుత్వాన్ని కదిలించినా, అప్పట్లో జిల్లా ప్రకటన నిలిచిపోయింది. అయితే ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి పలుమార్లు స్పష్టంగా ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కొత్త ప్రభుత్వం ముందుకు రావడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. అయితే నాలుగు నియోజకవర్గాలతో కొత్త జిల్లాను ప్రకటించినా, భౌగోళికంగా అత్యంత సమీపం, అభివృద్ధికి కీలకమైన పారిశ్రామిక కారిడార్ సమీపం, విపరీతంగా ప్రభుత్వ భూములు లభ్యత వంటి అంశాలు ఉన్నప్పటికీ దర్శి, దొనకొండ, కురిచేడు మండలాలను ఒంగోలు జిల్లాలోనే ఉంచడం పెద్ద వివాదంగా మారింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాల పునర్విభజన అవసరమన్న ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలంటే, ప్రజలు చెబుతున్నట్లు దర్శి నియోజకవర్గం మార్కాపురంలో కలవాలి. దొనకొండ-కురిచేడు మండలాలు మార్కాపురం జిల్లాలో ఉండాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే త్వరలోనే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టే అవకాశాలున్నట్లు స్థానిక సంఘాలు స్పష్టంగా హెచ్చరిస్తున్నాయి.

## తాళిబొట్టుసరడు చోరీ..ఇరువురు ముద్దాయిల అరెస్టు



**కొమరోలు, డిసెంబర్ 2 ,ప్రభాతవార్త**
తాళిబొట్టు సరడు చోరీ ఘటనకు సంబంధించి ఇరువురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు గిద్దలూరు రూరల్ సీఐ జె రామకోటయ్య, కొమరోలు ఎస్సై జె నాగరాజు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడప జిల్లాకు చెందిన బుక్కే సతీష్ నాయక్, మూడే ఆంజనేయులు నాయక్‌లు గత నెల 11వ తేదీన మండలంలోని గోనపల్లె గ్రామం సమీపంలోగల పోలేరమ్మ గుడి వద్ద ఏలూరు వెంకటసుబ్బమ్మ అనే మహిళ బొప్పాయి కాయలు అమ్ముతుండగా ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు తాళిబొట్టు సరుడును చోరీ చేసి పారిపోయారు. ఆ మేరకు ఎస్ఐ జె నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య ఆధ్వర్యంలో కొమరోలు ఎస్సై జె నాగరాజు, పోలీసు సిబ్బంది, మంగళవారం తాటిచెర్ల మోటు వద్ద ఇరువురు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్దనుండి రూ.1,80,000 విలువ గల మూడు తులాల బంగారు తాళిబొట్టు సరదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీ కేసును త్వరగా ఛేదించిన పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా

- జనవరి 1 నుండి మార్కాపురం జిల్లాలో పరిపాలన విభాగాలన్నీ ప్రారంభం
- వెనుకబడిన గిద్దలూరుకు 2027నాటికీ డివిజన్ హోదా
- రాబోయే తరాలకు భవిష్యత్తును అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయం
- 2027 నాటికీ లక్ష ఇరవై వేల ఎకరాలకు వెలుగొండ జలాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**గిద్దలూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త**
పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు వేలాదిమంది పాల్గొన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ హోరెత్తింది. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే నేడు జిల్లాను ప్రకటించటం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిసెంబర్ 30 నాటికీ అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి, జనవరి 1 నుండి నూతన జిల్లా నుండే పరిపాలన కొనసాగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నాటికీ వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### వెనుకబడిన గిద్దలూరుకు 2027 నాటికీ డివిజన్ హోదా :

వెనుకబడిన గిద్దలూరును కూడా 2027 నాటికీ డివిజన్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. రాబోయే భావితరాలకు భవిష్యత్తును అందించటమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థుల భవితకు కృషి చేస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయమని గతంలో వారు 51 రోజుల పాటు జిల్లా సాధన కోసం అహర్నిశలు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ నాయకులు, విద్యార్థులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతం చేయాలి

**రాచర్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
ఈనెల 5వ తేదీ శుక్రవారం జరిగే మూడవ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని రాచర్ల2 మండల విద్యాశాఖ అధికారి, బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి వి గిరిధరశర్మ అన్నారు. మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కొన్ని ముఖ్య అంశాలు పాటించాలన్నారు. శుక్రవారం మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని వేరుశనగ బెల్లం చిక్కి ఇవ్వాలని, మీటింగ్‌లో పాల్గొనే వారి సంఖ్యను ముందే అంచనా వేసి ఏజెన్సీ కి చెప్పాలన్నారు. భోజనం రుచిగా ఉండాలని భోజన ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హాజరైన వారి సంఖ్య భోజన వివరాలు టైటిల్ శుభ్రంగా ఉంచుకోవాలని, క్లీనింగ్ కిట్లు కెమికల్స్ మరియు శానిటరీ నాప్కిన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గిద్దలూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త**
33కేవీ అంబవరం ఫీడర్ విద్యుత్ లైన్ మైంటెనెన్స్ కారణంగా నేడు బుధవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ముండ్లపాడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ గిద్దలూరు డిఈ బి శేషగిరిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముండ్లపాడు సబ్ స్టేషన్ పరిధితోపాటు బురుజుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కంచిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కృష్ణంశెట్టి పల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గృహ విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## నూతన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్‌ను సత్కరించిన కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది



**సంతనూతలపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల నూతన డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్)గా బాధ్యతలు తీసుకున్న పి.రవికుమార్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో జి.శారద కుమారి, మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పీడీ వినీల్ కుమార్, జే.బాలకృష్ణ, షేక్ భాషాలు, పంచాయతీ కార్యదర్శులు టి.మౌనిక, ఎం.లక్ష్మి పార్వతి తదిరతులు నూతన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్‌ను సత్కరించిన వారిలో ఉన్నారు.

### తాత్కాలిక ప్రాతిపదికపై అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

## నియమకంపై అర్హులు దరఖాస్తులు సమర్పించండి

**సంతనూతలపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలనే సదుద్దేశంతో సబ్జెక్టు టీచర్ ఒకరైనా లేని పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికపై అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు నియామకం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు ఎంఈఓ డి.వెంకారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు 08-12-2025 నుండి 07-05-2026 వరకు మాత్రమే పని చేసే విధంగా చేయడం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.12,500 రూపాయలు గౌరవ వేతనంగా చెల్లించడం జరుగుతుందన్నారు. సంతనూతలపాడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు నందు స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్ట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రవరం నందు స్కూల్ అసిస్టెంట్ షోసల్ స్టడీస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ రెండు ఖాళీలకు సంబంధిత సబ్జెక్టు నందు తగిన అర్హతలు కలిగిన వారు, వారి అప్లికేషన్‌ను విద్యార్హతల జెరాక్స్ కాపీలను, ఆధార్, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, పాన్ డీటెయిల్స్ జెరాక్స్ కాపీలను జతచేసి 05-12-2025 సాయంత్రం 5 గంటల లోపు మండల విద్యాశాఖ అధికారి సంతనూతలపాడు వారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సిందిగా ఎంఈఓ వెంకారెడ్డి కోరారు.

## స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్..ఎఫ్‌డిఎస్ఎస్ తప్పనిసరి

- ఎఫ్‌డిఎస్ఎస్ లేని మూడు బస్సులకు నోటీసులు
- 10 రోజుల్లో అమలు చేయాలి.. లేకపోతే సీజ్...



**మార్కాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఉప రవాణా అధికారి ఆర్. సుశీల పర్యవేక్షణలో లేకపోవడంతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్ పరిధిలో స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మార్కాపురం ప్రాంతంలో మొత్తం 21 స్కూల్ బస్సులను అధికారులు పరిశీలించారు. తనిఖీల సమయంలో మూడు బస్సుల్లో ఎఫ్‌డిఎస్ఎస్ (ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం) లేకపోవడంతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు సంబంధిత స్కూల్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. ఎఫ్‌డిఎస్ఎస్ అమరికకు పది రోజుల గడువు ఇచ్చినట్టు తెలిపారు. గడువు ముగిసినా వ్యవస్థ అమర్చని పక్షంలో బస్సులను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

### స్కూల్ బస్సుల్లో తప్పనిసరి భద్రతా ప్రమాణాలు:

ఎమర్జెన్సీ ఎగ్జిట్ స్పష్టంగా ఉండాలని, ఆ ఎగ్జిట్ వద్ద సీట్లు తొలగించి ప్రవేశం సులభం చేయాలని, ప్రతి సీటు వద్ద సేఫ్టీ హేమర్ తప్పనిసరి, ఫైర్ సిలిండర్లు అందుబాటులో ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ తప్పనిసరి అని,బస్సు ఇంజిన్‌కు ఎఫ్ డి ఎస్ ఎస్ వ్యవస్థ అనివార్యం అని తెలిపారు. ప్రత్యేకంగా 2019 అక్టోబరు 1 తర్వాత రిజిస్ట్రేషన్ పొందిన అన్ని స్కూల్ బస్సుల్లో ఎఫ్‌డిఎస్ఎస్ తప్పనిసరి అని అధికారులు గుర్తు చేశారు. ఈ నిబంధన పాటించకపోతే జరిమానాలు విధించి, బస్సులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

8_8.qxd 12/3/2025 12:35 AM Page 1



## మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**అద్దంకి, డిసెంబరు 2,ప్రభాతవార్త**
విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం 10.30 గంటలకు కొరిశపాడు మండలం యర్రబాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన క్యాంపు కార్యాలయం ప్రతినిధి తెలిపారు.

## మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు



**అద్దంకి, డిసెంబరు 2,ప్రభాతవార్త**
సింగరకొండలోని కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ -11 విభాగపు విద్యార్థులతో వారం రోజుల పాటు స్పెషల్ క్యాంపులో భాగంగా మంగళవారం మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ షర్మిలా రాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెల్పుల మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అద్దంకి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సుబ్బరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.రాజశేఖర్, డాక్టర్ వి. ప్రసాద్, చల్లా ప్రసాద్, రామకృష్ణ, శిఖామణి, నారాయణ,శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నేత్ర వైద్యానికి మన్నె రామారావు ఆర్థిక సాయం



**కొరిశపాడు , డిసెంబరు 2, ప్రభాతవార్త**
అరుదైన నేత్ర సంబంధ వ్యాధితో బాధ పడుతున్న మేదరమెట్ల గ్రామానికి చెందిన చిన్నారి నందిగామ తన్వి ఉమ శ్రీ కంటి శస్త్ర చికిత్సకై టిడిపి నాయకుడు ప్రకాశం జిల్లా మాజీ టిడిపి ఉపాధ్యక్షులు మన్నె రామారావు 75వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన ఉమశ్రీ ఐదు సంవత్సరాల చిన్నవయసులో కంటి సమస్యలతో బాధపడుతుంది హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ డాక్టర్లు చిన్నారి కంటి శాస్త్ర చికిత్స కై నాలుగు లక్షల దాకా ఖర్చవుతుంది అని తెలిపారు. తల్లిదండ్రులు ఆర్థిక సహాయానికై గ్రామ టిడిపి నాయకుడైన మన్నె రామారావు ఆశ్రయించారు స్పందించిన ఆయన తన సన్నిహితు లైన రవ్వవరపు అపర్ణ తదితరుల సహకారంతో 75 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మంగళవారం నాడు బస్టాండ్ సమీపంలోని తన ఆఫీసులో బాధితురాలికి ఆమె తల్లిదండ్రులు తన అనుచరుల సమక్షంలో అందజేశారు. అంతేకాక ప్రముఖ వైష్ణవ పూజారి ఆయన రామకృష్ణను తన ఆఫీసుకు పిలిపించుకొని బాలికకు స్వస్థత కలగాలని ప్రత్యేకంగా పూజలు కూడా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామం మాజీ సర్పంచ్ బొల్లేపల్లి సుబ్బారావు, ఆయన సోదరులు మన్నెయుగంధర్, మన్నెప్రసాద్, గ్రామఉపసర్పంచ్ మన్నె దుర్గారావు, గండవరపు నారాయణస్వామి,మన్నం వెంకటేశ్వర్లు,బొల్లినేని వంశీకృష్ణ,మన్నె ఫణి తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్ల మండలం టీడీపీ బలహీన బూత్‌లపై సమగ్ర సమీక్ష

### - ఒంగోలు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి నాయకులతో సమావేశం



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ బలహీనంగా ఉన్న బూత్‌లను బలోపేతం చేయాలనే లక్ష్యంతో కొనకనమిట్ల మండల పరిధిలో టీడీపీ విస్తృత సమీక్షా సమావేశాలు న్విహించారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి ఈ సమావేశాలకు హాజరై మండలంలోని పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో చర్చించారు. కొనకనమిట్ల మండలంలోని 183, 164, 169, 170, 171, 172, 174 బూత్‌ల పరిస్థితులను తమ్మినేని వెంకటరెడ్డి సమీక్షిస్తూ ప్రతి బూత్‌లో ఉన్న బలహీనతలు, సమస్యలు ప్రజా అభిప్రాయాలను సవివరంగా సేకరించారు. ఈ సందర్భంగా కార్యకర్తల చేతుల నుండి వినతి పత్రాలను స్వీకరించి, బూత్‌స్థాయి బలోపేతానికి అవసరమైన సూచనలు అందించారు.ఆయన మాట్లాడుతూ మార్కాపురం మండలంలోని అన్ని బూత్‌లను పటిష్టపరచడం పార్టీప్రధాన లక్ష్యం. నాయకులు పరస్పర సహకారంతో ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా పని చేయాలి. ప్రతి ఇంటికి పార్టీ సందేశం చేరే విధంగా బూత్ కమిటీలు మరింత చురుకుగా వ్యవహరించాలని అన్నారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి అవసరాలు, స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశాల్లో టీడీపీ మండల స్థాయి, క్లస్టర్ స్థాయి, బూత్ స్థాయి నాయకులు పాల్గొని తమ సూచనలు వెల్లడించారు.

## బసాపురంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం

**కొనకనమిట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని బసాపురంలో ఇరువురికి డెంగ్యూ జ్వరాలు అనే శీర్షికతో మంగళవారం జిల్లా పేజీలో కథనం ప్రచురితమైంది. స్పందించిన వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో ఎబేట్ పైరిథ్రామ్ ద్రావణాలను నీరు నిల్వ ఉన్న మురుగు కాలువల్లో పిచికారి చేయించారు. పారిశుధ్య కార్యక్రమాలను ఈవోఆర్డి శ్రీదేవి, దగ్గరుండి చేయించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. జ్వర పీడితులకు వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రతాప్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమత్ వ్రతం , పూర్ణాహుతి హోమం

### - కార్యక్రమాలలో అందరూ పాల్గొనండి

**అద్దంకి, డిసెంబరు 2,ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో బుధవారం జరగబోయే హనుమత్ వ్రతం, పూర్ణాహుతి హోమం కార్యక్రమానికి ఆంజనేయ స్వామి మాల దారుణలు, దీక్ష విరమణ సందర్భంగా అందరూ పాల్గొన్ని ఉదయం 6:30 గంటల నుంచి మధ్యాహ్నాము ఒంటిగంట వరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదలకు ఆరోగ్య భద్రతకు అండగా సీఎంఆర్‌ఎఫ్

### - ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు




**మార్టూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భారీ ఆదరణగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,గుంటూరు టీడీపీ సీనియర్‌నేత గళ్ల రామచంద్రరావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు మంజూరైన 63 మంది లబ్దిదారులకు రూ.30 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గళ్ల రామచంద్రరావుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ హయాంలో పేదలకు ఆరోగ్య భద్రత కరువైందన్నారు.అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, శ్రీహరి,నాయుడు,హనుమంతరావు,రంగయ్యచౌదరి,శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల యజ్ఞం

### - కనిగిరిలో డోర్ టు డోర్ ప్రచారం



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
ప్రభుత్వ వైద్యశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా కనిగిరి 14వ వార్డులో మంగళవారం రచ్చబండ కార్యక్రమంతో పాటు డోర్‌టు డోర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ స్థానికులను కలిసి ప్రజా అభిప్రాయాలు సేకరించి, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరించారు. ప్రభుత్వ వైద్య సేవలు బలహీనపడే పరిస్థితి రావద్దనే ఉద్దేశంతో ఈ సంతకాల యజ్ఞం చేపట్టినట్లు ఆయన తెలిపారు. వార్డులో ప్రతి ఇంటిని సందర్శిస్తూ సంతకాలు సేకరించిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేవకి సత్యవతి,సిగా కృష్ణారావు, రాచర్ల నరేష్ కుమార్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**కనిగిరి, ప్రభాతవార్త**
16వ వార్డులో అర్హులైన లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తెలుగుదేశం పార్టీ నేతల చేతుల ద్వారా పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తికి పెన్షన్ అందడం వల్ల వారి జీవితంలో చిన్నా చిన్న సమస్యలు తీరుతాయని,ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా తెలుసుకోవాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, 16వ వార్డు అధ్యక్షుడు వెన్న శ్రీనివాసరెడ్డి, చరంచర్ల రాంబాబు, వెంకటరెడ్డి, కోటపాటి రమణ పాల్గొన్నారు.

### కనిగిరి నియోజకవర్గంలోని మూడు ఆలయాల అభివృద్ధికి రూ.2.13 కోట్లు మంజూరు

**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
కనిగిరినియోజకవర్గంలోని మూడు ముఖ్య ఆలయాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.2.13 కోట్లు కేటాయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధుల కేటాయింపును ఆమోదించి శుక్రవారం సంబంధిత ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వులు కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందాయి. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, హనుమంతునిపాడు, చిన్న గొల్లపల్లిలో చెన్నకేశవ- ఆంజనేయస్వామి ఆలయానికి రూ.50లక్షలు, కనిగిరి మండలం యడవల్లిలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రూ.80లక్షలు, కోవిలంపాడు గ్రామంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి రూ.83.33 లక్షలు మంజూరయ్యాయి. ఆలయాల అభివృద్ధి, సంరక్షణ, ప్రాంగణ సుందరీకరణ, భక్తులకు అవసరమైన సౌకర్యాల మెరుగుదల కోసం ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కనిగిరి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి.

## పాలేటి గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
పీసీపల్లి మండలం వెంగళాపురం గ్రామ సమీపంలోని పాలేటి గంగమ్మ తల్లి గుడిలో మంగళవారం జరిగిన ప్రత్యేక పూజల్లో కనిగిరి నియోజక వర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. పామూరు మండలం వగ్గంపల్లి పంచాయతీ కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు మద్దులూరి మహేష్ కుటుంబం నిర్వహించిన పొంగళ్ళు కార్యక్రమం అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దద్దాలను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గంగమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలు సమృద్ధిగా పండుతూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగసాని లక్ష్మీ, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, ఒకే రెడ్డి, చీమలదిన్నె శ్రీనివాసులు, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మేకలబోయిన కృష్ణయ్య, శ్రీరామ శ్రీనివాసులు, తవ్వ విద్యాసాగర్‌రెడ్డి, పాతకొట్టు పిచ్చిరెడ్డి, రేగుల బాలయ్య చౌదరి, మూలె రాజశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, పెరికల వెంకటేశ్వర్లు, ఉడుముల మధుసూదన్‌రరెడ్డి, మర్రి రాజు, మితికాల బాలకృష్ణ, పెయ్యల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు లతీఫ్ మాతృవియోగం



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
కనిగిరిటౌన్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ లతీఫ్ తల్లి, రిటైర్డ్ టీచర్ షేక్ అజీమున్ మంగళవారం కన్ను మూశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన దద్దాల, అజీమున్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆవుల భాస్కర్‌రెడ్డి, షేక్ కాజా మొహిద్దిన్, పల్నాటి భాస్కర్‌రెడ్డి, షేక్ ఖాశీంవలి, షేక్ రెహమాన్, షేక్ కరీం భాష, జిల్లా సాయి, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## కనిగిరి ఎమ్మెస్సార్ విద్యార్థినుల ప్రతిభా పతాకం

### - 10 బంగారు పతకాలతో మెరిసిన విద్యార్థినీలు



**కనిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
ఒంగోలు నగరంలో సోమవారం జరిగిన మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సభ కళాశాలల ప్రతిభా ప్రదర్శనకు వేదికైంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఎందిన ఎంఎస్‌ఆర్ ట్రస్టు విద్యాసంస్థల్లో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించబడ్డాయి. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థినులు 2025 సంవత్సరానికి గాను మొత్తం 10 బంగారు పతకాలు సాధించి ప్రతిభ చాటుకున్నారు.

### విభాగాల వారీగా బంగారు పతకాలు వివరాలు :

సీనియర్ ఎంపీసీ లో మొత్తం 1000 మార్కులు అంపాబత్తుని తేజస్విని 987 మార్కులు, పొదిలి వైష్ణవి 979, బత్తుల లక్ష్మీ ప్రసన్న 978, ఈ ముగ్గురు విద్యార్థినులు సాధించిన అత్యధిక మార్కులు కళాశాలకు మరింత వన్నె తెచ్చాయి. జూనియర్ ఎంపీసీలో మొత్తం 470 మార్కులకు గాను మందాడి వెంకట రీతిక 464 మార్కులు, కొంగలవీటి దివ్య 464, ముదా అలేఖ్య 463, వివిధ సబ్జెక్టులలో స్థిరమైన ప్రదర్శనతో ఈ విద్యార్థినులు బంగారు పతకాలు అందుకున్నారు. సీనియర్ సీఈసీ లో 1000 మార్కులకు గాను ఈర్ల భూలక్ష్మి 902, గడివేముల రజని 848, కామర్స్ విభాగంలో ఈ ఇద్దరు సాధించిన విశేష ప్రతిభకు ఈ బహుమతులు వివరించారు. జూనియర్ సీఈసీ మొత్తం 500 మార్కులకు గాను పిల్లి రంగావతి 473, మామిడి నవనీత 466 మార్కులు సాధించుకున్నారు. ఉన్నత మార్కులతో ఈ ఇద్దరు జూనియర్ సీఈసీ విభాగంలో బంగారు పతకాలు గెలుచుకున్నారు. కార్యక్రమానికి ప్రధానంగా హాజరైన పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసరెడ్డి, మాగుంట రాఘవరెడ్డి,విద్యార్థినులను అభినందించి, ఇవే దృఢ సంకల్పం, కష్టపడి చదువుకునే ధోరణి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థినులను సమర్ధవంతంగా తీర్చిదిద్దిన ఎమ్మెస్సార్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### జాతీయ స్థాయి అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు గొట్లగట్టు పాఠశాల విద్యార్థి ఎంపిక

**కొనకనమిట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
రాజస్థాన్ రాష్ట్రంలో వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి మొలక చిరుత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు టి.ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఝాన్సీలు తెలిపారు. నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా కలికిరిలోని సెకమ్ కళాశాలలో 69వ అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ పోటీలకు ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబర్చారన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి చిరుతను ఉపాధ్యాయులు అభినందించారు. విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీ నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

### - టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూరబోయిన గంగరాజు

**పెద్దదోర్నాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
రానున్న ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూరబోయిన గంగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో మంగళవారం టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంజరిగింది. ఈ సమావేశంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరబోయిన గంగరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల కోసం పెద్దదోర్నాల మండలంలో టీడీపీ బలోపేతానికి టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు నాయకత్వం కీలకమని, తక్కువ ఓట్లు వచ్చిన బూతుల్లో మెజార్టీ తెచ్చేందుకు ఆయన ప్రయత్నాలు ఆదర్శమని అన్నారు. అదే క్రమంలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, టీడీపీ లీగల్ సెల్ అడ్వైజర్ వల్లభనేని కాశయ్య, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, తెలుగు యువత



నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చంటి, కొప్పులసుబ్బారెడ్డి,గుండా రెడ్డి వెంగల్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

**చీరాల, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
చీరాల డివిజన్ పరిధిలో అనుమతులు లేని ఇసుక రవాణా చేయు వారిపై చట్టపరమై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి రవాణా చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి చీరాల వారు తెలిపారు. కొత్తపేట మన్నం అపార్ట్ మెంట్‌దగ్గరలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆర్డీవో పట్టుకుని తదుపరి చర్యల కోసం వేటపాలెం పోలీసు వారికి అప్పగించారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అక్రమ ఇసుక రవాణా విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యవహరించి అరికట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అమలకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సి ఉందన్నారు.ఎవరైనా తగిన శాఖల అనుమతులు పొంది మాత్రమే ఇసుకను నిర్మాణం కొరకు తరించుకోవాలని తెలిపారు.






# పార్టీ అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్

## సిఎం సిద్దరామయ్యతో భేటీ అనంతరం డికె

## ఇద్దరూ కలిసి రెండోసారి టిఫిన్ భేటీ


## కర్ణాటక రాజకీయాలు మరోమలుపు



**బెంగళూరు, డిసెంబరు 2:** కర్ణాటక రాజకీయాల్లో నెలకొన్న నాయకత్వ పోరు ఊహాగానాల మధ్య ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మరో భేటీ జరిగింది. మంగళవారం ఉదయం బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్దరామయ్య అల్పాహార విందుకు హాజరయ్యారు. శివకుమార్, ఆయన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్ సిద్దరామయ్యకు సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. వారంలో వీరిద్దరూ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొనడం ఇది రెండోసారి. పార్టీలో ఐక్యతను చాటిచెప్పేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 8 నుంచి బెళగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సీఎం పర్యటన సందర్భంగా శివకుమార్ ఇంటి పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. సిద్దరామయ్యకు అత్యంత ఇష్టమైన నాటు కోడి వంటకాలను ఈ విందులో ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు శివకుమార్ ముందే వెల్లడించారు. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మేమిద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఆయన ట్వీట్ చేశారు. సీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని ఇరువురు నేతలు ఇదివరకే స్పష్టం చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా డీకే శివకుమార్ చేసిన ట్వీట్ రాజకీయంగా చర్చనీయాంశమైంది. కష్టాలను తొలగించే మారుతి రాయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కర్ణాటక రాజకీయాల్లో బ్రేక్‌ఫాస్ట్ డిప్లమస్ ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య విభేదాలున్నాయనే ప్రచారానికి తెరదించేలా, వారం వ్యవధిలోనే వీరిద్దరూ రెండోసారి సమావేశం అయ్యారు. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మా ఉమ్మడి ప్రయత్నాలను మరింత బలోపేతం చేసేందుకు, తామిద్దరం ఒకే బృందంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్యకు అత్యంత ఇష్టమైన నాటుకోడి వంటకాన్ని ప్రత్యేకంగా సిద్ధం చేస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. గతనెల 30న సీఎం నివాసంలో జరిగిన తొలి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ తర్వాత కూడా డీకే శివకుమార్ మాట్లాడుతూ తామిద్దరం కలిసే ఉన్నామని, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నడుచుకుంటామని స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్న ఊహాగానాల ఒత్తిడి కారణంగానే తాము ఇలా సమావేశం కావాల్సి వస్తోందని, తమ మధ్య ఎలాంటి విబేధాలు లేవని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వరుస సమావేశాలు కాంగ్రెస్ అధిష్ఠానం పూర్తి మద్దతుతో జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# పుతిన్ పర్యటనకు అంతర్జాతీయ భద్రత

## తినే ఆహారమే కాదు టాయిలెట్ కూడా రష్యా నుంచే..



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది. విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందు కోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్96300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు. పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు.

ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగ లదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుం డా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయాని కొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.

# జనానాల రేటు పెంపునకు చర్యలు

## చైనాలో కండోమ్స్‌పై పన్ను!



**బీజింగ్, డిసెంబరు 2:** జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా జననాల రేటును పెంచేందుకు అనేక చర్యలు చేపడుతోంది. పిల్లల కనడాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోంది. తాజాగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై పన్ను బాదుడుకు సిద్ధమైంది. జనాభా పెంపునకు సంబంధించి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గత మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి కావడం గమనార్హం. **పన్ను పునరుద్ధరణ:** కొత్తగా సవరించిన విలువ ఆధారిత పన్ను (వీఎటి) చట్టం ప్రకారం.. గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధించనున్నారు. కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసిన 1993 నుంచి వీటిపై పన్ను మినహాయింపు కొనసాగుతోంది. తాజాగా దీనిని ఎత్తివేసేందుకు చైనా సిద్ధమైంది. వీటితోపాటు పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్‌గార్టెన్స్ వరకు), వృద్ధుల సంరక్షణ, దివ్యాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపు ఇవ్వనుంది. తద్వారా కాబోయే తల్లిదండ్రులకు పన్ను ఊరట కలిగించాలని చైనా ప్రభుత్వం ఉద్దేశంగా తెలుస్తోంది. వచ్చే జనవరి నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నట్లు సమాచారం. వీటితోపాటు పిల్లల సంరక్షణకు నగదు ప్రోత్సాహకాలు అందించడం, పితృత్వ, ప్రసూతి సెలవులను పెంచడం, గర్భస్రావాలను తగ్గించడం వంటి చర్యలనూ చేపడుతోంది. వీటికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిసింది.

**పిల్లల పెంపకం ఆర్థిక భారంగా:** పిల్లల పెంపకం అత్యంత ఖరీదైన దేశాల్లో చైనా ఒకటి. 18 యేళ్ల వరకు పెంచేందుకు సరాసరి 76 వేల డాలర్లు (రూ. 68 లక్షలు) ఖర్చు అవుతున్నట్లు అంచనా. దీంతో అనేకమంది చైనా దంపతులు పిల్లల్ని కనేందుకు వెనకాడుతున్నట్లు తెలుస్తోంది. యువతలో ఈ వైఖరిని తగ్గించేందుకు చైనా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. **హెచ్ఐవిపై ఆందోళన:** ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతున్న వేళ.. పలు దేశాల్లో వీటి సంఖ్య పెరుగుతున్నట్లు నివే దికలు వెల్లడిస్తున్నాయి. చైనా సిడిసి ప్రకారం గత ఇరవై యేళ్లతో పోలిస్తే ఇటీవల స్థానికంగా ఎయిడ్స్ కేసుల సంఖ్య పెరిగింది. ఇటువంటి తరుణంలో కండోమ్‌ల ధరలు పెంచడం ప్రతి కూల ఫలితాలకు దారితీస్తుందనే వాదన స్థానిక సోషల్ మీడియాలో మొదలైంది. దశాబ్దాల పాటు వన్‌చైల్డ్ పాలసీని అనుసరించిన చైనాలో వృద్ధ జనాభా వేగంగా పెరుగు తున్న విషయం తెలిసిందే.గతమూడేళ్లుగా జననాల రేటు గణనీయంగాతగ్గింది. దశాబ్దం క్రితం యేడాదిలో 1.88కోట్ల జననాలు నమోదు కాగా గతేడాది ఇదిసగానికి పడిపోయి 95.4 లక్షలుగా నమోదైంది.ఈ నేపథ్యంలో జననాల రేటును పెంచేందుకుచైనాఅనేక కార్యక్రమాలు చేపడుతోంది.


# బెంగాల్‌లో 43.30 లక్షల ఓటర్లు తొలగింపు

## మూడురోజుల సర్‌లో ఎన్నికల సంఘం నిర్ణయం

**కోల్‌కత్తా, డిసెంబరు 2:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా భారీ సంఖ్యలో పేర్లను తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిద్ధమైంది. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) సేకరించిన ఫారాల డిజిటైజేషన్ సరళిని బట్టి, సుమారు 43.30 లక్షల పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి మినహాయించనున్నట్లు ఈసీఐ అంచనా వేసింది. ఈ ముసాయిదా జాబితాను ఈ నెల 16న ప్రచురించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయ వర్గాల ప్రకారం సోమవారం సాయంత్రం వరకు జరిగిన డిజిటైజేషన్ ఆధారంగా ఈ అంచనా వేశారు. ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 27 నాటికి బెంగాల్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7,66,37,529గా ఉంది. తొలగించనున్న 43.30 లక్షల పేర్లలో అత్యధికంగా 21.45 లక్షల మంది మరణించిన ఓటర్లు ఉన్నారు. సుమారు 15.10 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కాగా, 5.5 లక్షల మంది ఆచూకీ లభించని వారుగా గుర్తించారు. బోగస్ లేదా నకిలీ ఓటర్ల సంఖ్య లక్ష కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే, రాష్ట్రంలోని 2,208 పోలింగ్ బూత్‌లలో మరణించిన, నకిలీ లేదా వలస వెళ్లిన ఓటరు ఒక్కరూ లేరని గుర్తించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇన్ని బూత్‌లలో ఒక్క లోపం కూడా లేకపోవడంపై బీజేపీ అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ బూత్‌ల నుంచి సేకరించిన ఫారాలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేసింది. ఈ అంశంపై బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి స్పందించారు. గతనెల 26, 27, 28 తేదీల్లో కేవలం మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో 1.25 కోట్ల ఫారాలు నమోదు కావడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ మూడు రోజుల్లో నమోదైన ఫారాలపై ఆడిట్ నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. దీంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగానూ వేడెక్కింది.

# ప్రధాని మోడీ వల్లే ప్రపంచానికి తెలిసిన భారత్ సత్తా


## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**పూణె, డిసెంబరు 2:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడినప్పుడు ప్రపంచ దేశాల నేతలు ఎంతో శ్రద్ధగా వింటున్నారని, దీనికి కారణం అంతర్జాతీయ వేదికపై భారత్ బలం, సత్తా ప్రదర్శితం కావడమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. భారత్‌కు దక్కాల్సిన సరైన స్థానం ఇప్పుడు లభిస్తోందని, అందుకే ప్రపంచం మన దేశాన్ని గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. పూణెలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగవత్ ప్రసంగించారు. భారత్ అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రపంచ సమస్యలు పరిష్కారమవుతాయని, ఘర్షణలు తగ్గి శాంతి నెలకొంటుందని విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు కూడా భారత్ నుంచి ఇదే ఆశిస్తున్నాయని ఆయన తెలిపారు. సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తయినప్పటికీ, సమాజాన్ని ఏకం చేసే పనిలో ఇంత జాప్యం ఎందుకు జరిగిందనే దానిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, తొలితరం కార్యకర్తల త్యాగాల వల్లే సంఘ్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుందని గుర్తుచేశారు. తాము ఆలస్యంగా రాలేదని, తమ మాట వినడం మీరే ఆలస్యం చేశారని ఒక సందర్భంలో తాను చెప్పినట్లు భగవత్ గుర్తు చేసుకున్నారు. వైవిధ్యంలో ఏకత్వమే మన పునాది. ధర్మం ఆధారంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని ఆయన పిలుపునిచ్చారు.

# సరిహద్దులవెంబడి ఇప్పటికీ ఉగ్రశిబిరాలున్నాయ్..

## బిఎస్ఎఫ్ ఐజి అశోక్ యాదవ్



**శ్రీనగర్, డిసెంబరు 2:** ఆపరేషన్ సిందూర్' లో పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం తుడిచిపెట్టి ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న ఈ క్యాంపులను భారత వైమానిక దళం ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో హతమయ్యారు. అయితే, ఇప్పటికీ ఇంకా ఉగ్రస్థావరాలు మిగిలే ఉన్నాయని, అక్కడ ఉగ్ర కార్యకలాపాలు జరుగుతున్నాయని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఐజీ అశోక్ యాదవ్ వెల్లడించారు. నియంత్రణ రేఖకు ఆవలివైపు ప్రస్తుతం 69 ఉగ్రస్థావరాలు యాక్టివ్ గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ క్యాంపుల్లో సుమారు 100 నుంచి 120 మంది ఉగ్రవాదులు భారత్ లోకి చొరబడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. భారత్ లోకి చొరబడేందుకు అవకాశం కోసం చూస్తున్నారని వివరించారు. అయితే, ఉగ్ర వాదుల కదలికలను నిరంతరం గమనిస్తున్నామని ఆయన వివరించారు. ఇటీవల ఎనిమిది మంది ఉగ్రవాదులు సరిహద్దులు దాటి భారత్‌లోకి అడుగుపెట్టేందుకు విఫలయత్నం చేశారని అశోక్ యాదవ్ చెప్పారు. చొరబాటుకు నాలుగుసార్లు ప్రయత్నించిన ఆ ఎనిమిది మంది ఉగ్రవాదులను బీఎస్ఎఫ్ మట్టుబెట్టిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బీఎస్ఎఫ్ కీలకంగా వ్యవహరించిందని, సరిహద్దుల్లోని పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో పాలుపంచుకుందని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు.


# సంక్షిప్తంగా..

## మరో పదేళ్లలో అణుయుద్ధం: ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 2:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే అయిదు, పదేళ్ల కాలంలో అణుయుద్ధం జరగొచ్చని పేర్కొన్నారు. ఎక్స్‌లో ఓ యూజర్ పోస్టుకు సమాధానంగా మస్క్ ఈ వ్యాఖ్యలుచేశారు. హంటర్ యూష్ అనే ఓ యూజర్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టాడు. 'అణ్వాయుధాలు ప్రధానశక్తుల మధ్య యుద్ధాన్ని,యుద్ధ ముప్పును నిరోధిస్తాయని ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు పిచ్చిగా నమ్ముతున్నాయి. కాబట్టి ఆ ప్రభుత్వాలపై బయటి శక్తుల నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదు' అని రాసుకొచ్చాడు. దీనికి ఎలాన్‌మస్క్ బదులిస్తూ యుద్ధం కచ్చితంగా జరుగుతుందని పేర్కొన్నారు. 'యుద్ధం అని వార్యం. 5,10 యేళ్లలో ఇది జరుగుతుంది' అని రాసుకొచ్చారు. అయితే, తన వ్యాఖ్యలపై మస్క్ ఎలాంటి వివరణఇవ్వలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డోజ్ శాఖలో పనిచేసిన మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది.

## ఇండియా ఆందోళనలు మాకు తెలుసు: రష్యా



**మాస్కో, డిసెంబరు 2:**భారత్-రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. వాణి జ్యలోటు విషయంలో భారత ఆందోళ నలు తమకు తెలుసని తెలిపారు. అం దుకే దాని సమన్వయం చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటా మని హామీ ఇచ్చారు. అలాగే ఉగ్రవాదంపై కలిసి పోరాడేం దుకు సిద్ధమని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడిలేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సి న అవసరం ఉం దన్నారు. త్వరలో పుతిన్ భారత పర్యటనకు రానున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో రష్యా నుంచి ఇలాంటి ప్రకటన వెలువ డడం గమనార్హం. అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని పెస్కోవ్ తెలిపారు.భౌగోళిక రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఒక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధిచేయాలని రష్యా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

## ట్రంప్ ఆరోగ్యం భేష్: వైట్‌హౌస్ డాక్టర్



**వాషింగ్టన్, డిసెంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం భేషుగ్గా ఉందని వైట్ హౌస్ డాక్టర్ కెప్టెన్ షాన్ బార్బాబెల్లా పేర్కొ న్నారు. ఈమేరకు ట్రంప్ ఎంఆర్ఐ స్కానింగ్ వివరాలకు సంబంధించిన నివేదికను విడుదల చేస్తూ బార్బాబెల్లా మీడియాతో మాట్లాడారు. అధ్యక్షుడి ఆరోగ్యంపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఎంఆర్ఐ స్కానింగ్ లో ట్రంప్ గుండె పనితీరు బాగుందని తేలినట్లు డాక్టర్ వెల్లడించారు. ఆయన జ్ఞాపకశక్తి కూడా అద్భుతంగా ఉందన్నారు. ట్రంప్ వయసు ప్రస్తుతం 79 ఏళ్లని, ప్రస్తుతం ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ట్రంప్ వయసున్న వ్యక్తుల్లో సాధారణంగా కార్డియో వాస్కులర్ (గుండె), ఉదర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున గత అక్టోబర్‌లో ఆయనకు సమగ్రమైన ఎంఆర్ఐ స్కానింగ్ నిర్వహించినట్లు డాక్టర్ బార్బాబెల్లా వెల్లడించారు. ఆ ఫలితాలను తాజాగా విడుదల చేసినట్లు తెలిపారు.

## యూపిలో బవేరియా గ్యాంగ్‌లీడర్ ఖతం



**షామ్లి(యుపి), డిసెంబరు 2:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షామ్లి జిల్లాలోని కంద్లా ప్రాంతపు దట్టమైన అడవుల్లో అర్ధరాత్రి జరిగిన ఎదురు కాల్పుల్లో బవేరియా గ్యాంగ్ లీడర్ మిథున్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతనిపై రూ.1.25 లక్షల రివార్డు ఉందని, ఇతనిపై 20 కేసుల్లో అభియోగాలు ఉన్నాయని వెల్లడించారు. ఝింఝానా ప్రాంతంలో బవేరియా గ్యాంగ్ నేరపూరిత చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తోందని సోమవారం పోలీసులకు సమాచారం అందింది. సమాచారం ఆధారంగా పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృం దాలు ఆ గ్యాంగ్ ఉన్న ప్రాంతానికి చేరు కున్నాయి. అరెస్టు నుంచి తప్పించు కోవడానికి ముఠా సభ్యులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని, దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో మిథున్ మృతి చెందాడని అధికారులు తెలిపారు. అతని అనుచరుడు ఒకరు తప్పించుకున్నట్లు పేర్కొన్నారు.

# మాజీ సిఎం యెడియూరప్పకు సుప్రీంలో ఊరట..



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడ్యూరప్పకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఆయనపై దాఖలైన పోక్సో కేసు విచారణపై స్టే విధించింది. కర్నాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను యడ్యూరప్ప సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో మళ్లీ కర్నాటక హైకోర్టు విచారించాలని ఆదేశించాలా? వద్దా? అన్న అంశానికి మాత్రమే నోటీసులు జారీ చేసినట్లు బెంచ్ స్పష్టం చేసింది. పోక్సో చట్టం కింద చార్జిషీట్‌ను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడాన్ని సమర్థిస్తూ విచారణకు హాజరు కావాలని ఆదేశించిన కర్నాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాల్ చేస్తూ యడ్యూరప్ప స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సీజేఐ నేతృత్వంలోని బెంచ్ విచారణ జరిపింది. ఈ కేసులో ఏం జరగలేదని చూపించే కీలకమైన ఆధారాలను హైకోర్టు విస్మరించిందని యడ్యూరప్ప తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా తెలిపారు. ఆయన నాలుగు సార్లు సీఎంగా పని చేశారన్నారు. 2024 మార్చి 14న ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కేసు నమో దైంది. సహాయం కోసం యడ్యూరప్ప ఇంటికి వెళ్లిన సమయంలో తన 17 సంవత్సరాల కుమార్తెను లైంగికంగా వేధించారని, డబ్బు ఇచ్చి ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారని సదరు మహిళ ఆరోపించింది. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జూలై 4, 2024న ట్రయల్ కోర్టు యడ్యూరప్పతో పాటు మరో ముగ్గురిపై కేసును అణగదొక్కేందుకు ప్రయత్నించారని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారంటూ అభియోగాలను నమోదు చేసింది.

ఆ తర్వాత కర్నాటక హైకోర్టు కేసును పునఃపరిశీలించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఫిబ్రవరి 18న ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు యడ్యూరప్పతో పాటు ముగ్గురిని మార్చి 15న తన ఎదుట కావాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, కోర్టు ఇచ్చిన ఆదేశాలతో పాటు ఫిర్యాదు సైతం కొట్టివేయా లని యడ్యూరప్ప హైకోర్టులో సవాల్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపి తమేనని మాజీ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇటీవల కేసును కొట్టి వేసేందుకు హైకోర్టు నిరాకరించడంతో మాజీ సీఎం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ప్రియుడి రక్తంతోనే సిందూరం..

## మృతదేహానికి పూలమాల వేసి మెడలో తాళికట్టుకున్న యువతి

## నాందేడ్ హత్య పోలీసులే రెచ్చగొట్టిచేయించారు..


## బాధితురాలు తీవ్రస్థాయిలో ధ్వజం

**నాందేడ్, డిసెంబరు 2:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన పరువు హత్యలో వితంతు వధువు తన ప్రియుడి రక్తాన్నే సింధూరంగా ధరించింది. ఈ హత్య వెనుక పోలీసుల ప్రమేయం కూడా ఉందంటూ బాధితురాలు అంచల్ చేసిన ఆరోపణలు ఇప్పుడు పెను దుమారం రేపుతున్నాయి. కన్నీరుమున్నీరవుతూ ఆమె చెప్పిన మాటలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఘటన జరిగిన రోజు ఉదయం, మా అన్న నన్ను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు. సాక్షంపై తప్పుడు కేసు పెట్టాలని నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. నేను అందుకు నిరాకరించాను. అప్పుడు అక్కడున్న పోలీసులు, కేసులు ఎందుకు వాడిని లేపేసి రండి అని మా అన్నను రెచ్చగొట్టారు. దాన్నే సవాలుగా తీసుకుని, నా కళ్లెదుటే నా ప్రాణమైన సాక్షం(భర్త)ను చంపేశారు అంటూ ఆమె చేసిన ఆరోపణలు వ్యవస్థనే ప్రశ్నిస్తున్నాయి. సాక్షం అంత్యక్రియల సమయంలో అక్కడికి చేరుకున్న అంచల్, అతడి మృతదేహంపై పడి విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. అనంతరం, ఎవరూ ఊహించని విధంగా, అతడి నిర్జీవ దేహానికి పూలమాల వేసి, తాళి కట్టింది. అతని దేహంపై ఉన్న రక్తపు మరకలను తన పాపిటలో సిందూరంగా దిద్దుకుని, ఈ రోజు నుంచి నేను సాక్షం భార్యను. జీవితాంతం అతడి కుటుంబంతోనే ఉంటాను. నా వాళ్లే నాకు ద్రోహం చేశారు, వారిని ఉరితీసే వరకు పోరాడతానని శపథం చేసింది. ఈ ఘటనపై హత్య, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు, అంచల్ కుటుంబసభ్యులు సహా ఎనిమిది మందిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, పోలీసులపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు విచారణ ఏ మలుపు తీసుకుంటుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నాందేడ్‌కు చెందిన అంచల్ మామిల్వార్ (21), అదే ప్రాంతానికి చెందిన సాక్షం తాటే (20) అనే యువకుడు మూడేళ్లుగా గాఢంగా ప్రేమించుకుంటున్నారు. ఒక్కటై బతకాలని కలలు కన్నారు. అయితే, సాక్షం షెడ్యూల్డ్ కులానికి చెందినవాడు కావడమే వారి ప్రేమకు శాపంగా మారింది. అంచల్ కుటుంబం వారి వివాహానికి తీవ్రంగా అడ్డుచెప్పింది. తమ పరువుకు భంగం కలుగుతుందని భావించి, సాక్షంను అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. అంచల్ తండ్రి, ఇద్దరు సోదరులు, మరికొందరు బంధువులు కలిసి సాక్షంపై అత్యంత పాశవికంగా దాడికి పాల్పడ్డారు. తుపాకితో కాల్చి, బండరాళ్లతో తలపై మోది కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసులు కేసునమోదుచేసారు.



# రోహింగ్యాలకు రెడ్‌కార్పెట్‌తో స్వాగతం చెప్పాలా?

## పిటిషనర్ న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఫైర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** రోహింగ్యాలను భారత ప్రభుత్వం శరణార్థులుగా ప్రకటించలేదని, తప్పిపోయిన ఐదుగురు రోహింగ్యాలను గుర్తించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఫైర్ అయ్యారు. అక్రమవలసదారులకు దేశంలో రెడ్‌కార్పెట్‌వేసి స్వాగతించాలా అని పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించారు. ఎవరైనా అక్రమంగా దేశంలోకి వస్తే వారిని దేశంలో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందా అని చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యానించారు.

# టెన్త్ విద్యార్థుల మార్కుల ఆధారంగా ఉపాధ్యాయులకు గ్రేడ్లు

**విజయవాడ,డిసెంబరు 2,పభాతవార్త ప్రతినిధి:** టెన్త్ విద్యార్థుల సరాసరి మార్కుల ఆధారంగా సబ్జెక్టు టీచర్లకు గ్రేడ్లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. రాబోయే రెండు రోజుల్లో ఉపాధ్యాయులు అవార్డులకు సైతం దీన్ని ప్రాతిపదికగా తీసుకోనున్నారు. పదో తరగతి పరీక్షలపై జిల్లా అధికారులతో ఉన్నతాధికారులు సోమవారం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలను రాష్ట్ర స్థాయి నుంచే పంపనున్నారు. జవాబు పత్రాల మూల్యాంకనానికి సైతం రాష్ట్ర స్థాయి కార్యాలయం నుంచే ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు. ఒక్కో విద్యార్థి సమాధాన పత్రాన్ని మూల్యాంకనం చేసేందుకు కనీసం 12 నుంచి 15 నిముషాలు కేటాయించాల్సి ఉంటుంది. ఈ నెల 15 తర్వాత పదో తరగతి విద్యార్థులెవర్నీ ఇతర కార్యకలాపాలకు వినియోగించకూడదు. ప్రతి రోజూ వారికి పరీక్ష నిర్వహించి, మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రతి రోజూ నిర్వహించే స్లిప్‌టెస్ట్ సమాధానపత్రాలను పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రధానోపాధ్యాయులు భద్రపర్చాలి. విద్యార్థులను దత్తత తీసుకొనే విధంగా రాష్ట్రస్థాయి నుంచే సూచనలు చేస్తారు. మరోవైపు 1-5 తరగతుల వారికి నిర్వహించే ఎఫ్ఎల్ఎన్ సర్వేను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలకు రూ.29.99 కోట్లు

## టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్లు నిర్మించాలని సూచన

## బాలికల గురుకులాల్లో బాత్‌రూంల నిర్మాణం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** గిజన ఆశ్రమ పాఠశాలలు,పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో టాయిలెట్లు, బాత్‌రూంలు,ఆర్వో ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.29.99 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 551 ఆశ్రమ పాఠశాలలు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలున్నాయి. ఇందులో 113 ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా 764 మరుగుదొడ్లు నిర్మిస్తారు. మరో 149 ఆశ్రమ పాఠశాలల్లో 1,012 బాత్‌రూంలతో పాటు 123 ఆశ్రమ పాఠశాలల్లో 128 ఆర్వో ప్లాంట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సంబంధించి 301 మరుగుదొడ్లు,288 బాత్‌రూంలు, 93 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన బాలికల గురుకులాల్లో బాత్ రూంల నిర్మాణం,కిటికీలకు మెస్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.7.52 కోట్ల విడుదలకు అనుమతులిచ్చింది. ఈ నిధులతో 43 బాలికల గురుకులాల్లో బాత్‌రూంలు,89 గురుకులాలు, 107 వసతి గృహాల్లో కిటికీలకు మెస్‌లు ఏర్పాటు చేయనున్నారు.

# రేపే సాంస్కృతిక సంబరం

## ఉద్భవ్2025కు సర్వం సిద్ధం

## 3 రోజుల పండుగకు తరలివచ్చిన అడవి బిడ్డలు

## ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి జాతీయ స్థాయి ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** మరో అద్భుతమైన వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదిక కాబోతోంది. గిరిజన విద్యార్థుల ఆటపాటలు, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేయనున్నాయి. అడవిబిడ్డలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఖీఉద్భవ్2025ఖీ సిద్ధమైంది. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అమరావతి రాజధానిలోని కేఎల్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే క్రిష్‌గా మస్కట్ పేరును ఖరారు చేశారు. జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో జరగడం తొలిసారి. బుధవారం ఉదయం 10గం.లకు అట్టహాసంగా ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరవుతున్నారు. విద్యార్థుల పోటీల కోసం మొత్తం 12 వేదికలను సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు సంబంధించి ఏకంగా 35 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.నాటకాలు, గాత్ర సంగీతం, వాయిద్యం, జానపద సంగీతం, భక్తి, దేశభక్తి, నృత్యం, లలిత సంగీతం, క్విజ్, సాంప్రదాయ గిరిజన నృత్యం వంటి విభాగాల్లో ప్రతిభ చూపేం దుకు చిన్నారులు ఉత్సాహం కనబరుస్తున్నారు.

**తరలివచ్చిన మినీ భారతం:** గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. ఇది గిరిజన బిడ్డలకు దక్కిన అద్భుతమైన అవకాశం. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు దాదాపు 22 రాష్ట్రాల నుంచి 1800పైగా చిన్నారులు తరలివచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ప్రతిభ చాటనున్నారు. మన రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు సమాయత్తమయ్యారు. అంగరంగ వైభవంగా నిర్వహించనున్న 6వ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలకు కేంద్ర మంత్రులు సహా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఛైర్‌పర్సన్ లు, ఐఏఎస్‌లు పాల్గొననున్నారు.

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రజాప్రతినిధులు తోడ్పాటునివ్వాలి

## పర్యాటకులను ఆకట్టుకునేలా వసతిసౌకర్యం

## డిఆర్‌సిలో తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని




**తిరుపతి,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** రోజు రోజుకూ విస్తరిస్తున్న తిరుపతి నగరాన్ని మరింతగా అదనపు అభివృద్ధిచేసుకోవడానికి గ్రేటర్ తిరుపతిమున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రెవెన్యూశాఖ, తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతిని గ్రేటర్ మున్సిపల్‌కార్పొరేషన్ చేయాలని ఆలోచన ఉందన్నారు. మున్సిపల్ కౌన్సిల్‌లో కూడా ఆమోదం తెలిపారన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని సిఎం చంద్రబాబునాయుడు ఆలోచన చేస్తుంటారన్నారు. తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు. మంగళవారం ఉదయం తిరుపతిజిల్లా అభివృద్ధిపై సమీక్షాసమావేశం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన తిరుపతి జిల్లాలోని ఎమ్మెల్యేలు పులివర్తినాని, శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, కె. రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, ఎంఎల్‌సిలు కల్యాణచక్రకవర్తి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, పచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మమ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి.జిల్లా అటవీఅధికారి సాయిబాబా అన్ని శాఖల ఉన్నతాధికారులతో కలసి పలుఅంశాలపై సమీక్షించారు.

ప్రధానంగా గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రజాప్రతినిధులు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. శెట్టిపల్లికి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలని మంత్రి ఆదేశిం చారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరిస్తే సౌకర్యాలు మెరుగుపడుతా యన్నారు. మొంథా తుపాన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రాణనష్టం లేకుండా చూశారనిఅబినందించారు.

# లంపి స్కిన్ వ్యాధి నివారణపై అవగాహన

**సచివాలయం,డిసెంబరు 2,ప్రభాతవార్త:** ముద్ద చర్మ (లంపి స్కిన్) వ్యాధి అనేది ఆవు మరియు గేదె జాతి పశువులకు సోకే ఒక సంక్రమణ వైరల్‌వ్యాధి,దోమలు,ఈగలు మరియు పురుగులు వంటి కీటకాలు ద్వారా ఇది వ్యాపిస్తుంది.ఈ వ్యాధి మొదటి 2నుంచి 3రోజుల పాటు స్వల్ప జ్వరంతో ప్రారంభమై, ఆ తర్వాత శరీరంపై 2నుంచి 5సెం.మీ వ్యాసం గల గట్టిగా,వృత్తాకారంలో చర్మంపై ముద్దలు ఏర్పాడతాయి.ఇవి క్రమంగా శరీరం అంతా వ్యాపిస్తాయి.ఈ ముద్దచర్మ వ్యాధి ముద్దలు చర్మలు క్రింద ఉన్న కణజాలం మరియు కొన్నిసార్లు కండరాలపై కూడా ప్రభావితం చూపిస్తాయి.ఈ వ్యాది సోకిన పాడి పశువులు 2నుంచి 3వారాల వ్యవధిలో కోలుకున్నా,కొన్ని వారాల పాటుపాల ఉత్పత్తి తగ్గుతుంది. పశువుల్లో ముద్దచర్మ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్యశాలకు తీసుకొని వెళ్ళి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

**నివారణ మరియు నియంత్రణ:** 3నెలల ఆపైవయస్సున్న పశువులన్నింటికి తప్పక ప్రభుత్వం వారు ఉచితంగా అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి,అదే విధంగా మొదటి టీకా వేయించిన నెల రోజుల తర్వాత క్రమం తప్పకుండా బూస్టర్ డోస్ వేయించాలి,తదుపరి ఈ టీకాని సంవత్సరానికి ఒకసారి మీ పశువులకు వేయించాలి. వ్యాధజ సోకిన పశువులకు వాడిన మేత,గడ్డి,నీరు మిగతా పశువులకు వినియోగించరాదు.వ్యాధి ప్రబలని ప్రాంతాల నుండి చుట్టూ 10కిమీ పరిధిలో పశువుల మార్కెట్లను మూసివేయాలి.

**చికిత్స :** వ్యాధి సోకిన పశువులకు లక్షణాల అధారంగా పశువైద్య నిపుణుల సలహాతో చికిత్స అందించాలి.ముద్ద చర్మవ్యాధి టీకాలు అన్ని పశువైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయి.కావున పశుపోషకులందరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవలసిందిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి.దామోదర్ నాయుడు కోరారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

## స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సిఎం చంద్రబాబు సమీక్ష

## అంటువ్యాధి కాదని తెలిపిన అధికారులు

**సచివాలయం,డిసెంబరు2,ప్రభాతవార్త :** స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.ఈ వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి సౌరబ్ గౌరవ్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి బారిన పడి చందక రాజేశ్వరీ అనే మహిళ మృతిచెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.చిగ్గరమైట్ తరహా కీటకాలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధితోపాటు,ప్రమాదాన్ని ఏ విధంగా కట్టడి చేయాలనే దానిపై ప్రజలకు వివరించాలన్నారు.ఈ క్రమంలో చందక రాజేశ్వరీ మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు.తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు.విజయనగరం క్యాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజేశ్వరీ చనిపోయారని అధికారులు చెప్పారు.స్క్రబ్ టైఫస్ కేసులు,ఆ వ్యాధి లక్షణాలు,అలాగే వాటి వల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

**స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు:** ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని ఇది అఉవ్యాధి కాదని అధికారులు స్పష్టంచేశారు.చిగ్గర మైట్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, సకాలంలో చికిత్స అందిస్తే,ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు.ఈ వ్యాధిపట్ల ప్రజలు,గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు.ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని,వ్యాధి తీవ్రత పెరగకుముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్యశాఖ సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు.ఈ ఏడాదిలో చిత్తూరు,కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాత పడే స్థాయికి పరిస్థితి రాకూడదని,పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

# ఖనిజ ఉత్పత్తుల కంపెనీలను ప్రోత్సహించాలి: గనుల శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు


**విజయవాడ, డిసెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ భూగర్భగనులపై ఆదాయం వృద్ధి చెందే దిశలో ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఈ క్రమంలోపూ ఏపీ ఎండీసీని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో గనుల తవ్వకాలు, ఉచిత ఇసుక అమలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ లీజుకిచ్చిన గనులు కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే వాటిని ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా గుర్తించేలా చూడాలన్నారు.

దీని కోసం డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించు కోవాలన్నారు.

# 'వైకుంఠ' ద్వార దర్శనాలకు తొలి మూడురోజులకు 1.76లక్షల టోకెన్లు

## దర్శనభక్తులదే అదృష్టం



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులకు ఇ డిప్ ద్వారా 1.76లక్షల టోకన్లు టిటిడి జారీచేసింది. ఈ టోకన్లు అందుకున్న భక్తులదే అదృష్టంగా భావిస్తున్నారు. ఈ ఏడాది పది రోజుల వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడు రోజులు డిసెంబర్ 30,31,జనవరి 1కి గాను ఆన్‌లైన్‌లో ఇ డిప్‌ద్వారా టోకన్లు జారీకి ముందస్తుగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించింది. ఇందులో టిటిడి వెబ్‌సైట్, ఈ మెయిల్, వాట్సాప్‌ద్వారా తొలిమూడురోజులకు 24లక్షలమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 1.76లక్షలు టోకన్ల జారీకి 30వతేదీకి వైకుంఠ ఏకాదశికి 8,71,340మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ఇ డిప్ ద్వారా 57వేలమందికి, 31 దర్శనాలకు 8,52,404మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 64వేలమందికి, జనవరి 1కి 8,48,367మంది పేర్లనమోదుచేసుకోగా 55వేలమందికి కేటాయించారు. ఆ మూడు రోజులు అన్ని దర్శనాలు రద్దుచేశారు. జనవరి 2నుండి 8వతేదీ వరకు 300 రూపాయలు దర్శనాలు రోజుకు 15వేలు, శ్రీవాణి వెయ్యి టిక్కెట్లు విడుదల చేస్తారు. 2నుండి 8వతేదీ వరకు సామాన్యభక్తులకు సర్వదర్శనంలో టోకెన్లు లేకున్నా వైకుంఠమ్ 2నుండి అనుమతినిస్తారు. స్థానికులకు జనవరి 6,,7,8తేదీలకు రోజులకు ఐదువేల టోకన్లు ఆన్‌లైన్‌లో డిసెంబర్ 10వతేదీ విడుదల చేయనున్నారు. వైకుంఠ ఏకాదశిన 30వతేదీ ప్రోటోకాల్ ప్రముఖులతో బాటు టోకన్లు అందుకున్న భక్తులకు కలిపి 70వేలమంది వరకు దర్శనం చేయించాలని కార్యాచరణ రూపొందించారు. కాగా ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో టోకన్లు జారీకూడా మతలబేనని సామాన్య భక్తులు నిరుత్సాహం చెందుతున్నారు. గతంలో జరిగిన ఘటనలతో టిటిడి ఆన్‌లైన్‌లో టోకన్లు జారీచేసి చాలావరకు సామాన్యభక్తులకు వైకుంఠద్వారం దూరం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# 'అంఖడ' సినిమా టికెట్ రేట్ల పెంపు

**విజయవాడ, డిసెంబరు 2.ప్రభాతవార్తప్రతినిధి:** అఖండ2 సినిమాకు టికెట్ రేట్స్ పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 10 గంటల షోకు అనుమతినిచ్చి, టికెట్ ధరను రూ.600గా నిర్ణయం విడుదలైన రోజు నుండి 10 రోజుల పాటు స్క్రీన్ థియేటర్లలో రూ.75, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకునేందుకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# జెపి నడ్డాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం, డిసిఎం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జెపి నడ్డా జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యం,దీర్ఘాయుష్షు కోసం ప్రార్థిస్తున్నట్లు ట్వీట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'మీ నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ అనేక ఎన్నికల్లో విజయాలు సాధించింది. దేశవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతమైంది. మీ నాయకత్వ పటిమ,క్రమశిక్షణ,ప్రజాసేవ పట్ల నిబద్ధత లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

# కురుస్తున్న వర్షాలకు తిరుమల రెండో ఘాట్‌లో బండరాళ్లు

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్‌తో నాలుగురోజులుగా వరుసగా కురుస్తున్న వానలకు తిరుమల రెండోఘాట్‌లో బండరాళ్ళు విరిగి జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఈ ఘాట్‌లో మంగళవారం సాయంత్రం బండరాయి జారింది. దీంతో వెంటనే రాయిని తోలగించారు. బలమైన వానలతో శ్రీవారిపాదాలు ,ఆకాశగంగ మార్గాలను తాత్కాలికంగా రాత్రి మూసివేశారు. బండరాళ్ళు పడటంతో కొండచరియలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు జేసీబిల సహాయంతో తొలగించారు.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సిఎం కృషి



**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు నిర్విరామ కృషి చేస్తున్నారని రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిఎం,డిసిఎం, మంత్రులు కలసి రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి జరుగు తోందన్నారు. ప్రజలకు అవసరమైన ఆర్థిక,సామాజిక మౌళిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థిం చినట్లు మంత్రి తెలిపారు. మంగళ వారం ఉద యం విఐపి బ్రేక్‌లో తుడఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డితో కలసి ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అద నపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాల్వాడిగుండం కొండపై యువకులు రీల్స్



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్ రోడ్డులో మాల్వాడిగుండం జలపాతం కొండపై కొందరు యువకులు రీల్స్‌చేయడంతో టిటిడి విజిలెన్స్‌అధికారులు అప్రమత్తమయ్యారు. ఎంతో ప్రమాదకరమైన కొండపైకి ఎలా చేరారన్నది ఆందోళనకరంగా మారింది. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమల కొండల్లోంచి వరదనీరు ప్రవహిస్తోంది. మొదటి ఘాట్‌లో మాల్వాడిగుండం కొండపై తిరుపతికి చెందిన యువకులు ,ఒడిస్సాకు చెందిన కార్మికులు ముఖేశ్‌పేటల్, ములుషికార్, లింగంప్రదీప్, బిశ్వంత్,ప్రసాద్‌నౌరిగా అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్ కృష్ణ గుర్తించారు. వారందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. జీవకోననుండి అటవీప్రాంతం మీదుగా మాల్వాడిగుండం కొండపైకి చేరుకున్నట్లు తెలిపారు. ఎంతో ప్రమాదకరమైన కొండపై ఏదేని ఉపద్రవం జరిగితే ప్రాణనష్టం జరిగేదని ఆందోళన చెందారు.

## సప్తతీర్థాలలో చక్రతీర్థ ముక్కోటి



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తతీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థమని, కార్తీకమాసంలో మంగళవారం చక్రతీర్థముక్కోటి వేడుకగా జరిగింది. శ్రీవారి ఆలయ అర్చకులు. పరిచారకులు ,భక్తులు మంగళవారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకాలు, పుష్పాలంకరణలు చేశారు.ప్రత్యేక హారతులిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వరాహపురాణం నేపథ్యంలో తిరుమలలో చక్రతీర్థంలో కార్తీకమాసంలో ముక్కోటి పూజలు చేయడం ఆనవాయితీ.



## హిందూ ధర్మానికి శ్రీవారిసేవకులు బ్రాండ్ అంబాసిడర్లు

### గ్రూప్ సూపర్‌వైజర్ల శిక్షణకు ఐఐఎం అహ్మదాబాద్ శిక్షణ మాడ్యూల్: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అశేషసంఖ్యలో భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న శ్రీవారిసేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. దేశవిదేశాల నుండి వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సేవచేయడంలో శ్రీవారిసేవకుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. తమతమప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్‌వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక విభాగం, ఐఐఎం అహమ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించారని తెలిపారు. మంగళవారం తిరుమలలో సేవాసదన్-2లో శ్రీవారిసేవకుల గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన తొలిబ్యాచ్ "ట్రెయిన్ ది ట్రెనీస్"శిక్షణ కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో పాల్గోన్న అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ట్రెయిన్ దిట్రైనీస్ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. హిందూ ధర్మానికి శ్రీవారి సేవకుల బ్రాండ్ అంబాసిడర్లుగా ఆయన అభివర్ణించారు. ఈ శిక్షణలో వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్,భక్తులతో నడవడిక,నాయకత్వ లక్షణాలు,టిటిడి చరిత్ర, శ్రీవారిసేవ ప్రాముఖ్యత ,పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణనిచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్‌వైజర్లకు అదనపు ఇఒ చౌదరి సూచించారు.ఈ కార్యక్రమంలో పండితుడు డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ దామోదం నాయుడు, డాక్టర్ శ్రీనివాస్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని 13 ఆవులు మృతి

**పూతలపట్టు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రైలు ఢీకొని 13 ఆవులు మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం రైల్వేస్టేషన్ సమీపాన చోటు చేసుకుంది. పూతలపట్టు కలిగిరి వెంకటేశ్వర స్వామి కొండపై ఉన్న పశువులను అమ్మేపల్లి వద్ద ఉదయం మూడున్నర గంటల ప్రాంతంలో 13 ఆవులను రైలు ఢీకొంది. అనంతరం సామనత్వం వద్ద మూడు పశువులను, మొత్తం 13 పశువులకు పైగా మరణించాయని తెలిసింది.

స్థానికుల వివరాల మేరకు ప్రతినిత్యం కలికిరి కొండపై నుంచి అమ్మేపల్లి, కొత్తూరు గ్రామ పొలాల వద్దకు వచ్చి గుంపులు గుంపులుగా పశువులు వస్తుంటాయని, ఈ ప్రమాదంలో సుమారు 30 పశువుల వరకు మృతి చెంది ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. రైల్వే అధికారులు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

# అగ్నిమాపక సేవల చట్ట సవరణ

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది .ఈ మేరకు గవర్నర్ జారీ చేసిన ఆర్డినెన్స్‌ను న్యాయశాఖ గెజిట్‌లో ప్రచురించింది. నేషనల్ బిల్డింగ్ కోడ్(ఎన్‌బీసీ) మార్గదర్శకాలు,కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'నమూనా బిల్లుకు' అనుగుణంగా చట్టాన్ని సవరిసూ ఆర్డినెన్స తెచ్చింది. దాని ప్రకారం భవనాలు నిర్మించాలనుకునేవారు తొలుత ప్రొవిజనల్ నిరభ్యంతర పత్రం కోసం ధరఖాస్తు చేసుకుంటే అగ్నిమాపక అధికారులు దాన్ని 21 రోజుల్లోగా పరిష్కరించాలి. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత సంబంధిత యజమాని ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి. దాన్ని 30 రోజుల్లోగా అధికారులు పరిష్కరించాలి. ఆ తర్వాత నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటు చట్టంలో ఉన్న కొన్ని అంశాలను తొలగించి, నిబంధనల్ని సరళీకృతం చేసింది.

## రేపు చిత్తూరు జిల్లాకు డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లాకు ఈ నెల 4న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. వెళ్ళనున్నారు.ఈ జిల్లా నుంచే రాష్ట్రవ్యాప్తంగా కొత్త డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు..ఈ నెల 4న ఉదయం 11 గంటలకు చిత్తూరులో డీడీవో ఆఫీసును స్వయంగా ప్రారంభించనున్న పవన్ కల్యాణ్.

3-12P g7exHMNWJQE 11_3-12P g7exHMNWJQE.qxd 03/Dec/25 12:04 AM Page 1





## ఆత్మకూరులో మంత్రి 'ఆనం' సుడిగాలి పర్యటన

ఆత్మకూరు (నెల్లూరు), డిసెంబరు 2 ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపాల్టీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్, రెవెన్యూ, ఊపంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాల్టీలో జరగాల్సిన అభివృద్ధి చాలా ఉందని, ప్రణాళికా బద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి ఉందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్డు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీల నిర్మాణానికి 2కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలు పెట్టనున్నా మన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రేనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి సోమశిల రోడ్డు వరకు నాలుగులైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ 7రహదారుల ఏర్పాటుకు 27 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయరహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్ల రూపాయలతో బ్రిడ్జ నిర్మాణం మంజూరైందన్నారు. త్వరలో పనులన్నీ ప్రారంభమవుతాయన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ అభివృద్ధి కోసం నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖామంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తామని, ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ప్రముఖ హోటళ్లలో

# ఐటి సోదాలు

### భారీగా నగదు, నగలు, స్థిరాస్తి పత్రాల జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నగరంలోని ప్రముఖ హోటళ్లుగా గుర్తింపు పొందిన ఉడ్‌బ్రిడ్జ్ సహా మరో రెండింటిపై మంగళవారం ఐటి దాడులు జరిగాయి. గత నెల 18, 19వ తేదీల్లో పిస్తా హౌస్, షాగౌస్, మెహ ఫిల్‌లపై రెండు రోజులపాటు ఐటి సోదాలు జరగడం తెలిసిందే. ఈ సందర్భంగా ఈ మూడు హోటళ్ల యాజమాన్యాలు భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చినట్లు ఐటి అధికారులు ని ర్ధారించడం విదితమే. అప్పటి దాడుల సందర్భంగా వెల్లడైన



పత్రాలు, ఇతరత్రా సమాచారం ఆధారంగా మంగళవారం నాడు ఉడ్ బ్రిడ్జ్‌తో పాటు మరో రెండు హోటళ్లపై ఐటి అధికారులు 20 బృందాలతో కేంద్ర బలగాల పహారా మధ్య సోదాలు నిర్వహించారు. ఈ సోదాలు రాత్రి వరకు కొన సాగాయి. బిర్యానీకి కేరాఫ్‌గా నిలిచిన హోటళ్లు పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటి అధికారులు ఆధారాలు సేకరించి దాడులకు దిగినట్లు సమాచార ం. ప్రతీ యేటా వందల కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తున్న ఈ హోటళ్లు ఆ స్థాయిలో పన్నులను చెల్లించడం లేదని ఐటి అధికారులకు సమాచారం అందడంతో దీని ఆధారంగా దాడులు జరిగినట్లు తెలిసింది. ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి కేంద్ర బలగాలతో ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ హోటళ్లకు జంట నగరాలతోపాటు శివార్లలో, ఆఖరుకు విదేశాల్లోనూ బ్రాంచీలు వుండడంతో ఐటి అధికా రులు ప్రధాన శాఖతో పాటు ఆయా ప్రాంతాలలోని బ్రాంచీలలో సోదాలు చేబట్టారు. హోటళ్ల ఛైర్మన్లు, డైరక్టర్ల ఇళ్లు, కార్యా లయాలలోనూ సోదాలు జరిగాయి. ఉడ్ బ్రిడ్జ్ హోటల్ నిర్వాహకుడు హర్షద్ అలీఖాన్‌ను ఐటి అధికారులు విచారించారు. సోదాల సందర్భంగా అక్కడ వున్న లెక్కలు, వాస్త వంలో వుండాల్సిన దాంట్లో భారీగా తేడాలున్నట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. భారీగా అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు ఐటి అధికారులు గుర్తించారు.

## ప్రభుత్వానికి నేతలు, కార్యకర్తలు కీలకం



నెల్లూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త-వైద్యం: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని వారిచేత సామూహిక ప్రయాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్ధేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజార్టీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని మరో సారి గుర్తు చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్

## ప్రయాణీకుల బస్సు భద్రతా చట్టాన్ని తీసుకురండి

### - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన రాష్ట్ర మంత్రి టిజి భరత్

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: దేశానికి సంబంధించిన కీలకమైన రవాణా మరియు భద్రతా విషయాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ చెప్పారు. ఢిల్లీలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి కేంద్ర మంత్రిని.. మంత్రి టీజీ భరత్ కలిశారు. ఇటీవల బస్సు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదంలో మంటల్లో చిక్కుకొని ప్రయాణికులు చనిపోయారు. అధునాతన అగ్నిమాపక వ్యవస్థలపై ఆయన ఇదివరకు ఇచ్చిన వినతి మేరకుకొత్త ప్రయాణీకులబస్సు భద్రతా చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. గుత్తి పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి పెద్దటేకూరు వరకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న హైవే లైటింగ్ గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదన పరిశీలనలో ఉందని ఆయన తెలిపారన్నారు. ఇక కర్నూలుబళ్లారి జాతీయ రహదారి ప్రతిపాదనతో సహా ముఖ్యమైన ప్రాంతీయ రహదారి అనుసంధాన అవసరాలను వివరించినట్లు చెప్పారు. ఇది ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి, వాణిజ్యాన్ని పెంచడానికి మరియు మన ప్రజలకు అంతర్రాష్ట్ర అనుసంధానాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, హైవే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, భద్రతను పెంచడానికి మరియు ప్రతి పౌరుడికి సున్నితమైన అనుసంధానాన్ని నిర్ధారించడానికి కృషి చేస్తున్నామని టీజీ భరత్ అన్నారు. కేంద్ర మంత్రితో జరిగిన చర్చ ఎంతో సానుకూలంగా సాగిందన్నారు.

## శాఖలన్నిటికీ కామన్ డేటా సెంటర్ ఆర్టీజీఎస్

- ఈ నెలాఖరు నుంచి డేటాలేక్ ద్వారా సమాచార విశ్లేషణ
- ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా మెరుగ్గా పౌరసేవలు
- ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం


విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ శాఖలన్నిటికీ కామన్ డేటా సెంటర్ గా ఆర్టీజీఎస్ వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ నెలాఖరు నుంచి ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా క్రోడీకరించి డేటా లేక్ ద్వారా విశ్లేషించనున్నట్టు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా మెరుగ్గా పౌరసేవలు అందించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజల నుంచి వస్తున్న సమాచారాన్ని విశ్లేషించి సేవలను సులభతరం చేయాలని ఆదేశించారు. సమాచార మాధ్యమాల్లో వచ్చిన వివిధ అంశాలపై స్పందించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో ఎక్కడా రాజీపడొద్దని వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. 175 నియోజకవర్గాల్లోని స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా విస్తృత ప్రచారం జరగాలని అన్నారు. వ్యవసాయం, నీటి భద్రత, మార్కెటింగ్ తదితర, డిమాండ్ డ్రివెన్ పంటలు లాంటి అంశాలపై రైతన్నా...మీకోసం పేరిట రైతుల వద్దకు వెళ్లామని అన్నారు. ఏపీలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ సంస్థలు, కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించేలా డేటాను విశ్లేషించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు నెలాఖరులోగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన 794 సర్వీసులు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇక ప్రతీ నెలా జీఎస్డీపీ సహా ఎకనమిక్ ఇండికేటర్లను పరిశీలించనున్నట్టు తెలిపారు. కేంద్రానికి పంపే నివేదికలు కూడా కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్ల ఆధారంగానే ఉంటాయని,,, ఆ మేరకు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సామర్ధ్యాలు పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాలకు అనుగుణంగానే పనులు చేపట్టాలని సీఎం సూచించారు.



భవానీ దీక్షల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఇఓ

## దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 2 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరసా ్వమివార్ల దేవస్థానంలో జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఓ వికె శీనా నాయక్ ఏర్పాట్లను పరిశీలించి అధికరులకు పలు సూచనలు చేశారు.





## ఎపిలో 4,792 మెగా వాట్ల మినీ సౌర విద్యుత్తు ప్రాజెక్టులు

- రాబోయే 25 ఏళ్ళలో ప్రభుత్వంపై తగ్గనున్న రూ.8,345 కోట్ల సబ్సిడీ భారం
- విద్యుత్ కొనుగోలు వ్యయం లోనూ ఏటా రూ.620 కోట్లకు పైగా ఆదా

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: పిఎం కుసుమ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరో 8.60 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా 4,792 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని అంచనా వేసింది. వీటితో రాబోయే 25 ఏళ్ళలో సుమారు రూ.8400 కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. పీఎం కుసుమ్ మొదటి దశలో 2,93,587 వ్యవసాయ కనెక్షన్లకు సౌర విద్యుత్తు అందించాలని నిర్ణయించగా, దీనికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. యూనిట్‌కు సగటున రూ.3.17 చొప్పున చెల్లించేలా గుత్తేదార్లు బిడ్లు వేశారు. వీటి ద్వారా 1,162.80 మెగావాట్లు అందుబాటులోకి రానుంది. రెండు దశల్లో ఏర్పాటు చేసే మినీ సౌర ప్రాజెక్టుల ద్వారా పగటి వేళల్లో వ్యవసాయానికి విద్యుత్ అందించడం సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని 21 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు దశల వారీగా సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకానికి ఏటా సుమారు రూ.12000 కోట్లు సబ్సిడీ కింద ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తోంది. మినీ ప్రాజెక్టుల ఏర్పాటుతో ప్రభుత్వానికి భారం తగ్గనుంది. విద్యుత్ కొనుగోలు, నిర్వహణ ఖర్చులు,సరఫరా, పంపిణీ నష్టాలు కలిపి యూనిట్‌కు సగటున రూ.7.50 అవుతుంది. పిఎం కుసుమ్ కింద యూనిట్‌కు సగటున 3.17 మాత్రమే గుత్తేదారు సంస్థలకు ప్రభుత్వం చెల్లించనుంది. దీంతో యూనిట్‌కు రూ.4.33 చొప్పున ఆదా కానుంది. ఈ పథకం ప్రకారం 2.97 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరఫరా చేసే విద్యుత్‌కు చెల్లించే సబ్సిడీలో ఏటా రూ.81 కోటుల ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్ జీవితకాలం 25 ఏళ్ళలో రూ.2,035 కోట్లు ఆదా అవుతుందని అంచనా. పీఎం కుసుమ్ కింద 4,792 మెగావాట్ల సౌర ప్రాజెక్టులు నిర్వహించే టెండర్లలోనూ మొదటి దశలో మాదిరే యూనిట్ ధర గుత్తేదార్లు కోట్ చేస్తే... ఏటా రూ.333.81 కోట్లు ఆదా అవుతుంది. 25 ఏళ్ళలో ఆ మొత్తం 8,345.20 కోట్లుగా అధికారుల అంచనా. రెండు దశల్లోని మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులతో పగటి వేళల్లో మరో 5,954.80 మెగావాట్ల సౌర విద్యుత్తు అందుబాటతులోకి రానుంది. ఈ మేరకు మిగులు విద్యుత్తును ఇతర అవసరాలకు వినియోగించే వెసులుబాటు కలుగుతుంది. రెండు దశల్లోని ఈ ప్రాజెక్టుల ద్వారా రాబోయే 25 ఏళ్ళలో రూ.10,380 కోట్ల మేర ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అధిక ధరకు కొనే భారం తప్పుతుంది,పీఎం కుసుమ్ మొదటి దశలో ప్రతిపాదించిన ప్రాజెక్టులు 2027 నాటికి రెండో దశలో ప్రతిపాదించిన వాటిని 2029 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించింది. ప్రస్తుతం ఆయా కనెక్షన్లకు విద్యుత్‌ను డిస్కంలు అందిస్తున్నాయి. డిమాండ్ సర్దుబాటు కోసం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్ కొంటున్నాయి. మొదటి దశ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే అధిక ధరకు కొనుగోలు చేసే విద్యుత్ తగ్గుతుంది. దీంతో ఏటా రూ.86 కోట్ల మేర ఆదా అవ్వనుంది. రెండో దశ ప్రాజెక్టులు పూర్తయితే ఏటా రూ.540 కోట్ల మేర విద్యుత్ కొనుగోలు వ్యయంలో ఆదా అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## పార్లమెంట్‌లో రెండోరోజూ అదే సీను

- సర్‌పై చర్చకు విపక్షాలు పట్టు
- ఉభయ సభలు పలుమార్లు వాయిదా
- పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాల ఆందోళన
- సంచార్ సాథీ యాప్‌పైనా రగడ
- ఆ యాప్ ఐచ్ఛికమన్న ప్రభుత్వం



న్యూఢిల్లీ, డిసెంబరు 2: పార్లమెంట్‌లో రెండోరోజూ రభస చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో ఉభయసభలు దద్ధరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. మంగళవారం కూడా ముందుగా వందేమాతరంపై చర్చకు ప్రభుత్వం పూనుకోగా.. సర్‌పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించొద్దంటూ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో మార్పులేదు. మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభమైనా మళ్లీ అదే రిపీట్ అయ్యింది. దాంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

అటు రాజ్యసభలోనూ సర్‌పై చర్చకు ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. పలుమార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష సభ్యులు సర్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బిజెపికి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి రెండు రోజులు ఎలాంటి చర్చ లేకుండా ముగిశాయి.

### 'సంచార్ సాథీ'పైనా విపక్షాల నిరసన

దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై విపక్షాలు మండిపడుతున్నాయి. పార్లమెంట్‌లో మంగళవారం ఈ అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని కాంగ్రెస్, శివసేన(యుబిటి), టిఎంసి సభ్యులు ప్రస్తావిస్తూ, ఇది ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అని ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులంతా మూకుమ్మడిగా సంచార్ సాథీపై ఆందోళన చేపట్టడంతో సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శివసేన యుబిటి ఎంపి ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరన్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ అజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు.

## ప్రధాని కార్యాలయం పేరు 'సేవాతీర్థ్'గా మార్పు


**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియల్లో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్‌ల పేర్లను ఇప్పటికే 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేసారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది. కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరం పరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టా రు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెం ట్రల్ సెక్రటేరి యట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది. 'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు)వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు. అధికారిక సమాచార లేఖల్లో కూడా ఇండియా పదానికి బదులుగా భారత్ అని వాడుతున్నారు. అలాగే బీటింగ్ రిట్రీట్ సెర్మనీల్లోని ఆంగ్ల గీతాలను తొలగించడం కూడా వలసవాదుల కాలం నాటి భావ జాలాన్ని తుడిచివేయడమేనని తెలు స్తోంది. నిజానికి ఈ సూచనలు 2024లో గవర్నర్ల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. మోదీ సర్కారు ఈమార్పును దేశంలో వలసవాదుల వారసత్వాన్ని తొలగించే ప్రక్రియగానే చూస్తోంది. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, ఉత్తరా ఖండ్, ఒడిశా, గుజరాత్, త్రిపుర, లడ్డాక్ రాజ్‌భవన్‌లను లోక్ భవన్‌లుగా మార్చా యి. కేంద్ర హోం శాఖ జారీచేసిన ఉత్తర్వులకనుగుణంగానే రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లు లోక్‌భవన్‌లుగా, రాజ్‌నివాస్‌లు లోక్‌నివాస్‌లుగా మారుతున్నాయి.



## ఫిలిం టూరిజం పాలసీ పరిశ్రమకు ఆక్సిజన్

గుంటూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఫిల్మ్ టూరిజం పాలసీ వలన వెంటిలేటర్ పైనున్న సినీ పరిశ్రమకు ఆక్షిజన్ అందించినట్లేనని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ (మా ఏపి) 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్త చేశారు. గుంటూరు జిల్లా తెనాలిలోని మా ఏపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025లో రాష్ట్ర సినిమాగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఫిల్మ్ టూరిజం పాలసీని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ పాలసీ వలన సినిమాలు నిర్మాణం నుండి థియేటర్లలో ప్రదర్శించే వరకు భరోసా వుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రెటెడ్ ఫిల్మ్ సిటీలు, మోడరన్ స్టూడియోలు, డబ్బింగ్, రీ రికార్డింగ్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్‌లతో స్టూడియోలు నిర్మించుకుంటే ప్రభుత్వ మద్దతు ఉంటున్నదని మంత్రి తెలియజేయడం హర్షణీయమని దిలీప్ రాజా చెప్పారు. ఎఐ, వినోదాల రంగుల భవిష్యత్‌కు రూట్ మ్యాప్ విడుదల చేయాలని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆయన కోరారు. ఫిలిం టూరిజం పాలసీ అమలుచేసే ముందు ఆయా శాఖల నిపుణుల అభిప్రాయలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. 2014 నుండి నిలిచిపోయిన నంది అవార్డులపై నెలకొన్న స్థబ్దతకు తెర తీయవలస్నిదిగా దిలీప్ రాజా ప్రభుత్వానికి మనవి చేశారు. సమావేశంలో దర్శకుడు నరేష్ దోనె, సహాయ దర్శకుడు దమ్మాలపాటి సత్యవర్ధన్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్, గ్రూప్ దశలో భారత్ విజయం లేకుండా ఓడిపోయింది. చెంగ్డులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలవడంతో మానవ్‌స్వస్తిక జోడి ఒక్కటే ఆశాకిరణమయ్యాడు. చైనాలోని చెంగ్డులో మంగళవారం జరిగిన మూడవ మరియు చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైన తర్వాత భారత్ 2025 ఐటిటిఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్ నుండి నిష్క్రమించింది. వారం రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలో 5-8 తేడాతో ఓడిపోవడంతో ఒక్క టై కూడా విజయం సాధించలేకపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో మానవ్ ఠక్కర్ మరియు స్వస్తిక ఘోష్ 2-1 (11-6, 2-11, 11-7) తేడాతో హ్వాన్ బే-కానాంటినా సైహోగియోస్‌పై విజయం సాధించడంతో భారత ప్యాడ్లర్లు బలమైన జోరుతో ప్రారంభించారు. 20 ఏళ్ల యశస్విని ఘోర్పడే యాంగ్జీ లియు చేతిలో 1-2 (12-10, 3-11, 8-11) తేడాతో ఓడిపోయింది, ఆస్ట్రేలియా స్కోరును 3-3తో సమం చేసింది. మ్యాచ్ సమంగా ఉండటంతో, భారం ఒలింపియన్ సత్యన్ జ్ఞానశేఖరన్‌పై పడింది. కానీ అతను కూడా విఫలమయ్యాడు, ఫిన్ లుయు చేతిలో 1-2 (10-12, 9-11, 11-0) తేడాతో ఓడిపోయాడు. కామన్వెల్త్ గేమ్స్ పతక విజేత మానికా బాత్రా-దియా చిటాలే కూడా మహిళల డబుల్స్ పోరులో కాన్స్టాంటినా సైహోగియో-యాంగ్జీ లియు చేతిలో 1-2 (11-8, 7-11, 8-11) తేడాతో ఓడిపోయారు. పురుషుల డబుల్స్ జోడీ ఆకాష్ పాల్ మరియు పయాస్ జైన్ కూడా హ్వాన్ బేఫిన్ లుయు చేతిలో 0-1 (9-11) తేడాతో ఓడిపోయారు.

# ఐపిఎల్ నుండి విధ్వంసకర ప్లేయర్ రిటైర్డ్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 మినీ వేలం ఈ నెల 16న జరగనుంది. ఈ వేలంలో పాల్గొనడానికి 1,355 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకున్నారు. కానీ ఆశ్చర్యకరంగా వచ్చే ఐపీఎల్ నుంచి విధ్వంసకర బ్యాట్స్‌మెన్, స్టార్ ప్లేయర్ ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ రిటైర్ అయ్యి షాక్‌కు గురి చేశాడు. వాస్తవానికి ఈ స్టార్ ప్లేయర్ రిజిస్టర్డ్ ఆటగాళ్ల జాబితాలో చేరలేదు. ఐపీఎల్ 2026కి దూరంగా ఉండాలనే నిర్ణయంతో వేలంలో తన పేరును నమోదు చేసుకోలేదు. గ్లెన్ మాక్స్వెల్ 2025లో పంజాబ్ కింగ్స్ తరుపున మైదానంలోకి దిగాడు. ఈ ఫ్రాంచైజీ మాక్స్వెల్ను రూ.4.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఈ వేలానికి ముందు పంజాబ్ మాక్స్వెల్‌ను విడుదల చేసింది. మాక్స్వెల్ పంజాబ్ జట్టు నుంచి బయటికి వచ్చిన తర్వాత, చాలా ఫ్రాంచైజీలు ఈ స్టార్ ప్లేయర్స్‌పై కన్నేశాయి. కానీ ఆయన మాత్రం ఈ వేలంలో తన పేరును నమోదు చేసుకోలేదు. ఐపీఎల్ టోర్నమెంట్లో మాక్స్వెల్ ఇప్పటి వరకు 4 జట్ల తరపున మొత్తం 13 సీజన్లు ఆడాడు. ఈ స్టార్ ప్లేయర్ 2012లో ఐపీఎల్ లోకి అడుగుపెట్టాడు. అప్పటి నుంచి ఐపీఎల్ ద్వారా సుమారు రూ.92 కోట్లు (సుమారు 1.25 బిలియన్) సంపాదించినట్లు సమాచారం. 2021లో ఈ స్టార్ ప్లేయర్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కొనుగోలు చేసినప్పుడు మాక్స్వెల్ అత్యధిక జీతం రూ.14.25 కోట్లు (సుమారు 1.425 బిలియన్) అందుకున్నాడు. ఇక ఇటీవల కాలంలో వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్లో ఆడట్లేదని పలువురు విదేశీ స్టార్ ప్లేయర్లు ప్రకటించారు. రిటైర్మెంట్ ప్రకటించిన వారిలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్, సౌతాఫ్రికా స్టార్ ఫాఫ్ డుప్లెసిస్, ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ ఉన్నారు.

## సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో..

# హార్దిక్ విధ్వంసం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన ప్రొఫెషనల్ క్రికెట్ రీ ఎంట్రీలో అదరగొట్టాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో బరోడా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ మంగళవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో దుమ్ము రేపాడు. ఆసియా కప్2025లో గాయపడిన తర్వాత పాండ్యా తిరిగి మైదానంలో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. తన పునరాగమనంలో పాండ్యా బంతితో రాణించలేక పోయినప్పటికీ బ్యాట్‌తో మాత్రం




విధ్వంసం సృష్టించాడు.. 225 పరుగుల లక్ష్య ఛేదనలో ప్రత్యర్థి బౌలర్లను హార్దిక్ ఉతికారేశాడు. తన న్నింగ్స్‌ను నెమ్మదిగా మొదలుపెట్టినప్పటికీ క్రీజులో సెటిల్ అయ్యాక ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 42 బంతుల్లో 78 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, విష్ణు సోలంకీ (43), శివాలిక్ శర్మ (47) మెరుపులు మెరిపించాడు. ఇక 225 పరుగుల లక్ష్యాన్ని బరోడా కేవలం 3 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ తన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 52 పరుగులిచ్చి కేవలం ఒకే వికెట్ పడగొట్టాడు.



# సౌతాఫ్రికాతో నేడు రెండో వన్డే

## పంత్‌కు చోటు.. నితీష్‌కుమార్‌పై వేటు

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా, రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో చెలరేగడం, రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లీ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో, కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నారు. సుందర్ విఫలమైనా రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్‌తో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది.

## మహిళల వరల్డ్ కప్..

# నమీబియాను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్ 2025, ప్రారంభ మ్యాచ్‌లో భారతదేశం నమీబియాను ఓడించింది. శాంటియాగోలో జరిగిన టోర్నీలో నమీబియాపై 13-0 తేడాతో భారత హాకీ జట్టు తమ ప్రచారాన్ని ప్రారంభించింది. హినా బానో (35వ నిముషం, 35, 45) మరియు కనికా సివాచ్ (12, 30, 45) హ్యాట్రిక్‌లు సాధించగా, సాక్షిరాణా (10, 23) రెండు గోల్స్ సాధించారు. బినిమా ధన్ (14), సోనమ్ (14), సాక్షిశుక్లా (27), ఇషిక (36), మనీషా (60) కూడా గోల్స్ షీట్‌లో ఉన్నారు. ఈ పోటీ ప్రారంభం నుంచే భారత్ ముందంజలో ఉండి మొదటి క్వార్టర్ ముగియడానికి 6 నిమిషాలు ఉండగానే పెనాల్టీ కార్నర్‌ను సాధించింది. రాణా (10) అద్భుతమైన రివర్స్ ఫ్లిక్ తో స్కోరింగ్ ప్రారంభించగా, కనికా సివాచ్ (12) ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. బినిమా ధన్ (14) పదునైన పరుగు మరియు ముగింపుతో మూడో గోల్ చేసింది, అయితే సోనమ్ (14) ఇంటర్‌ప్లే తర్వాత నాల్గవ గోల్ చేసింది. తొలి పదిహేను నిమిషాల తర్వాత భారత్‌కు 4-0 ఆధిక్యాన్ని అందించింది. రాణా (23) అద్భుతమైన రెండవ గోల్ చేయడంతో భారత్ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఓపెనింగ్ కోసం నమీబియా కొంత దూకుడుగా ఆడింది, కానీ భారత మిడ్‌ఫీల్డర్ల ఆధిపత్యం నిరంతరం వారిని దూరంగా ఉంచింది. శుక్లా (27) పెనాల్టీ ఆర్నర్‌ను డ్రాగ్‌ఫ్లిక్‌గా మార్చడంతో భారత్ ఆరో గోల్ చేసింది. కనికా సివాచ్ (30) కూడా హాఫ్ టైమ్ స్ట్రోక్‌లో 2వ గోల్ చేసి ఆధిక్యాన్ని 7-0కి పెంచింది. హినా బానో (35) టాప్ కార్నర్‌లోకి భీకరమైన స్ట్రైక్‌తో టోర్నమెంట్‌లో తన మొదటి గోల్ చేసింది. గోల్ లేని నాల్గవ క్వార్టర్‌లో నమీబియా తీవ్రంగా పోరాడింది. అయితే, మనీషా (60ఖ) పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసింది, తొలి ఆటలో భారతదేశం 13-0తో ఆధిక్యంలో నిలిచింది.



# ఆరునెలల్లో ఎఫ్‌డిఐలు

# 43.37 బిలియన్ డాలర్లు




**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** విదేశీ పెట్టుబడులు మొదటి ఆరునెలలకాలంలో భారత్‌కు 50.36 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇదే ఏడాది క్రితం ఆరునెలల్లో 43.37 బిలియన్ డాలర్లు రాబట్టినట్లు పెట్టుబడులు ఉపసంహరణ విభాగం ప్రకటించింది. 2012-13లో కేవలం 34 బిలియన్‌డాలర్లు మాత్రమే ఉండేవని 2024-25లో అయితే సుమారు 80 బిలియన్ డాలర్లవరకూ వచ్చినట్లు కేంద్ర మంత్రి జితిన్‌ప్రసాద్ తెలిపారు. ఎఫ్‌డిఐలు రెండోత్రైమాసికంలో 18శాతం పెరిగాయి. 35.18 బిలియన్ డాలర్లుగాఉన్నట్లు మంత్రి వివరించారు. విదేశాల నుంచి వస్తున్న ప్రత్యక్ష పెట్టుబడులు పెరగడమే ఇందుకు కారణం అని తేలింది. అలాగే ఓవర్సీస్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ నిబంధనలు 2022లోనే సరళీకృతం అయ్యాయి. ఈ పెట్టుబడులు రానున్నకాలంలో భారత్‌ను మరింత పటిష్టంచేస్తాయని జితిన్‌ప్రసాద వివరించారు. దీనికితోడు భారత్‌కూడా ఎగుమతులు ప్రోత్సాహకాలు, పెట్టుబడుల వికేంద్రీకరణలకారణంగా మరింతగా ఆకర్షిస్తోందని, 15 స్వేఛ్ఛా వాణిజ్యఒప్పందాలు జరిగాయని, ఆరు ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలు కూడా వివిధ దేశాలతో జరిగినట్లు వివరించారు.

యూరోపియన్ ఫ్రీట్రేడ్ అసోసియేషన్‌తో గత ఏడాది మార్చిలోనే ఒప్పందం జరిగిందన్నారు. వచ్చే 15 ఏళ్లలో పదిలక్షల మంది ఉపాధికల్పించడంతోపాటు యూరోపియన్ దేశాలనుంచి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. స్విస్, నార్వే, లీచెస్టీన్, ఐస్‌ల్యాండ్ వంటి దేశాలతో ఒప్పందాలు జరిగాయన్నారు. అలాగే ఎఫ్‌టిఎలు యూరోపియన్ యూనియన్‌తోపాటు పెరూ, చిలీ, న్యూజిలాండ్; ఓమన్ వంటి గల్ఫ్‌దేశాలతో కూడా జరిగాయని ఎగుమతుల ప్రోత్సాహక మండళ్లతోను, పరిశ్రమల సంఘాలతోను ప్రభుత్వాలతోను కూడా భారత్ సంప్రదింపుల కారణంగా పెట్టుబడులు పెరుగుతున్నట్లు మంత్రి వివరించారు.

# రెండోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే!

## అమ్మకాలతో ట్రేడర్లు బిజీ



**ముంబయి, డిసెంబరు 2:** స్టాక్ మార్కెట్లలో కీలక సూచీలు స్వల్పనష్టాల్లోనే ముగిసాయి. రెండోసారి వరుసగా సెన్సెక్స్, నిఫ్టీలు క్షీణించాయి. డాలరుతో రూపాయి ఆల్‌టైమ్ కనిష్టానికి చేరుకోవడం, విదేశ ఈపెట్టుబడులు విత్‌డ్రా వంటివి మార్కెట్లలో అనిశ్చితిని పెంచింది. అలాగే అమెరికాతో వాణిజ్య చర్చలు కూడా స్పష్టత రాకపోవడం కూడా ఒక కారణం కాగా ఐపివో కేలండర్‌తోపాటు ఆర్బీఐ మానిటరీ కమిటీ రేట్‌కట్‌లు వంటి వాటిపై ఇన్వెస్టర్లు ఆసక్తిచూపించారు. బిఎస్‌ఇ సెన్సెక్స్ 503.63 పాయింట్లు క్షీణించి 85,138.27 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 0.15శాతం క్షీణించి 143.55 పాయింట్లు పతనంతో 26,032.20 పాయింట్లవద్ద లావాదేవీలు నిలిపివేసింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.19శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.05శాతం క్షీణించాయి. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 1847 షేర్లు పెరిగితే 2400 షేర్లు దిగజారాయి. 210 కంపెనీల షేర్లుస్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.97వద్ద కొనసాగింది.

ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 0.44శాతం క్షీణించి రూ.1,26,750వద్ద స్థిరపడింది. బ్రెంట్ ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌వద్ద 15 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 63.02 డాలర్లుపలికింది. నిఫ్టీ బ్యాంక్‌సూచీ 0.68శాతం క్షీణించింది. ఐసిఐసిఐబ్యాంకు 1.17శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.07, యాక్సిస్ బ్యాంకు 1.05శాతం, ఎస్‌బిఐ 0.33శాతం క్షీణించాయి. మిని డైమండ్స్ ఇండియా 19.96శాతంపెరిగింది. ఆదాని పోర్టులు ఎస్‌ఇజెడ్‌లు 0.95శాతం క్షీణించాయి. హీరోమోటకార్ప్ కూడా 0.40శాతంపతనం అయితే ఎన్‌ఎండిసి 0.92శాతం పెరిగింది. ఫోర్స్ మోటార్స్‌కూడా 1.99శాతం, భారత్ డైనమిక్స్ 0.27శాతం చొప్పున క్షీణించాయి.

# ఇండిగో మాతృసంస్థకు జిఎస్టీ షాక్



**కొచ్చి, డిసెంబరు 2:** విమానసంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి) నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52కోట్ల జరిమానా విధించింది. కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది. అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను నిపుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది. ఈవార్తల నేపథ్యంలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర రూ.95 (1.64%) మేర తగ్గింది. మరోవైపు ఇవాళ ఉదయం కువైట్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని ముంబైకి మళ్లించిన విషయం తెలిసిందే.



## పరారీలో ఉన్న ఆర్థికనేరగాళ్ల బకాయిలు

# రూ.58,082 కోట్లు

## పార్లమెంటులో డిప్యూటీ ఆర్థికమంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** ప్రముఖ వ్యాపారవేత్తలు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ వంటి ఆర్థిక నేరగాళ్ల ప్రభుత్వ బ్యాంకులకు పెట్టిన టోపీ భారీ మొత్తంలోనే ఉంది. దేశం విడిచి పారిపోయిన మొత్తం 15 మంది ఆర్థిక నేరస్థులు ప్రభుత్వ బ్యాంకులకు ఏకంగా రూ.58,082 కోట్లు బకాయి పడినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ మొత్తం బకాయిల్లో అసలు మొత్తం రూ.25,645 కోట్లు కాగా, దానిపై వడ్డీ రూ.31,437 కోట్లకు చేరిందని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు ఈ నేరగాళ్ల ఆస్తుల నుంచి 33 శాతం అంటే రూ.19,187 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.38,895 కోట్లు రాబట్టాల్సి ఉందని చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులకు వీరు ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఈ జాబితాలో కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా రూ.11,960 కోట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే ఈ మొత్తం చెల్లించాల్సి ఉంది. ఆయన తర్వాత వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.6,799 కోట్లు బకాయి పడ్డారు. వీరితో పాటు సందేశారా గ్రూప్ కూడా రూ.900 కోట్ల నుంచి రూ.1300 కోట్ల వరకు అప్పులు తీసుకున్నట్లు తేలింది.



## యాపిల్ ఎఐ విభాగం సిఇఒగా

# అమర్ సుబ్రహ్మణ్య

**సియాటెల్, (యుఎస్), డిసెంబరు 2:** టెక్ దిగ్గజం యాపిల్ తమ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగంలో కీలక మార్పులు చేసింది. సంస్థ ఎఐ విభాగానికి అధిపతిగా భారత సంతతికి చెందిన అమర్ సుబ్రమణ్యను నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న జాన్ జియానాండ్రియా స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. యాపిల్ ఫౌండేషన్ ఎఐ మోడల్స్, మెషీన్ లెర్నింగ్ రీసెర్చ్ కార్యకలాపాలను ఇకపై అమర్ పర్యవేక్షిస్తారు. ఎఐ రంగంలో అమర్ సుబ్రమణ్యకు అపార అనుభవం ఉంది. గతంలో ఆయన మైక్రోసాఫ్ట్‌లో ఎఐ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. అంతకుముందు సుమారు 16 ఏళ్ల పాటు గూగుల్‌లో సేవలందించారు. అక్కడ జెమిని అసిస్టెంట్ ఇంజనీరింగ్ విభాగానికి ఆయన నేతృత్వం వహించారు. ఇక, జాన్ జియానాండ్రియా వచ్చే ఏడాది తన పదవీవిరమణవరకు యాపిల్‌లో సలహాదారుగా కొనసాగుతారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో యాపిల్ ప్రస్తుతం వెనుకబడినట్లు టెక్ వర్గాలు భావిస్తున్నాయి. ఐఫోన్లకు ఎఐ ఫీచర్లను జోడించడంలో జాప్యం జరుగుతుండటమే దీనికి కారణం. మరోవైపు, యాపిల్ ప్రధాన ప్రత్యర్థి శాంసంగ్ ఇప్పటికే తన ఫోన్లలో అనేక ఎఐ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో, యాపిల్ వాయిస్ అసిస్టెంట్ సిరికి ఎఐ మెరుగులు దిద్దే ప్రక్రియకూడా వచ్చేఏడాదికి వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే యాపిల్ ఈ కీలక నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది.

# భారత్ మార్కెట్‌లో వెనకబడిన 'టెస్లా'




**న్యూఢిల్లీ,డిసెంబరు 2:** ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత మార్కెట్లో అంతగా ఆకర్షించలేదు. సెప్టెంబర్‌లో డెలివరీలు మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 157 కార్లను మాత్రమే విక్రయించింది. ప్రభుత్వ వాహన్ పోర్టల్ గణాంకాల ప్రకారం నవంబర్ నెలలో కేవలం 48 కార్లను మాత్రమే విక్రయించి, పోటీదారుల కంటే వెనుకబడింది. భారత లగ్జరీ కార్ల మార్కెట్లో ఇప్పటికే పట్టు సాధించిన బీఎండబ్ల్యూ, నవంబర్‌లో ఏకంగా 267 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. ఈ గణాంకాలు టెస్లా ఎదుర్కొంటున్న తీవ్రమైన పోటీని స్పష్టం చేస్తున్నాయి. అమెరికాకు చెందిన ఈ సంస్థ, మోడల్ వై ఎలక్ట్రిక్ ఎస్‌యూవీతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఆరంభంలో భారీ అంచనాలు ఉన్నప్పటికీ, అమ్మకాల సంఖ్య ఆశించిన స్థాయిలో లేదు. అమ్మకాలు నెమ్మదిగా ఉన్నప్పటికీ టెస్లా తన విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేస్తోంది. గతవారం గురుగ్రామ్‌లోని ఆర్కిడ్ బిజినెస్ పార్క్‌లో మొట్టమొదటి ఆల్ ఇన్ వన్ టెస్లా సెంటర్‌ను ప్రారంభించింది.

ఇక్కడే రిటైల్, సర్వీస్, డెలివరీ, ఛార్జింగ్ సదుపాయాలను ఒకేచోట అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఉత్తర భారతంలో టెస్లా కమ్యూనిటీకి మద్దతుగా ఈ సెంటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచి, ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కొత్త సెంటర్‌లో మోడల్ వై టెస్ట్ డ్రైవ్ చేయడంతో పాటు అత్యాధునిక ఇ4 సూపర్ ఛార్జర్లను, కంపెనీకి చెందిన హ్యూమనాయిడ్ రోబోట్ ఆప్టిమస్ జెన్ 2ను కూడా ప్రదర్శనకు ఉంచారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps